PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 37 | విజయవాడ, బుధవారం 6 సెప్టెంబర్ 2023 | 6+8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 6 September 2023 | Rs

జూన్ నుంచే 'జమిలి' కసరత్తు

- కోవింద్‌తో అప్పట్లోనే అమిత్ షా, పికె మిశ్రా భేటీ
- కేంద్ర పెద్దల దిశానిర్దేశంతో రామ్‌నాథ్ సంప్రదింపులు

● లోపలి పేజీలో.. ●

ఉత్కంఠ వీడింది

- కెఎల్ రాహుల్ ఇన్.. సంజు శాంసన్ ఔట్..
- తిలక్‌వర్మ, అశ్విన్, ప్రసిధ్ కృష్ణకు మొండిచెయ్యి
- 15మందితో వన్డే ప్రపంచకప్‌కు జట్టు ప్రకటన

● లోపలి పేజీలో..

On the occasion of G20 Summit

జి-20 సమావేశాల సందర్భంగా 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా' బదులు 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ప్రచురించిన ఆహ్వాన ప్రతిక

The President of Bharat
requests the pleasure of the company of
Shri Dharmendra Pradhan
at Dinner
on Saturday, September 09, 2023 at 2000 hrs

ఇండియా కాదు... భారత్

- రాష్ట్రపతి ఆహ్వాన పత్రికలో మారిన పేరు
- ప్రతిపక్షాల విమర్శ
- ఇండియా కూటమి పేరు చెబితేనే భయపడుతోందని ఎద్దేవా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో : ప్రతిపక్ష పార్టీల ఇండియా ఫోరమ్ రోజురోజుకీ పుంజుకుంటుండడం బిజెపిలో గుబులు రేపుతోంది. అందుకే ఏకంగా 'ఇండియా' పేరునే మార్చే చౌకబారు రాజకీయాలకు తెర లేపింది. జి-20 సమావేశాల సందర్భంగా ఈ నెల9న రాత్రి 8 గంటలకు ఏర్పాటు చేసే విందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలో ద్రౌపది ముర్మును 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా' అనకుండా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని పేర్కొన్నారు. దీంతో దేశం పేరును మారుస్తున్నారన్న ఊహాగానాలు వ్యాపించాయి. కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఎఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ, పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఈ పేరు మార్పు కూడా ఒక భాగంగా ఉంటుందని చెప్పడం ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇండియా పేరును భారత్‌గా మార్చే యత్నాలను ప్రతిపక్షాలు దుయ్యబట్టాయి.

జి-20 సమావేశాలను పురస్కరించుకొని విందుకు ఆహ్వానిస్తూ రాష్ట్రపతి భవన్ పంపిన ఆహ్వాన పత్రికను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 'ఎక్స్' (ట్విట్టర్)లో షేర్ చేశారు. దాని కింద హిందీలో 'జనగణమన అధినాయక జయహే భారత్ భాగ్య విధాత' అన్న వాక్యాన్ని జోడించారు. ప్రతిపక్ష పార్టీలు ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇన్‌క్లూజివ్ అలయెన్స్ (ఇండియా) పేరుతో ఐక్యమైనప్పటి నుంచి మోడీ ప్రభుత్వంలో అసహనం పెరిగిపోతోంది. జులై18న ఎన్‌డిఏ అంటే 'న్యూ ఇండియా డెవలప్‌మెంట్ యాస్పిరేషన్' అని గంభీరంగా చెప్పిన మోడీ, ఆ తరువాత ఇండియా పేరు ఉచ్ఛరించడానికే ఇష్టపడడం లేదు. పైగా ప్రతిపక్షాల ఫోరమ్‌ను అవహేళన చేసేలా ఇండియా పదాన్ని వాడారు. ఇండియా ముజాహిద్దీన్, ఈస్టిండియా కంపెనీ అని వాఖ్యానాలు చేశారు. బిజెపికి హైకమాండ్ అయిన ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ ఇటీవల ఇండియా పేరును వాడొద్దని, భారత్ అని మాత్రమే పిలవాలని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఈ ఆహ్వాన పత్రికలో ఇండియా పేరు లేకుండా చేశారు. తాను చేసిన పోస్ట్‌పై ఇంత రాద్ధాంతం జరుగుతున్నా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నుంచి ఎలాంటి సమాధానం లేదు. దీనిపై రాష్ట్రపతి భవన్ వర్గాలను ఆరా తీయగా జీ-20 సమావేశాల ను సమన్వయం చేస్తున్న విదేశాంగ శాఖ మాత్రమే స్పందిస్తుందని అంటూ దాటవేశారు. ఇండియాకు బదులు భారత్ పేరును ప్రభుత్వం ప్రస్తావించడం ఇది రెండోసారి. గత నెలలో మోడీ గ్రీస్‌లో పర్యటించినప్పుడు ప్రొటోకాల్ సామగ్రిపై 'ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్' అని ముద్రించారు. ఇప్పటి నుండి భారత్ అనే పదాన్నే ఉపయోగించా లని తమ కు మౌఖికంగా ఆదేశాలు అందాయని సిబ్బంది తెలిపారు. దేశంలోని 27 ప్రతిపక్ష పార్టీల మిగతా 5లో

11 మంది ఐపిఎస్‌లు బదిలీ

- విశాఖ సిపిగా రవిశంకర్ అయన్నార్, కడప ఎస్‌పిగా సిద్దార్థ్ కౌశల్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

11మంది ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులను జారీ చేశారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ డైరక్టర్ జనరల్ డాక్టర్ ఎ రవిశంకర్ అయన్నార్‌ను విశాఖపట్నం సిపిగా నియమించారు. విశాఖపట్నం సిపిగా వున్న డాక్టర్ సిఎం త్రివిక్రమ వర్మను స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్ ఐజిగా వేశారు. రైల్వే అడిషనల్ అడిషనల్ డిజిపి కుమార్ విశ్వజిత్‌ను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ డైరక్టర్ జనరల్‌గా, అక్టోపస్ ఎస్‌పి సిద్ధార్థ కౌశల్‌ను కడప ఎస్‌పిగా, కడప ఎస్‌పిగా వున్న అన్బు రాజన్ అనంతపురం ఎస్‌పిగా, అనంతపురం ఎస్‌పి కె శ్రీనివాసరావును విశాఖపట్నం లాఅండ్ఆర్డర్ డిసిపిగా, విశాఖ డిసిపిగా వున్న వి విద్యాసాగర్ నాయుడును గ్రేహౌండ్స్ ఎస్‌పిగా, ఎసిబి ఎస్‌పి బి కృష్ణారావును అన్నమయ్య జిల్లా ఎస్‌పిగా, అన్నమయ్య జిల్లా ఎస్‌పిగా పనిచేస్తున్న పి గంగాధరరావును అనంతపురంలోని 14వ బెటాలియన్ కమాండెంట్‌గా, అనంతపురంలో కమాండెంట్‌గా వున్న పి జగదీష్‌ను తూర్పు గోదావరి జిల్లా ఎస్‌పిగా వేశారు. అలాగే గ్రే హౌండ్స్ గ్రూప్ కమాండర్ అద్నాన్ నయీమ్ హష్మీని ఎసిబి ఎస్‌పిగా వేశారు. ఈ బదిలీల ఉత్తర్వులు తక్షణం అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు.

బజారులో ఆర్‌బికె ఎరువు!

- ప్రైవేటు దుకాణాల్లో ప్రభుత్వ స్టాక్
- సేల్స్ పెంచే వంకతో అక్రమాలు
- బ్లాక్ మార్కెట్ బెడద
- రైతులకు అధిక ధరలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

విత్తు నుంచి పంట విక్రయాల వరకు రైతుల అన్ని లావాదేవీలూ రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె)లోనేనని ప్రభుత్వం చెప్పగా, రైతులకు నష్టం చేస్తూ ఆర్‌బికెలలో గొలుసుకట్టు ఎరువుల వ్యాపారానికి 'కొందరు' తెర తీశారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఆర్‌బికెలకు సరఫరా అవుతున్న ఎరువులను అక్కడే రైతులకు విక్రయించాల్సి ఉండగా, స్టాక్‌ను ప్రైవేటు దుకాణాల డీలర్లకు గుండుగుత్తగా (బల్క్) అమ్ముకుంటున్నారు. ఆ విధంగా కొనుక్కున్న ఎరువులను డిమాండ్ బట్టి గరిష్ట చిల్లర ధర (ఎంఆర్‌పి) కంటే అధిక ధరలకు డీలర్లు రైతులకు విక్రయించి లాభాలు గడిస్తున్నారు. ఒక చేత్తో ఆర్‌బికెలలో ఎరువుల అమ్మకాలు బాగా సాగుతున్నట్లు కలర్ ఇచ్చి, మరో చేత్తో డీలర్ల ద్వారా 'నల్ల బజార్' విరాజిల్లడానికి 'కొందరు' చేతులు కలుపుతున్నట్లు ఆరోపణలొస్తున్నాయి. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఇటువంటి చేతివాటాలు బయటపడటంతో అధికారులతో పాటు డీలర్ల అసోసియేషన్ అప్రమత్తమైంది. చట్టవిరుద్ధ కార్యకలాపాలు సాగించే వారిపట్ల అసోసియేషన్ కఠినంగా ఉంటుందని, అక్రమాలు నిలిపేయాలని బహిరంగంగా హెచ్చరించింది కూడా. కాగా ఇటువంటి అక్రమాలు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో చోటు చేసుకుంటున్నాయని సమాచారం.

ఎక్కువగా యూరియానే

నాణ్యమైన ఎరువులను ఊరిలోనే రైతులకు అందుబాటులో ఉంచడం, ఎంఆర్‌పి అమలు, బ్లాక్

(ఫైల్)

మార్కెట్‌ను అరికట్టే ఉద్దేశంతో ఆర్‌బికెలు పని చేస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంటోంది. నాలుగేళ్ల నుంచి ఆర్‌బికెలలో ఎరువులు అమ్ముతున్నారు. యూరియాకు ప్రాధాన్యమిస్తున్నారు. ఆర్‌బికెలలో సేల్స్ తక్కువే. రైత్వారీగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను ప్రైవేటు దుకాణదారుల నుంచి అప్పు తీసుకొని పంటలొచ్చాక జమ వేసే ఆనవాయితీ ఉంది. ఆర్‌బికెలలో మొత్తం అమౌంట్ ముందే చెల్లించాలి. ఆ రీత్యా రైతులు డీలర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఆర్‌బికెలలో ఎంఆర్‌పి అమలు కావట్లేదు. రవాణా, హ్యాండ్లింగ్ పేరిట అదనంగా వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు యూరియా 45 కిలోల బస్తా ఎంఆర్‌పి రూ.266.50 కాగా రూ.270 వసూలు చేస్తున్నారు. అందువల్ల కూడా రైతులు డీలర్ల వంక చూస్తున్నారు. నిరుడు ఆర్‌బికెలలో అన్ని ఎరువులూ కలిపి 3 లక్షల టన్నుల వరకు సేల్స్ చూపించగా ఈ ఏడాది పది లక్షల టన్నులు అమ్మాలని టార్గెట్ పెట్టారు. ఒక్కో ఆర్‌బికెలో కనీసం 5 టన్నుల నిల్వలుంచాలన్నారు. ఆ విధంగా ఆర్‌బికెలకు కేటాయించిన ఎరువులు కొన్ని మండలాలకు కలిపి నెలకొల్పిన హబ్‌ల వద్ద, ఆర్‌బికెల చెంత ప్రైవేటు డీలర్లకు అమ్ముకుంటున్నారు. ఎంఆర్‌పి, రవాణా, హ్యాండ్లింగ్‌పై కొంత వేసుకొని తరలిస్తున్నారు. ఆ విధంగా కొనుక్కున్న కొంత మంది డీలర్లు మరింత ధర కలుపుకొని, కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు రైతులకు అమ్ముకుంటున్నారు. ఆర్‌బికెలలో స్టాక్ ఉంటే డిమాండ్ వేళ రైతులు అక్కడికెళ్లే అవకాశం ఉండేది. ఆర్‌బికెలలో స్టాక్ మార్కెట్‌కు చేరడంతో రైతులు అనివార్యంగా డీలర్లు చెప్పిన ధరకు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

వేలిముద్రల స్కాం

డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) కోసం పక్కాగా ప్లాన్ వేశారు. వివిధ పథకాల కోసం ఆర్‌బికెలకు వచ్చే రైతుల నుంచి డిజిటల్ వేలిముద్రలు తీసుకొని, వాటి ద్వారా ఎరువుల అమ్మకాల డిబిటికి అత్యంత చాకచక్యంగా వాడుకుంటున్నారు. అందుకే వర్షాభావం వలన ఖరీఫ్‌లో సేద్యం జరగకపోయినా ఎంఆర్‌పి ఉల్లంఘనలు, బ్లాక్ మార్కెట్, కృత్రిమ కొరత చాలా చోట్ల నెలకొంది. ఇదిలా ఉండగా ఆర్‌బికెలలో ఎరువుల సేల్స్ పెంచాలని పైనుంచి తీవ్ర ఒత్తిడి వస్తుండటంతో డీలర్లను ఆశ్రయిస్తున్నామన్నది కొందరి వాదన.

హైదరాబాద్‌లో కుండపోత

- పిడుగుపాటుకు ముగ్గురు మృతి
- మ్యాన్‌హోల్‌లో పడి బాలుడు దుర్మరణం
- ప్రయివేటు హాస్టల్ మొదటి అంతస్తులోకి వరద నీరు
- ప్రొక్లయినర్ సహాయంతో విద్యార్థుల తరలింపు

నీట మునిగిన ప్రయివేటు హాస్టల్

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్ నగరం తడిసిముద్దయింది. నగర పరిసర ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు పొంగిపొర్లుతున్నాయి. జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ పూర్తి స్థాయిలో నిండడంతో నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో, మూసీకి వరద పోటెత్తింది. మూసీ పరివాహ లోతట్టు ప్రాంతాల ప్రజలను జిహెచ్ఎంసి అప్రమత్తం చేసింది. భారీ వర్షం నేపథ్యంలో ఐటి ఉద్యోగులు ఇంటి నుంచే పనిచేసుకోవాలని పోలీసులు సూచించారు. అత్యవసరమైతే తప్ప, ప్రజలు బయటకు రావొద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు కురిసిన భారీ వర్షానికి నగరం అతలాకుతలమైంది. పలు కాలనీలను వరద ముంచెత్తింది. కూకట్‌పల్లి ప్రగతినగర్ ఎన్నారై కాలనీలో ఆడుకునేందుకు ఇంటి నుంచి బైటకు వచ్చిన ఐదేళ్ల బాలుడు మిథున్ మూతలేని మ్యాన్‌హోల్‌లో పడి గల్లంతయ్యాడు. బాచుపల్లి నాలా కలిసే ప్రగతి నగర్ తుర్క చెరువులో ఆ బాలుడి మృతదేహాన్ని డిఆర్ఎఫ్ బృందాలు గుర్తించాయి. భారీ వర్షాలకు మూసీ నది ఉధృతి వల్ల ముసారాంబాగ్ బ్రిడ్జికి ఆనుకొని వరద ప్రవహిస్తోంది. నగరంలోని ప్రధాన రహదారులపైకి వరద నీరు చేరడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. పలుచోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలో ఇంజనీరింగ్ విద్యార్థులు ఉంటున్న ప్రయివేటు హాస్టల్ మొదటి అంతస్తులోకి వరద నీరు చేరింది. సుమారు 15 అపార్ట్‌మెంట్లలోకి వరద నీరు చేరడంతో ఆ ప్రాంతం చెరువును తలపించింది. ఆందోళన చెందుతున్న విద్యార్థులను మిగతా 5లో

370వ అధికరణ రద్దుపై సుప్రీం తీర్పు రిజర్వ్

న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తున్న రాజ్యాంగంలోని 370వ అధికరణ రద్దును సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై తీర్పును సుప్రీంకోర్టు మంగళవారం రిజర్వ్ చేసింది. 16 రోజుల పాటు సుదీర్ఘంగా సాగిన విచారణ అనంతరం ప్రధానన్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం తన తీర్పును రిజర్వ్ చేసింది. సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, గోపాల్ సుబ్రమణియం, రాజీవ్ ధావన్, జఫర్ షా, దుష్యంత్ దావె తదితరులు సాగించిన రీ జాయిండర్ వాదనలను బెంచ్ ఆలకించింది. తీర్పు రిజర్వు చేసిన నేపథ్యంలోనూ పిటిషనర్లు లేదా ప్రతివాదుల తరపున హాజరయ్యే న్యాయవాదులెవరైనా రాతపూర్వకంగా పిటిషన్ దాఖలు చేయదలచుకుంటే రాబోయే మూడు రోజుల్లో చేయాలని సుప్రీం కోర్టు సూచించింది. అయితే ఆ పిటిషన్ రెండు పేజీలకు మించరాదని తెలిపింది. అలాగే గత 16 రోజుల్లో అటార్నీ జనరల్ వెంకటరమణి, సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాదులు హరీష్ సాల్వే, రాకేష్ ద్వివేది, వి గిరి ప్రభృతులు కూడా ధర్మాసనం వద్ద తమ వాదనలు వినిపించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

దేశాభివృద్ధిలో గురువులే కీలకపాత్ర

- రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ దినోత్సవంలో మంత్రి బొత్స
- 196 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

నవ సమాజ నిర్మాణంలో, దేశాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ కాన్వొకేషన్ హాలులో మంగళవారం జరిగిన రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 196 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ పాఠశాల విద్య నుంచే విద్యా వ్యవస్థను సంస్కరించేందుకు పలు చర్యలు చేపట్టామన్నారు. రూ.12 వేలు కోట్లతో నాడు-నేడు పథకం ద్వారా రాష్ట్రంలోని పాఠశాలను తీర్చిదిద్దామని తెలిపారు. తరగతి గదులను డిజిటల్ గదులుగా మార్పు చేశామన్నారు. ఎనిమిదో తరగతి మిగతా 2లో

మణిపూర్‌లో యథేచ్ఛగా హక్కుల ఉల్లంఘన

- విద్వేష ప్రసంగాలే కారణం
- ఐరాస నిపుణుల నివేదిక

న్యూయార్క్ : మణిపూర్‌లో మానవ హక్కుల ఉల్లంఘన యథేచ్ఛగా సాగిపోయిందని ఐక్యరాజ్య సమితి (ఐరాస) నిపుణుల బృందం ఆందోళన వ్యక్తం చేసింది. ఐరాస మానవ హక్కుల సంస్థ ప్రత్యేక దూతలుగా ఉన్న 18 మంది నిపుణులతో కూడిన నిజ నిర్ధారణ బృందం రూపొందించిన నివేదికను మంగళవారం మీడియాకు విడుదలజేసింది. మణిపూర్‌లో మానవ మక్కుల పరిస్థితి దారుణంగా ఉందని, యథేచ్ఛగా హక్కుల ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయనడానికి పలు ఆధారాలను చూపింది. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని కొన్ని అరాచక శక్తులు ఇష్టానుసారంగా ఎలా హత్యలకు తెగబడినది, ఇద్దరు కుకీ మహిళలను నగ్నంగా వీధుల్లో ఎలా ఊరేగించినదీ వీడియోలను, ఇతర ఆధారాలను అది బయటపెట్టింది. మణిపూర్‌లో ఇంత జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బెల్లం కొట్టిన రాయిలా గమ్మున ఉన్నాయని విమర్శించింది. 'మణిపూర్‌లో సామూహిక లైంగికదాడులు, గ్యాంగ్ రేప్‌లు, వీధుల్లో మహిళల్ని నగ్నంగా ఊరేగించడం, దారుణంగా కొట్టి చంపడం, సజీవ దహనం చేయడం వంటి దారుణాలు అనేకం జరిగాయి. మహిళల సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టేలా విద్వేష ప్రసంగాలు చేస్తూ హింసను ప్రేరేపించారు. కుకీ మైనారిటీలు...ముఖ్యంగా మహిళల్ని లక్ష్యంగా చేసుకొని వేధింపులకు తెగబడ్డారు. న్యాయవాదులు, మానవ హక్కుల కార్యకర్తలు నిజ నిర్ధారణ కోసం మణిపూర్‌కు బృందంగా వెళితే వారిని వేధించారు. మణిపూర్‌లో మళ్లీ హింసను ప్రేరేపిస్తున్నారంటూ ఎడిటర్స్ గిల్డ్ ప్రెసిడెంట్ సీమా ముస్తఫా, మరో ఇద్దరు పాత్రికేయులపై మణిపూర్‌లోని బీరేన్‌సింగ్ ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించింది. మణిపూర్‌లో జరిగింది ప్రభుత్వ ప్రేరేపిత హింసాకాండేనని తేల్చిన మహిళా సంఘాల సభ్యుల పైన కేసులు పెట్టారు' అని నిపుణుల బృందం తెలిపింది. అయితే, ఐరాస నిపుణుల బృందం ప్రకటన అవాంఛనీయం, ఊహాజనితం అని మోడీ ప్రభుత్వం కొట్టిపారేసింది. ప్రస్తుతం మణిపూర్‌లో పరిస్థితులు ప్రశాంతంగా వున్నాయని తెలిపింది.

రణరంగంగా భీమవరం

- లోకేశ్ పాదయాత్రలో వైసిపి, టిడిపి బాహాబాహి
- కర్రలు, రాళ్లతో పరస్పర దాడులు
- ఐదుగురు కానిస్టేబుళ్లు, టిడిపి, వైసిపి శ్రేణులకు గాయాలు

● లోపలి పేజీలో.. ●

త్రిపురలో రెచ్చిపోయిన బిజెపి గూండాలు

- ఉప ఎన్నికల్లో దౌర్జన్యకాండ
- తీవ్రంగా ఖండించిన సిపిఎం

విద్యుత్ ఛార్జీలు పెంచబోం

- రాష్ట్రంలో 34 లక్షల ఎకరాల్లో పంటపోయింది
- జగన్ తాగుబోతులను తాకట్టు పెట్టి రూ.14 వేల కోట్లు అప్పు
- 'బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ' సభలో చంద్రబాబు

రాయదుర్గం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

తాము అధికారంలోకి కొస్తే విద్యుత్ ఛార్జీలను ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచబోమని టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా దివాలా తీసిందని విమర్శించారు. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ' యాత్రను మంగళవారం అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో ఆయన ప్రారంభించారు. ఉదయం బళ్లారికి ప్రత్యేక విమానంలో చేరుకున్న ఆయన బళ్లారిలో కమ్మ జన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్‌టి.రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం రోడ్డు మార్గంలో ఓబుళాపురం చెక్‌పోస్టు మీదుగా అనంతపురం జిల్లాలోకి ప్రవేశించారు. రాయదుర్గం నియోజకవర్గంలోని పల్లేపల్లి వద్ద వేరుశనగ రైతులతో మాట్లాడారు. వర్షాల్లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఎరువులు, పురుగుల మందుల ధరలు పెరిగిపోయాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బీమా పూర్తి స్థాయిలో అందడం లేదని వాపోయారు. వీటిపై చంద్రబాబు స్పందిస్తూ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం రాయదుర్గం నగరంలో సాయంత్రం జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. వైసిపి ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందని విమర్శించారు. తీవ్ర వర్షాభావం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 34 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, రైతులను ఆదుకునే చర్యలు చేపట్టే విషయంలో ప్రభుత్వం ఎటువంటి హామీ ఇవ్వలేదని అన్నారు. మరోవైపు విద్యుత్ కోతల సమస్య తీవ్రంగా ఉందని, ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. గతంలో రూ.200 కరెంటు బిల్లు వచ్చే ఇంటికి ఇప్పుడు రూ.800 నుంచి వెయ్యి రూపాయలు వస్తోందని అన్నారు. పరిశ్రమలకు ప్రభుత్వం పవర్ హాలీడే ప్రకటించిందని విమర్శించారు. మద్యాన్ని నియంత్రించలేకపోతే వచ్చే ఎన్నికల్లో ఓటు అడగబోమని ప్రతిపక్షంలో ఉండగా జగన్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి మిగతా 5లో

మూడు రోజులుపాటు ఎపిభవన్‌కు రావద్దు

- జి-20 నేపథ్యంలో ఆదేశాలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

జి-20 సదస్సులు జరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీలోని ఎపి భవన్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ఎనిమిదో తేదీ ఉదయం నుంచి పదో తేదీ అర్ధరాత్రి వరకు ఎవరూ ఎపి భవన్‌కు రావద్దని సాధారణ పరిపాలన శాఖ ఆదేశించింది. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు, ఇతర ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కూడా ఈ సూచనలను పాటించాలని నిర్దేశించింది. ఇదే అంశంపై కేంద్ర డిఓపిటి అధికారులు కూడా స్పష్టమైన సూచనలు చేయడం విశేషం. సదస్సు సందర్భంగా పలు రాష్ట్రాల నుంచే కాకుండా, ఇతర దేశాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో అతిథులు రానుండడంతో, వారికి ఎపి భవన్‌ను కూడా విడిదిగా ఏర్పాటుచేస్తున్నారని, అందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు జిఎడి తన సర్క్యులర్‌లో పేర్కొంది.

బిటెక్ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ (గుంటూరు జిల్లా)

బిటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కెఎల్ విశ్వవిద్యాలయంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలికి చెందిన తోట సాయి (21) కెఎల్ విశ్వవిద్యాలయంలో బిటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నారు. సోమవారం రాత్రి హాస్టల్ గదిలో దుప్పటితో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కాలేజీ యాజమాన్యం ఒత్తిళ్లా లేక వ్యక్తిగత కారణాల వల్ల ఆత్మహత్యకు పాల్పడ్డాడా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. కొంత కాలంగా విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నా యూనివర్సిటీపై ఎలాంటి చర్యలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

కేంద్రీయ సైనిక బోర్డు దృష్టికి మాజీ సైనికునిపై హత్యాయత్నం ఘటన

- పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖపట్టణం జిల్లా భీమిలి నియోజకవర్గం రౌతుల పాలెంకు చెందిన ఆదినారాయణ అనే మాజీ సైనికుడు భూ కబ్జాలపై ఫిర్యాదు చేశాడనే కారణంతో స్థానిక వైసిపి సర్పంచ్ సంబంధీకులు తీవ్రంగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడితే పోలీసులు స్పందించలేదని జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.. దాడి విషయాన్ని కేంద్రీయ సైనిక బోర్డు దృష్టికి తీసుకెళ్తామని పవన్‌కల్యాణ్ తెలిపారు. మాజీసైనికుని కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలుస్తుందన్నారు.

వరకట్న వేధింపులతో యువతి ఆత్మహత్య

- టిటిడి ఉద్యోగి తులసిరామ్‌ను అరెస్టు చేయాలి : ఐద్వా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వరకట్న వేధింపులు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన తిరుపతిలో మంగళవారం చోటు చేసుకుంది. భార్య ఆత్మహత్యకు కారణమైన టిటిడి ఉద్యోగి తులసీరామ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ టిటిడి పరిపాలనా భవనం ఎదుట మంగళవారం ఐద్వా నాయకులు ధర్నా నిర్వహించారు. ఆమె కుమార్తె నిఖితకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పి.సాయిలక్ష్మి మాట్లాడుతూ.. తిరుమల తిరుపతి దేవస్థానంలో జూనియర్ షరాఫ్‌గా పనిచేస్తున్న తులసీరామ్ వ్యసనాలకు బానిసై భార్యాబిడ్డలను వదిలేసి వెళ్లిపోయాడని తెలిపారు. ఆయన భార్య భారతి తండ్రి ఇటీవల మృతి చెందారని, తండ్రి ఆస్తిలో వాటా తీసుకురావాలని, అదనపు కట్నం ఇవ్వాలని, లేనిపక్షంలో విడాకులు ఇస్తానని నిత్యం వేధించేవాడని పేర్కొన్నారు. విడాకుల కోసం సంతకం చేయాలని, లేని పక్షంలో కుమార్తె అంతు చూస్తానని గత నెల 31న భర్త, అతని పెద్దనాన్న బెదిరించారని చెప్పారు. మనస్తాపం చెందిన భారతి కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. సిపిఐ (ఎంఎల్) పార్టీ నాయకులు వెంకటరత్నం, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయచంద్ర, ఐఎఫ్‌టియు నాయకులు గంగ, సిఐటియు నగర కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడారు. కుమార్తె నిఖితకు టిటిడిలో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

విద్యుత్తు డిమాండ్, సప్లై, బొగ్గు నిల్వలపై శ్వేత పత్రం : పురందేశ్వరి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్, సప్లై, బొగ్గు నిల్వలపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి డిమాండ్ చేశారు. విద్యుత్తు కోతల పేరుతో రోజుకో మాట చెప్పి ప్రజలను, పారిశ్రామిక వేత్తలను ప్రభుత్వం కన్ఫ్యూజ్ చేస్తోందన్నారు. విజయవాడ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ విద్యుత్తు కోతలపై సమీక్ష నిర్వహించాల్సిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో లేకపోవడం బాధాకరమన్నారు.. రెండు రోజుల క్రితం కోతలు విధిస్తామని చెప్పి, రెండు రోజుల అనంతరం మళ్లీ కోతలు ఉండవని ప్రభుత్వం పేర్కొందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనధికారికంగా ఎందుకు విద్యుత్తు కోతలు ఎందుకు విధిస్తున్నారని పురందేశ్వరి ప్రశ్నించారు.

అనంతపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న విఒఎలు

అనకాపల్లిలో డిఆర్‌డిఎ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న విఒఎలు

కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

- రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డెక్కిన విఒఎలు
- డిఆర్‌డిఎ కార్యాలయాల ఎదుట నిరసనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉపాధిని దెబ్బతీసే మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేసి, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అన్ని రకాల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విఒఎలు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించారు. ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యాన డిఆర్‌డిఎ కార్యాలయాల ఎదుట నిరసన తెలిపి, అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. 5జి మొబైల్స్ ప్రభుత్వమే ఇవ్వాలని, మహిళా మార్టులలో సరుకుల కొనుగోలు కోసం టార్గెట్ విధించే పద్ధతి రద్దు చేయాలని, కూరగాయలు, ఆకుకూరల విత్తనాలు, గొర్రెలు, మేకలు, కోళ్లు, గేదెలు లాంటివి పొదుపుసంఘాల మహిళలతో బలవంతంగా కొనిపించే పద్ధతి మానుకోవాలని నినాదాలు చేశారు.

అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో డిఆర్‌డిఎ పిడి ఆఫీస్ వద్ద నిర్వహించిన ధర్నాలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. విఒఎలకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. విధుల నుంచి తొలగించడం, రాజకీయ వేధింపులకు పాల్పడడం తగదన్నారు.

తూర్పుగోదావరి, కాకినాడ జిల్లా డిఆర్‌డిఎ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. అనకాపల్లి డిఆర్‌డిఎ కార్యాలయం, విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం, అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి వెలుగు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.రూపాదేవి మాట్లాడుతూ.. విఒఎల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వారితో సంబంధంలేని పనులన్నింటినీ చేయించడంతో విఒఎలు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. మహిళా మార్టులు పెట్టి డ్వాక్రా సభ్యులందరూ అవే మార్టుల్లో అన్ని రకాల సరుకులూ కొనేలా లక్ష్యాలు విధించడం తగదన్నారు.

నంద్యాల జిల్లా కేంద్రంలో బొమ్మలసత్రం సెంటర్ నుంచి డిఆర్‌డిఎ పిడి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చేపట్టారు. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరంలోని కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఎఒకు వినతిపత్రం అందజేశారు. ఏలూరులోని డిఆర్‌డిఎ పిడి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిఆర్‌డిఎ అధికారి విజయ్‌రాజుకు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ స్థానిక సమస్యలు పరిష్కరిస్తామని, రాష్ట్రస్థాయి సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

అనంతపురం కృష్ణకళామందిరం నుంచి డిఆర్‌డిఎ కార్యాలయం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలోని డిఆర్‌డిఎ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఉమ్మడి కడప, కృష్ణా, చిత్తూరు, గుంటూరు, నెల్లూరు ప్రకాశం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లా కేంద్రంలో డిఆర్‌డిఎ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. బాపట్లలో పాత బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.

ఓటర్ల జాబితాలో అక్రమాలన్నీ గత ప్రభుత్వ నిర్వాకమే

- సిఇఓ ముఖేష్‌కుమార్ మీనాకు వైసిపి ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఓటర్ల జాబితాల్లోని అక్రమాలన్నీ గతంలో తెలుగుదేశం చేసిన నిర్వాకమేనని మాజీ మంత్రి పేర్ని నాని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితాలోని అక్రమాలపై వైఎస్సార్ కాంగ్రెస్ ప్రతినిధి బృందం మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనాను కలిసి వినతి పత్రం అందజేశారు. సిఇఓను కలిసిన వారిలో మాజీ మంత్రి పేర్ని నానితో పాటు మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కైలా అనిల్‌కుమార్, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ తదితరులు వున్నారు. అనంతరం పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో హైదరాబాద్ కేంద్రంగా సాగిన ఓటర్ల జాబితా అవకతవకలపై 2019 ఎన్నికలకు ముందే తమ పార్టీ ఆధారాలతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిందని తెలిపారు. గతంలో వున్న అక్రమాలను తమ ప్రభుత్వంలో సరిచేస్తుంటే దొంగే దొంగ..దొంగ అన్నట్లు తెలుగుదేశం గగ్గోలు పెడుతోందని విమర్శించారు. ఒకరికి ఒకే ఓటు వుండాలంటే ఓటర్లను ఆధార్‌తో లింక్ చేయాలని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఆధార్‌తో లింక్ చేయడం వల్ల దొంగ ఓట్లను పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. తప్పులు సరిచేసేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తుంటే ప్రతి నియోజక వర్గంలో 10వేల ఓట్లు

చేర్పిస్తున్నారని తమపై తెలుగుదేశం, బిజెపి అబద్దాలతో ప్రచారం చేస్తున్నాయన్నారు. 2017, 2018, 2019 ఓటర్ల జాబితాలు ఎలా ఉన్నాయి, 2023లో ఎలా వుంది అనే ఆధారాలను కమిషన్‌కు అందజేశామని తెలిపారు. తెలంగాణాలో కూడా ఓటు వున్న వారి సంఖ్య దాదాపు 16.59లక్షల మంది వున్న విషయాన్ని వివరించామని తెలిపారు. ఒకే వ్యక్తికి వేర్వేరు ప్రాంతాల్లో ఓట్లు వున్నవి దాదాపు 40లక్షల దాకా వున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 9,242 ఇళ్లలో 20 నుంచి 30 ఓట్లు వుంటే 2,643 ఇళ్లలో 31 నుంచి 40 ఓట్లు, 1,223 ఇళ్లలో 41 నుంచి 50 వరకు ఓట్లు వున్నాయని అన్నారు. అలాగే 1,614 ఇళ్లలో 51 నుంచి 100 వరకు ఓట్లున్నాయన్నారు. 386 ఇళ్లలో 101 నుంచి 200 ఓట్లు, 96 ఇళ్లలో 201 నుంచి ఏకంగా 500, 14 ఇళ్లలో 501 నుంచి 1000 ఓట్ల వరకు వున్నాయని ఇవన్నీ టిడిపి హయాంలోని జాబితాలోనే వున్నాయన్నారు.

గురువులను వేదిస్తూ గురుపూజోత్సవమా

- ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉపాధ్యాయులను వేదిస్తూ, అవమానిస్తూ సెప్టంబర్ 5న గురుపూజోత్సవ వేడుకలను జరపడం అర్ధరహితమని పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో బదిలీల ప్రక్రియ ముగిసి మూడు నెలలు దాటినా ఉపాధ్యాయులకు వేతనాలను ఇవ్వకపోవడం తగదని అన్నారు. వేతనాలు ఎపుడు ఇస్తారో చెప్పలేని పరిస్థితి వుందని అన్నారు. చాలా పాఠశాలల వివరాలు సిఎఫ్ఎంఎస్‌లో కనిపించడం లేదని వివరించారు. అలాగే జీఓ నెంబర్ 117తో ఉపాధ్యాయులపై పనిభారం కూడా పెంచారని తెలిపారు. విద్యాశాఖలో చాలా పోస్టులను అర్హులైన ఉపాధ్యాయులకు అన్యాయం చేసేలా బదిలీల సమయంలో బ్లాక్ చేసి తర్వాత పైరవీలతో నింపారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు వందల జూనియర్ కాలేజీలలో ప్రిన్సిపాల్ పోస్టులకు పదోన్నతులు కల్పించడంలేదన్నారు.అలాగే యూనివర్శిటీలలో 50శాతం అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 38వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా వుంటే డిఎస్‌సి ప్రకటించలేదన్నారు. ఉపాధ్యాయులకు అన్ని రకాలుగా అన్యాయం చేసిన ప్రభుత్వానికి గురుపూజోత్సవం జరుపుకునే అర్హత లేదని విమర్శించారు.

మండల స్థాయిలో "జగనన్నకు చెబుదాం"

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు సామాన్యుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్ళాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదులు స్వీకరించే "జగనన్నకు చెబుదాం "కార్యక్రమం ఇకపై మండల స్థాయిలో నిర్వహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమాన్ని ప్రతి బుధ, శుక్ర వారాల్లో మండల కేంద్రాల్లో నిర్వహించాలని, ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా స్థాయి అధికారుల భాగస్వామ్యంతో నిర్వహించాలని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. మండల ప్రధాన కార్యాలయంలో జరిగే జగనన్నకు చెబుదాం (మండలస్థాయి) కలెక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించే జగనన్నకు చెబుదాం షెడ్యూల్‌ను ఎప్పుడు నిర్వహిస్తారనే విషయంపై కలెక్టర్లు ప్రభుత్వానికి నివేదించాల్సి ఉంటుంది.

ఉదయనిధికి దళితసంఘాల మద్దతు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలకు దళిత సంఘాలు మద్దతు ప్రకటించాయి. కులవ్యవస్థను కాపాడటమేగాక అగ్రకుల దురంహంకారానికి అగ్రపీఠం వేయడం, రాజ్యాంగ హక్కులను కాలరాయడం, మహిళలకు హక్కులు లేకుండా చేయడం వంటి అవలక్షణాలు ఉన్న సనాతన ధర్మం మలేరియా, డెంగ్యూ , కరోనాల కంటే ప్రమాదకరమంటూ ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను ఆ సంఘాలు ప్రస్తావించాయి. అందుకే దానిని సామాజిక రుగ్మతగా గుర్తించి నిర్మూలించాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపాయి. ఈ మేరకు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (ఆండ్ర మాల్యాద్రి), దళిత హక్కుల పోరాట సమితి (కరవది సుబ్బారావు), దళిత బహుజన ఫ్రంట్ (మేళం భాగ్యారావు), ఎపి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(పేరపోగు వెంకటేశ్వరరావు), దళిత బహుజన శ్రామిక యూనియన్ (బి చిట్టిబాబు), మాల మహానాడు (మల్లెల వెంకట్రావు, తుమ్మల ప్రాన్సిస్), అలిండియా ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ అసోషియేషన్ (మనవల ఆంజనేయులు), రెల్లి సంక్షేమ సంఘం (టి నాగేంద్ర), దళిత జాగృతి(కాసాని గణేష్‌బాబు), బహుజన దళిత చైతన్య సంఘం (పిల్లి రాంబాబు), మున్సిపల్ ఎస్‌సి,ఎస్‌టి ఉద్యోగుల వెల్ఫేర్ అసోషియేషన్ (సురేంద్ర బాబు), పవర్ గ్రిడ్ ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల వెల్ఫేర్ అసోషియేషన్ (జికెడి వరప్రసాద్), జాతీయ మాల మహానాడు (గోళ్ల అరుణ కుమార్), రైల్వే ఉద్యోగుల వెల్ఫేర్ అసోషియేషన్ (జి పాపారావు), అంబేద్కరిస్టులు (డాక్టర్ అంకయ్య, వైజె విల్సన్), పీపుల్స్ (బోస్), ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల జెఎసి(సామ్రాట్ అశోక)లు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో సమాజం పురోగమించేలా ఉదయనిధి చేసిన వ్యాఖ్యలపై మనువాద మతోన్మాద శక్తులు బెదిరిస్తూ చేస్తున్న ప్రకటనలను తీవ్రంగా ఖండించారు. సమాజాన్ని వెనక్కి నడిపించి అంటరానితనాన్ని, అనాగరిక వ్యవస్థను పునరుద్ధరించాలనుకునే శక్తుల ఆట కట్టించాలని పేర్కొన్నారు. కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్ షా లాంటి నేతలు ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను ఖండించడం అంటే రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ ను కాలరాయడమేనని విమర్శించారు. ప్రజాతంత్ర, లౌకిక, అభ్యుదయ వాదులు ముందుకొచ్చి ఉదయనిధి స్టాలిన్‌కు సంఘీభావాన్ని ప్రకటించాలని కోరారు.

విద్యుత్ కనెక్షన్ల మంజూరులో ఎపి టాప్

- ద్వితీయస్థానంలో రాజస్థాన్
- తృతీయస్థానంలో తెలంగాణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో మన రాష్ట్రం దేశంలోనే తొలిస్థానంలో నిలిచింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వనన్ని అత్యధిక వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిందని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. 20 సూత్రాల అమలు కార్యక్రమం, 2022-23 ఆర్థిక సంవత్సర ఫలితాల నివేదికను కేంద్రం విడుదల చేసిందని, దీనిలో ఎపి తొలిస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. 24,852 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంటే 1,24,311 కనెక్షన్లను రైతులకు మంజూరు చేశామని వివరించారు. దేశ వ్యాప్తంగా 4,54,081 వ్యవసా పంపుసెట్లను విద్యుదీకరించాలని లక్ష్యం నిర్దేశించుకోగా 7,35,338 కనెక్షన్లు మంజూరు చేసినట్లు నివేదికలో పేర్కొన్నారని, అందులో 1.24 లక్షలు ఎపిలోనే కావడం విశేషమని తెలిపారు. రాజస్థాన్ 44,770 కనెక్షన్లు టార్గెట్ పెట్టుకోగా 99,137 కనెక్షన్లు మంజూరు చేసి ద్వితీయస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్రం 25,148కిగాను 89,183 వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేశారని తెలిపారు. పంజాబ్ 524 కనెక్షన్లు మాత్రమే ఇచ్చిందని తెలిపారు., పాండిచ్చేరి 45 కనెక్షన్లు ఇచ్చి చివరిస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఇంధనశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రత్యేక చొరవ వల్లే ఇది సాధ్యమైందని విజయానంద్ వివరించారు.

విఓఏలకు హెచ్‌ఆర్ పాలసీ

- ఎపి వెలుగు విఓఏ(యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం(సిఐటియు) డిమాండు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ సంఘాలకు సేవలు చేస్తున్న యానిమేటర్లకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపి వెలుగు విఓఏ(యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం(సిఐటియు) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్.రూపాదేవి, కె.ధనలక్ష్మి కోరారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. దీర్ఘకాలంగా పొదుపు సంఘాల అభివృద్ధికి పాటుపడిన వెలుగు విఓఏలకు రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ విడుదల చేసి ఉద్యోగాల నుండి తొలగించడానికి ప్రయత్నించడం సరైంది కాదని పేర్కొన్నారు. వారు గ్రామ సంఘం ఉద్యోగులే తప్ప సెర్ప్ ఉద్యోగులు కాదని పదేపదే చెబుతున్న ప్రభుత్వం వారి మీద పెత్తనం చేసే విధానాన్ని మానుకోవాలని వారు కోరారు. పేరుకు గ్రామ సంఘం ఉద్యోగులైనప్పటికీ ప్రభుత్వం సర్క్యులర్లు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ పనులు అప్పగించడం వంటి పనులు చేస్తోందని తెలిపారు. పొదుపు మహిళల వద్ద డబ్బులు వసూలు చేసి మహిళా మార్టుల్లో సరుకులు కొనాలని కలెక్టర్లు విఓఏలకు టార్గెట్లు పెట్టడం సరికాదని పేర్కొన్నారు. ఇలా చేయడం పెట్టుబడిదారులకు ప్రభుత్వం ఏజెంటుగా మారడం తప్ప మరొకటి కాదని పేర్కొన్నారు. అనేక సమస్యలపై మంగళవారం విఓఏలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆందోళన విజయవంతమైందని తెలిపారు.

ఐటి నోటీసులకు లోకేష్ సమాధానం చెప్పాలి

- మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

తన తండ్రి చంద్రబాబు నాయుడు అవినీతిపై వచ్చిన ఐటి నోటీసులకు యువగళం పాదయాత్రలో లోకేష్ సమాధానం చెప్పాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎస్‌ఆర్‌కె కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... చంద్రబాబు అవినీతికి అంతులేదని, డొల్ల కంపెనీలను సృష్టించి రూ. వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. తండ్రీ కొడుకులు చెప్పేవి నీతి కబుర్లు..చేసేవి పనికిమాలిన పనులు అని విమర్శించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు లిక్కర్‌స్కాం, ఫైబర్ నెట్‌వర్క్ స్కాం వంటి ఎన్నో స్కాములు చేసి వాటిపై విచారణ చేపట్టకుండా స్టే తెచ్చుకున్నారన్నారు. ఐటీ నోటీసులపై ఎల్లో మీడియా ఎందుకు ప్రచారం చేయడం లేదని ప్రశ్నించారు. కాపు నేత ముద్రగడ పద్మనాభం, ఆయన కుటుంబంపై పోలీసులతో చంద్రబాబు దాడి చేయించినప్పుడు పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ.. చంద్రబాబు వంటి అవినీతిపరుడు రాష్ట్రంలోనే కాదు దేశంలోనే లేరని ఆరోపించారు.

సహకార సంఘాలను మూసివేయడం తగదు

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నష్టాల పేరుతో సహకార సంఘాలను మూసివేయడం తగదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకరరెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. సహకార సంఘాలను మూసివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని పత్రికల్లో వార్తలు వచ్చాయని, అదే జరిగితే తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. రైతుల కోసం ఏర్పడిన ఈ సంఘాలు అనేక దశాబ్దాలుగా రైతులకు పంట రుణాలు అందించడం, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై సరఫరా చేయడం వంటి ఎంతో విలువైన సేవలు అందిస్తున్నాయని తెలిపారు. సరళీకరణ విధానాల నేపథ్యంలో రాష్ట్రంలో కొన్ని వందల సొసైటీలను రద్దుచేయడం, కొన్నిటిని పొరుగు గ్రామాల్లో విలీనం చేశారని, దీనివల్ల వందలాది గ్రామాల రైతులు సహకార సంఘాల సేవలు కోల్పోయారని తెలిపారు. నష్టాల్లో ఉన్న సంఘాల లోపాలు సరిదిద్ది అభివృద్ధి చేయాలే తప్ప మూసేయడం సరికాదని పేర్కొన్నారు. దీనివల్ల ఇప్పటి వరకు రైతులకు అందుతున్న సేవలు దూరమవుతాయని పేర్కొన్నారు. కేరళ రాష్ట్రంలో సహకారరంగం అన్ని గ్రామాలకు విస్తరించి రైతులు, గ్రామ ప్రజలందరికీ ఎంతో ఉపయోగంగా ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నారని తెలిపారు. అక్కడ ఎలా చేస్తున్నారో అధ్యయనం చేసి మన రాష్ట్రంలోనూ అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రక్షాళన పేరుతో సహకార సంఘాలను రద్దుచేసే చర్యలకు దిగొద్దని, వాటిని బలోపేతం చేయాలని వారు డిమాండు చేశారు.

జాతీయ స్థాయి అవార్డు గ్రహీత జవహర్‌రాణిని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు

ఉపాధ్యాయులే సమాజ మార్గనిర్దేశకులు

- ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు/కర్నూలు

సమాజంలో అన్ని రంగాలకూ మానవ వనరులు, నిపుణులను అందిస్తున్న గురువులే సమాజ మార్గనిర్దేశకులని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని 40 మంది ఉపాధ్యాయులకు ప్రజాశక్తి దినపత్రిక ఆధ్వర్యంలో మంగళవారం గుంటూరు నగరంలోని గీతారీజెన్సీలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి జిల్లా కన్వీనర్ బి.సుధాకిరణ్ అధ్యక్షతన జరిగిన సభలో తొలుత అతిథులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ప్రజాశక్తి ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా ఉన్నంత కాలం అనునిత్యం విద్యార్థుల ఉన్నతే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్రను గుర్తించి ప్రతి ఏటా వారిని సత్కరిస్తున్న ప్రజాశక్తి యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు నగరంలోని ఎంపిపి హాలులో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డి, ఎస్ఎస్ఎ పిఒ వేణుగోపాల్ పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులతో దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కడప ఎంపి అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలి

- వర్ల రామయ్య

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎ8గా ఉన్న కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి బెయిల్‌ను రద్దు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని టిడిపి పొలిట్‌బ్యూరోసభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. మంగళగిరి టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వివేకా మర్డర్ కేసులో ఎ6ఉదయ్‌రెడ్డి, ఎ7 వైఎస్ భాస్కర్‌రెడ్డిల కంటే ఎక్కువగా ఈ కేసులో ఎ8గా ఉన్న అవినాష్‌రెడ్డి సాక్షులను భయపెట్టడంతో పాటు ప్రభావితం చేయగల శక్తివంతుడన్నారు. తెలంగాణ హైకోర్టులో ఎ6, ఎ7లకు బెయిల్ ఇవ్వడం కుదరదని బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని తీర్పులో పేర్కొన్నారని వర్ల రామయ్య గుర్తుచేశారు. సిబిఐ అధికారులు తక్షణమే అవినాష్‌కు బెయిల్ రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటీషన్ వేయాలన్నారు.

దొంగలు దొరికారు

ప్రజాశక్తి-విజయనగరం : విజయనగరం జిల్లా గంట్యాడ మండలం కొర్లాం గ్రామంలో ఎటిఎంలలో పెట్టాల్సిన రూ.1.40 కోట్లను మార్చేందుకు సిద్ధపడ్డ నలుగురు కస్టోడియన్లను, వారి వద్ద నుంచి కొట్టేసిన ఐదుగురు నిందితులను అరెస్టు చేశామని ఎస్‌పి ఎం దీపిక తెలిపారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంకు వంటి జాతీయ బ్యాంకులకు చెందిన ఎటిఎం కేంద్రాల్లో సెక్యూర్ వాల్యూ ఇండియా లిమిటెడ్ అనే కంపెనీ క్యాష్‌ను పెడుతుంటుంది. ఈ కంపెనీలో కస్టోడియన్లుగా వ్యవహరిస్తున్న నలుగురు ఆగస్టు 23న రూ.1.40 కోట్లను తీసుకొని పూసపాటిరేగ మండలం కుమిలిలోగల ఇండియా 1 ఎటిఎం కేంద్రంలో రూ. నాలుగు లక్షలు జమ చేశారు. మిగిలిన రూ.1.36 కోట్ల నగదుకు నివేదిక ఇవ్వకపోవడంతో బ్యాంకు అధికారులు క్యాష్ ఆడిట్ నిర్వహించారు. రూ.1,42,27,900 పోయినట్లుగా గుర్తించి, గంట్యాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కస్టోడియన్లు నలుగురిని అరెస్టు చేయగా.. విచారణలో వేరే వ్యక్తుల వద్ద నుంచి రూ.రెండు వేల నోట్లు తీసుకొని రూ.500 నోట్లు వారికిచ్చి కమిషన్ తీసుకుందామని కస్టోడియన్లు ఆగస్టు 23న రెండు బ్యాగుల్లో రూ. 1.40 కోట్లను గంట్యాడ మండలం కొర్లాం గ్రామ శివార్లకు మోటారు సైకిళ్లపై తీసుకెళ్లారు. సాలూరు మండలం మరుపల్లికి చెందిన రాయపల్లి వినోద్, శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం బోయపాలెం చెందిన బోయ గోవిందరావు, పార్వతీపురం పట్టణానికి చెందిన అలజంగి సాయి, మరడ శివశంకర్, విజయనగరం బాబామెట్టకు చెందిన నక్క సంతోష్ అక్కడికి వచ్చి కస్టోడియన్లను కొట్టి, వారి వద్ద ఉన్న నగదును దోచుకొని పరారయ్యారు. విజయనగరం రూరల్ పోలీసులు ఆ ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.80 లక్షల నగదును, ఒక బంగారు గొలుసు, మూడు సెల్ ఫోన్లు, మూడు బైకులను స్వాధీనం చేసుకున్నారు.

దేశాభివృద్ధిలో గురువులే కీలకపాత్ర

(మొదటి పేజీ తరువాయి)

పిల్లలకు ట్యాబ్‌లు పంపిణీ చేయడంతోపాటు వారికి డిజిటల్ బోధన కోసం ఉపాధ్యాయులకు కూడా ట్యాబ్‌లు ఇచ్చామని తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో ప్రయివేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి మార్కులు సాధించడంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయమ న్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడాని కి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. త్వరలో డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. నెల రోజుల్లో యూనివర్సిటీల్లోనూ నియామకాలను పూర్తి చేస్తామని తెలిపారు. సాంకేతిక కారణాల వల్లే ఉపాధ్యాయులకు జీతాలు పడలేదని, మూడు, నాలుగు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ దేశ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దే ఉత్తములను అందించే వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లలో విద్యా రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చామన్నారు. కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ఉన్నత విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి.

నిరుద్యోగ సమస్య పరిష్కరించని ప్రభుత్వాలు

జీపు జాతా ప్రారంభంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న

జీపు జాతాలో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న

ప్రజాశక్తి - నెల్లూరు

నిరుద్యోగ సమస్య పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న అన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, స్థానిక పరిశ్రమల్లో స్థానికులకే ఉపాధి కల్పించాలని, జిల్లాలోని విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లా స్థాయి జీపుజాతా నెల్లూరులోని గాంధీబొమ్మ సెంటర్‌లో మంగళవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన జి.రామన్న, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి కె.సతీష్ జెండా ఊపి ఈ జాతాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని గత ఎన్నికల ముందు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసిపి ఇచ్చిన హామీ అమలు నోచుకోలేదన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పాఠ్యపుస్తకాలు అందరికీ పంపిణీ చేయాలని, జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయాలని, నగరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, జిఒ నెంబర్ 107, 108 రద్దు చేసి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీట్లన్నీ ప్రభుత్వ కోటాలోనే ఉంచాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలైన సీతారాంపురం, ఉదయగిరి, మర్రిపాడు మండలాల్లో ప్రభుత్వరంగ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎపి జెన్‌కోను ప్రయివేటీకరణ చేసే నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని కోరారు. దామరమడుగు, యల్లాయపాళెం, రాజుపాళెంలలో స్కూల్ హాస్టల్‌లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ బృందం సందర్శించింది. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో గల పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లను ఈ బృందం సందర్శించనుంది. ఆరు రోజులపాటు జరిగే ఈ జాతా ఈ నెల పదిన నెల్లూరులో ముగియనుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు హర్ష, కార్యదర్శి శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ, జిల్లా కార్యదర్శి రమణ, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనపై విచారణ

- అనిల్‌కుమార్ యాదవ్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అమరావతి నిర్మాణంలో రూ 118 కోట్ల ముడుపుల వ్యవహారం వెలుగులోకి వచ్చినందున చంద్రబాబునాయుడి ఐదేళ్ల పాలనపై కేంద్రం విచారణ జరపాలని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు తన పిఎ ద్వారా ముడుపులు తీసుకున్నారని అన్నారు. ఈ మేరకు షాపూర్జి పల్లోంజి ప్రతినిధి చెప్పిన మాటలు ఐటి శాఖ వివరించిందన్నారు. చంద్రబాబునాయుడికి ఇచ్చిన నాలుగు ఐటి నోటీస్‌లపై పవన్ కల్యాణ్ ఎందుకు మాట్లాడరని అన్నారు. కనీసం ట్వీట్ కూడా పెట్టలేదే అని నిలదీశారు. చంద్రబాబునాయుడు చేసే అవినీతిలో పవన్ కల్యాణ్‌కు వాటా వున్నందునే నోరుమెదపడం లేదని విమర్శించారు. పురందరేశ్వరి కూడా తన మరిదిని కాపాడేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు.. ఈ లంచాల వ్యవహారం బయటకు రావడంతో తెలుగుదేశం దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటోందని అన్నారు.

జీడి మద్దతు ధరపై కాలయాపన వద్దు

- 80 కిలోల బస్తాకు రూ.16 వేలు ప్రకటించాలి : రైతు సంఘం

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

జీడి పిక్కలకు మద్దతు ధర, ఆర్‌బికెల ద్వారా కొనుగోలు విషయంలో ప్రభుత్వం తీవ్ర కాలయాపన చేస్తోందని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె మోహనరావు తెలిపారు. జీడి పిక్కలకు మద్దతు ధరపై ప్రజా సంఘాల ఆధ్వర్యాంలో శ్రీకాకుళం నగరంలోని యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జీడి పిక్కల 80 కిలోల బస్తాకు రూ:16 వేలు చెల్లించాలని, ఆర్‌బికెల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఐదు నెలలుగా రైతులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తెలిపారు. జీడి పిక్కల ధర దిగజారిపోతుంటే, పప్పు ధర ఆకాశాన్ని తాకుతోందన్నారు. 2019లో 80 కిలోల జీడి పిక్కల బస్తా రూ.14 వేలు ఉంటే నేడు రూ.7 వేలకు పడిపోయిందని తెలిపారు. దీంతో, జీడి రైతులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యను ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. జీడి పిక్కలకు మద్దతు ధర, ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్‌కు మహారాయభారం చేపట్టనున్నట్లు తెలిపారు. ఎపి జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతు సంఘం, కౌలు రైతు సంఘం, మత్స్యకార సంఘం, సిఐటియు, ఎఐటియుసి నాయకులు పాల్గొని మాట్లాడారు.

35 మంది డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు

- శ్రీశైలం ఇఓగా పెద్దిరాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : రాష్ట్ర వ్యాప్తంగా 35మంది డిప్యూటీ కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు జీఓ ఆర్‌టి నెంబరు 1777ని మంగళవారం విడుదల చేసింది. శ్రీశైల భ్రమరాంభికా మల్లికార్జునస్వామి దేవస్థానం ఇఓగా పనిచేస్తున్న లవన్నను గుంతకల్లు ఆర్‌డిఓగా బదిలీ చేసింది. ఆయన స్థానంలో కడపలో టిఆర్అండ్‌బిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న పెద్దిరాజును శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయ ఇఓగా నియమించారు. సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఇఓగా డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాసమూర్తిని నియమించారు. వీరితో పాటు మిగిలిన 32మందిని ఆర్‌డిఓలుగా, పలు శాఖలకు ప్రభుత్వం బదిలీ చేసింది.

గెయిల్ ఉన్నతాధికారి కెబి సింగ్ అరెస్ట్

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద గ్యాస్ సరఫరాదారు గెయిల్ ఇండియాలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) కెబి సింగ్ అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు రావడంతో ఆయన్ను సిబిఐ అరెస్ట్ చేసి విచారిస్తోంది. ఈ కేసులో వడోదరకు చెందిన అడ్వాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ సురేందర్ కుమార్‌తో సహా మరో నలుగురిని అరెస్టు చేసినట్లు సిబిఐ అధికారులు తెలిపారు. గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టులలో రూ.50 లక్షలు తీసుకుని కొందరు కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరించారనే లంచం కేసులో కెబి సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. శ్రీకాకుళం నుంచి అంగుల్, విజయపూర్ నుంచి ఔరయ్య అనే రెండు పైప్‌లైన్ ప్రాజెక్టుల్లో కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరించినందుకు లంచం చెల్లించినట్లు ఆరోపణలు వచ్చాయి. లంచం మార్పిడికి సంబంధించి సిబిఐకి సమాచారం అందడంతో సోమవారం నుంచి విచారణ ప్రారంభించి అరెస్టులు చేసినట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ, నోయిడా, విశాఖపట్నంలోని పలు ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

సిబిల్ స్కోర్ తక్కువున్నా గృహ రుణాలు

- ఎస్‌బిఐ వెల్లడి

న్యూఢిల్లీ: గృహ రుణగ్రహీతల పట్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) అత్యంత సానుకూల నిర్ణయం తీసుకుంది. ఖాతాదారులకు సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్నప్పటికీ ఇంటి కోసం అప్పు ఇవ్వాలని నిర్ణయించింది. అదే విధంగా సిబిల్ స్కోర్ మెరుగ్గా ఉన్న వారికి వడ్డీలో రాయితీ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. వచ్చే పండగ సీజన్‌లో ఈ విభాగంలో మరింత దూసుకుపోవడానికి తాజా నిర్ణయం దోహదం చేయనుందని ఎస్‌బిఐ ఆశాభావం వ్యక్తం చేసింది. సాధారణంగా ఖాతాదారులకు సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే బ్యాంక్‌లు అప్పులివ్వడానికి వెనుకడుగు వేస్తాయి. కానీ.. ఎస్‌బిఐ అందుకు భిన్నంగా నిర్ణయం నిర్ణయం తీసుకోవడం విశేషం. సిబిల్ స్కోర్ (151- 200) తక్కువగా ఉన్న వారికి, లేదంటే.. అసలు క్రెడిట్ స్కోర్ లేని ఖాతాదారులకు గృహ రుణాలు, టాప్ అప్ రుణాలు కూడా ఇవ్వాలని ఎస్‌బిఐ నిర్ణయించింది. అదే విధంగా టాప్‌అప్ రుణాలపై 65 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రాయితీ కల్పించనున్నట్లు పేర్కొంది. ఇప్పటికే ఇంటి రుణం తీసుకున్న వారు టాప్‌అప్ రుణాలు తీసుకోవడానికి అర్హులు. దీని కోసం మళ్లీ ప్రత్యేక డాక్యుమెంటేషన్ అవసరం ఉండదు. ఒక విధంగా ప్రస్తుత ఇంటిపైనే అదనపు అప్పు పొందడం. టాప్ అప్ రుణాలు పొందాలనుకునే ఖాతాదారుల సిబిల్ స్కోర్ 750 కంటే ఎక్కువగా ఉంటే 45 బేసిస్ పాయింట్ల వరకు రాయితీ పొందవచ్చు. వీరికి 9.10 శాతం వడ్డీ రేటు అమల్లో ఉంటుంది. క్రెడిట్ స్కోర్ 700-749, 151-200 ఉన్న ఖాతాదారులు 45 బేసిస్ పాయింట్ల వరకు సబ్సీడీని పొందడంతో 9.30 శాతానికి టాప్‌అప్ రుణం తీసుకోవచ్చు. ఎలాంటి క్రెడిట్ స్కోరూ లేని వారికీ 65 బేసిస్ పాయింట్లు రాయితీ ఇస్తున్నారు.

ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు

ప్రజాశక్తి - గన్నవరం

ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. ఈ కాల్ ఎయిర్‌పోర్ట్ భద్రతా విభాగం అధికారులను పరుగులు పెట్టించింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... విజయవాడ విమానాశ్రయంలో సోమవారం రాత్రి 11 గంటలకు ఢిల్లీ నుండి వచ్చిన ఎయిర్ ఇండియా విమానం దిగింది. ఆ సమయంలో ఓ అగంతకుడు ఎయిర్ ఇండియా విభాగానికి ఫోన్ చేసి విమానంలో బాంబు పెట్టినట్లు చెప్పాడు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, ఎయిర్‌పోర్ట్ బాంబ్ స్క్వాడ్ ఢిల్లీ నుండి వచ్చిన విమానంలో పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఏ విధమైన బాంబు లేదని నిర్ధారించుకున్నాక ప్రయాణికులను విమానాశ్రయంలోకి అనుమతించారు. దీంతో ఢిల్లీ విమానం అరగంట ఆలస్యంగా 12 గంటకు బయలుదేరి వెళ్లింది. తణుకు ప్రాంతం నుండి ఓ వ్యక్తి ఫోన్‌కాల్ చేసి బెదిరించాడని గన్నవరం పోలీసులు గుర్తించారు. వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

నకిలీ నక్సలైట్ల ముఠా అరెస్టు

ప్రజాశక్తి-చెరుకుపల్లి (బాపట్ల జిల్లా)

తాము నక్సలైట్లమని ప్రముఖ వైద్యుడిని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన నిందితుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను బాపట్ల జిల్లా చెరుకుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేపల్లె డిఎస్‌పి మురళీకృష్ణ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. చెరుకుపల్లి మండలం గుల్లాపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఈవూరి గణేష్‌ను బెదిరిస్తే డబ్బులు సులభంగా సంపాదించవచ్చునని కొంతమంది వ్యక్తులు పథకం వేశారు. తాము నక్సలైట్లమని,రూ.20 లక్షలు ఇవ్వాలని వైద్యుడికి ఫోన్ చేసి డిమాండ్ చేశారు. డాక్టర్ ఫిర్యాదు మేరకు నిఘా ఉంచిన పోలీసులు.. నిందితులను చెరుకుపల్లి మండల పరిధిలోని కుంచాలవారిపాలెం సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ఆరుగురు నిందితులకుగానూ నీలకంఠం వెంకటరమణ, పిట్టు శివారెడ్డి, షేక్ సుల్తాన్ భాష, పంది రాంబాబు, పోతర్లంక దుర్గారావును అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచారు. అనంతపురానికి చెందిన మరొక నిందితుడు రాజా రమేష్ పరారీలో ఉన్నట్లు డిఎస్‌పి తెలిపారు.

ప్రజాశక్తి ఆత్మకూరు డివిజన్ ఇన్‌ఛార్జి మృతి

- పలువురు నేతలు నివాళి

ప్రజాశక్తి - పాములపాడు (నంద్యాల)

హనుమంతు (ఫైల్)

ప్రజాశక్తి ఆత్మకూరు డివిజన్ ఇన్‌ఛార్జి సి.హనుమంతు (48) గుండెపోటుతో మంగళవారం ఉదయం మరణించారు. షటిల్ ఆడుతుండగా గుండెపోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. సహ క్రీడాకారులు గమనించి ఆత్మకూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. మార్గమధ్యలోనే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయన స్వగ్రామం నంద్యాల జిల్లా పాములపాడు మండలం లింగాల గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. 2000 సంవత్సరంలో ప్రజాశక్తిలో ఆయన విలేకరిగా చేరారు. పది సంవత్సరాలుగా ఆత్మకూరు డివిజన్ ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్నారు. హనుమంతు మృతికి శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ప్రజాశక్తి దినపత్రిక సంపాదకులు డి.తులసీదాసు, సిజిఎం వై.అచ్యుతరావు, నవతెలంగాణ సిజిఎం ప్రభాకర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి, కర్నూలు, నంద్యాల జిల్లాల కార్యదర్శులు డి.గౌస్‌దేశాయ్, టి.రమేష్ కుమార్, ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహ తదితరులు సంతాపం ప్రకటించారు.

ఎస్ఐ మెయిన్ పరీక్షలకు రెండు నెలల సమయమివ్వాలి

- డిజిపికి లోకేష్ లేఖ

ప్రజాశక్తి -భీమవరం (పశ్చిమగోదావరి)/ అమరావతి బ్యూరో

ఎస్ఐ పోస్టుల భర్తీకి సంబంధించి మెయిన్ పరీక్షలకు కనీసం రెండు నెలల సమయం ఇవ్వాలని డిజిపికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లేఖ రాశారు. యువగళం పాదయాత్రలో ఉన్న ఆయన పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నుంచి డిజిపికి మంగళవారం రాసిన లేఖలో ఈ మేరకు కోరారు. ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు మార్చి నెలలో నిర్వహించాల్సిన ఫిజికల్ టెస్ట్‌లను అసంబద్ధంగా ఆగస్టు చివరి వారంలో నిర్వహించారని పేర్కొన్నారు. సెప్టెంబర్ 24న దేహదారుఢ్య పరీక్షలు ముగుస్తుండగా, మెయిన్ పరీక్షలు అక్టోబర్ 14, 15 తేదీల్లో నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. మెయిన్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు కనీసం రెండు నెలల గడువు ఇవ్వాలని కోరారు.

తిరుపతికి వెళ్లే యాత్రికులకు రక్షణ కల్పించాలి

నడక మార్గంలో తిరుమలకు వెళ్లే యాత్రికులకు కర్రలు ఇవ్వడం, అడ్డమైన నిబంధనలు పెట్టడం లాంటి నిర్ణయాలు కాకుండా నిర్మాణాత్మక ఆలోచన చేయాలని లోకేష్ కోరారు. కాగా, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు ఆయన ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.

తెలుగు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం తగదు సిఎంకు లోకేష్ లేఖ

ఉక్రెయిన్ నుండి వచ్చిన తెలుగు విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని, వెంటనే వారిని ఆదుకునే చర్యలు తీసుకోవాలని లోకేష్ కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మంగళవారం ఆయన లేఖ రాశారు. ఉక్రెయిన్‌లో ఉన్న తెలుగు విద్యార్థులు అక్కడ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యను కొనసాగించలేక ఎక్కువ మంది తిరిగి వచ్చేస్తున్నారని వివరించారు. ఫలితంగా వారి భవిష్యత్ ప్రమాదంలో పడిందని పేర్కొన్నారు. అక్కడ నుండి వచ్చిన విద్యార్థులు వైద్య విద్యను కొనసాగించడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకుని, వారికి తగు అవకాశాలు కల్పించడం ముఖ్యమని తెలిపారు. తిరిగొచ్చిన విద్యార్థులకు సంబంధిత విద్యాసంస్థల నుండి సర్టిఫికెట్లను తిరిగి ఇప్పించే బాధ్యత తీసుకోవాలని కోరారు.

రూ.400 కోట్లతో కనకదుర్గమ్మ, శ్రీశైల దేవస్థానాల అభివృద్ధి : మంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి(కనకదుర్గమ్మ) ఆలయంతో పాటు శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జునస్వామి దేవాలయాల అభివృద్ధి పనులు సుమారు రూ.400కోట్లతో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మొత్తం రూ.400కోట్ల నిధుల్లో రూ.225కోట్లను శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికి, మరో రూ.175కోట్లను శ్రీశైల శ్రీ భమరాంభికా మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధి పనులకు వెచ్చిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దుర్గామల్లేశ్వరస్వామి దేవాలయం మాస్టర్ ప్లాన్ అమలుకు టెండర్ల ఖరారు ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా మల్టీ లెవల్ క్యూ కాంప్లెక్స్, క్యూ కాంప్లెక్స్ నుంచి అన్నదాన భవనానికి వెళ్ళేందుకు బ్రిడ్జి, అమ్మవారి కుంకుమపూజలనిర్వహణకు రెండు అంతస్తుల పూజా మండపం, దుర్గా నగర్ ప్రవేశ మార్గం పక్కన బిఓటి విధానంపై మెకనైజ్డ్ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా ఉచిత దర్శనాలతో పాటు రూ.100లు, రూ.300లు, రూ.500లు టిక్కెట్లపై అమ్మవారి దర్శనం చేసుకునేందుకు అనువుగా పలు రకాల ర్యాంపులను కూడా నిర్మించనున్నట్లు తెలిపారు. కొత్తగా నిర్మించే ఎక్స్‌టెన్షన్ క్యూ కాంప్లెక్స్ నుంచి విఐపిలు, జడ్జిలు, ఇతర ప్రముఖులు అమ్మవారి దర్శనానికి వచ్చేందుకు వీలుగా ప్రత్యేకంగా లిఫ్టులు, లాంజ్‌లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. శ్రీశైలంలో చేపట్టనున్న పనుల్లో రూ.75కోట్లతో క్యూ కాంప్లెక్స్, రూ.40కోట్లతో సాల మండపాల నిర్మాణం, మాడ వీధుల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. 220 డీలక్స్ రూములతో ఒక అతిథి గృహం నిర్మించడం జరిగిందని, త్వరలో ప్రారంభిస్తామన్నారు.

రూ.600 కోట్లతో సత్రాలు పునర్‌నిర్మాణం : టిటిడి

ప్రజాశక్తి - తిరుమల : రూ.600 కోట్లతో తిరుపతి సత్రాలను పునర్ నిర్మించాలని నిర్ణయించినట్లు టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. టిటిడి పాలక మండలి సమావేశం కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం తిరుమల అన్నమయ్య భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను మీడియాకు చైర్మన్ వెల్లడించారు. సనాతన ధర్మాన్ని వ్యాప్తి చేసేందుకు... గోవింద నామాలు కోటి రాసిన 25 సంవత్సరాలలోపు యువతీ, యువకుల కుటుంబాలకు విఐపి బ్రేక్ దర్శనం, 10,011,116 సార్లు గోవింద నామాలు రాసిన యాత్రికులకు బ్రేక్ దర్శనం కల్పిస్తామన్నారు. విద్యార్థుల్లో ఆధ్యాత్మికత పెంచేలా రాష్ట్రంలో ఎల్‌కెజి నుంచి పదో తరగతి వరకు చదివే పిల్లలకు 20 పేజీల భగవద్గీత పుస్తకాన్ని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. చిరుత దాడిలో మృతి చెందిన చిన్నారి లక్షిత కుటుంబానికి గతంలో ప్రకటించిన రూ.ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియాను రూ.పది లక్షలకు పెంచాలని నిర్ణయించామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 18న ప్రభుత్వం తరుపున సిఎం జగన్‌మోహన్‌రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. మీడియా ప్రతినిధులు అడిగిన ఒక ప్రశ్నకు చైర్మన్ సమాధానమిస్తూ సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన విమర్శలను ఖండించారు. సనాతన ధర్మం మతం కాదని, అదొక జీవనయానమని చెప్పారు.

చిన్నారి హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో : చిన్నారి హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు ప్రకాశం జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు.ఎస్‌పి తెలిపిన వివరాల ప్రకారం.. సిఎస్‌పురం మండలం చింతలపాలెం గ్రామానికి చెందిన మైలారి శామ్యూల్, కెజియా దంపతులకు ఏడాదిన్నర వయస్సున్న బాబు ఉన్నారు. శామ్యూల్ బేల్దారు పనుల నిమిత్తం తిరుపతికి వెళ్లారు. కెజియా గర్భవతిగా ఉండడంతో తన కుమారుడు సాత్విక్, అత్త తిరుపాలమ్మతో కలిసి ఉంటున్నారు. గత నెల 30వ తేదీ రాత్రి ఎప్పటిలాగే కుటుంబ సభ్యులంతా ఇంటి వరండాలో పడుకున్నారు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో మంచం మీద పిల్లాడు మాయమయ్యాడు. దీంతో కెజియా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 3న బాలుడు మృతదేహాన్ని గుర్తించారు. అదే కాలనీకి చెందిన మైలారి అమర్ బాలుడిని హత్య చేసినట్లు పోలీసులు విచారణలో గుర్తించి, అరెస్టు చేశారు.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

తేది : 31.08.2023, టెండర్ నోటీసు నం.సి/ఎస్‌జి/సి/36/5/389 PUB/1013

భారత రాష్ట్రపతి మరియు డిప్యూటీ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) ఎస్.సి. రైల్వే, సికింద్రాబాద్ తరపున 12.10.2023, 15.00 గం. వరకు క్రింది విధమైన పనుల కొరకు ఇ-టెండర్‌లు (ఓపెన్) ఆహ్వానించడమైనది.

టెండర్ నం.: సి/ఎస్‌జి/సి/36/5/389, పని వివరణ : సికింద్రాబాద్ డివిజనల్ సికింద్రాబాద్ డివిజన్‌లోని హసన్‌పర్తి రోడ్ సెక్షన్- పెద్దపల్లి జెఎన్‌లో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్ ఏర్పాటు కోసం సమగ్ర సిగ్నలింగ్ మరియు టెలికమ్యూనికేషన్ పనులు. సుమారు విలువ : రూ.1,16,48,69,255.55/- పూర్తి వ్యవధి : 600 రోజులు.

దయచేసి పని పూర్తి వివరణ, టెండర్ షరతులు, అర్హత ప్రమాణాలు మరియు పైన పేర్కొన్న పనుల టెండర్ డాక్యుమెంట్‌ని డౌన్‌లోడ్ చేయడం వంటి అన్ని వివరాల కోసం భారత ప్రభుత్వ టెండర్ పోర్టల్ వెబ్‌సైట్‌ను సందర్శించండి.
డిప్యూటీ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్, (ప్రాజెక్ట్స్), సికింద్రాబాద్

ఇ టెండర్ నోటీసు ఆహ్వానం (http://ireps.gov.in ద్వారా) PUB/1014

భారత రాష్ట్రపతి మరియు చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్), సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ తరపున టెండరింగ్ యొక్క సింగిల్ ప్యాకెట్ సిస్టమ్ లో క్రింది విధమైన పనుల కొరకు ఇ టెండర్లను ఆహ్వానించడమైనది.

1. ఎన్ఐటి నం.: ఇ(జిఎస్)/సిఎన్/2023-2024, తేది : 04.09.2023, పని పేరు : టెండర్ నం.: 14/2023-24/ఇ-జిఎస్-సిఎన్ : పని పేరు : మనోహరాబాద్ -కొత్తపల్లి కొత్త బిజి లైన్ ప్రాజెక్ట్: కొత్త స్టేషన్ భవనం, ఆర్‌బిజిఐ గదులు, గూమ్టీలు, ఇతర సేవా భవనాలు, ప్లాట్‌ఫారమ్‌లు, సర్క్యులేటింగ్ ప్రాంతాలు, సిరిసిల్ల, గుర్రాలగొండి, చిన్నలింగాపూర్ రైల్వే స్టేషన్‌లో అప్రోచ్ రోడ్ లైటింగ్ మరియు యార్డ్‌కు విద్యుద్దీకరణ, విద్యుత్ సరఫరా ఏర్పాట్లు మరియు కనెక్ట్ చేయబడిన విద్యుత్ పనులు. అంచనా విలువ : రూ.5,30,27,277.00/-, ఇఎమ్‌డి : రూ.4,15,100.00/-, డాక్యుమెంట్ ఖరీదు : లేదు, పూర్తి వ్యవధి : 12 (నెలలు) ముగింపు తేది : 25.09.2023, 15.00 గం.

1. బిడ్ డాక్యుమెంట్లు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ http://ireps.gov.in లాగిన్ అవ్వండి.
2. ధరావత్తు మొత్తం చెల్లింపు టెండర్ డాక్యుమెంట్ డిపాజిట్ మరియు ఖర్చు ఐఆర్ఇపిఎస్ లో నెట్ బ్యాంకింగ్ / చెల్లింపు గేట్‌వే సౌకర్యాల ద్వారా మాత్రమే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి.
3. టెండర్లు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు టెండర్ వ్యవధి కాలం ముగింపుకు పదిహేను రోజుల ముందు సమర్పించాలి.
4. ఏదైనా సవరణ కొరకు (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) టెండర్ సమర్పణ కాలం ప్రారంభం వరకు టెండర్లు చూసుకోవాలి.
డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, (కన్‌స్ట్రక్షన్), సికింద్రాబాద్

తేది : 05.09.2023, ఓపెన్ ఇ టెండర్ నోటీసు నం.డిఆర్ఎమ్/వర్క్స్/బిజెడ్ఎ/24/2023 PUB/1015

భారత రాష్ట్రపతి మరియు దిగువసంతకందారు తరపున ప్రతిదానికి వ్యతిరేకంగా పేర్కొన్న తేదీలకు 15.00 గం. వరకు క్రింది విధమైన పనుల కొరకు ఇ-టెండర్లను ఆహ్వానించడమైనది.

టెండర్ నం.: ఇ-44-తూర్పు-బిజెడ్ఎ-2023, పని పేరు : విజయవాడ డివిజన్ : విజయవాడ-భీమవరం-నిడదవోలు (యుపి డిఎన్/ఎస్ఎల్) సెక్షన్ : ఎస్‌డబ్ల్యూ-1 : ఉదా. యొక్క సిటిఆర్ (పి).పిఎస్‌సి5 స్లీపర్‌లపై 52కెజి/190యుటిఎస్ పట్టాలు 1540సం.లు./కిమీ. సాంద్రతతో కొత్త 60కెజి ఆర్260 గ్రేడ్ పట్టాలు (ఎల్‌డబ్ల్యూఆర్) కొత్త విస్తృత పిఎస్‌సి స్లీపర్‌లపై 1660 సం.లు/కిమీ రీకప్‌మెంట్ మరియు బ్యాలస్ట్ కుషన్‌ను 35 సెం.మీకి పెంచడం. మరియు మొత్తం 36.934 కి.మీ పొడవు కోసం బ్యాలస్ట్ యొక్క లోతైన స్క్రీనింగ్. ఎస్‌డబ్ల్యూ-2 : టిఆర్(పి) ఉదా: పిఎస్‌సి6 స్లీపర్‌లపై 52కెజి/60కెజి/90యుటిఎస్ పట్టాలు 1660 సాంద్రతతో కొత్త 60కెజి/ఆర్260 పట్టాలు (ఎల్‌డబ్ల్యూఆర్) మొత్తం పొడవు 93.75 కి.మీ. ఎస్‌డబ్ల్యూ-3 :బిజెడ్ఎ-బివిఆర్ఎమ్-ఎన్‌డిడి, జిడిఎ-ఎమ్‌టిఎమ్ మరియు డిఎన్/ఎస్ఎల్ విభాగాలు: టిఎఫ్ఆర్ (అన్ని ఫిట్టింగ్‌లు) - డిఎన్/ఎస్ఎల్‌లో పిఎస్‌సి స్లీపర్ (ట్రాక్‌లో ఫిట్టింగ్‌ల పునరుద్ధరణ ద్వారా మొత్తం 30.663 కి.మీ. పూర్తి వ్యవధి : 18 (పద్దెనిమిది) నెలలు, టెండర్ విలువ : రూ.9,55,51,423/-, ఇఎమ్‌డి : రూ.6,27,800/-, ముగింపు తేది : 22.09.2023

2. టెండర్ నం.: ఇ-45-తూర్పు-బిజెడ్ఎ-2023, పని పేరు : ఎస్‌డబ్ల్యూ-1 : రూఫ్ లీకేజీలు, పాడైపోయిన తలుపులు, కిటికీలు, మస్కిటో ప్రూఫ్ మెష్ మరియు సిబ్బంది క్వార్టర్స్‌లోని సేఫ్టీ గ్రిల్స్‌కు మరమ్మతులు -ఎస్ఎస్ఇ/డబ్ల్యూ/తూర్పు/బిజెడ్ఎ విభాగం కింద 160 యూనిట్లు (ట్రాఫిక్ మరియు ఆర్ఇ కాలనీలు), ఎస్‌డబ్ల్యూ-2 : బిజెడ్ఎ-ఎస్ఎస్ఇ/డబ్ల్యూ/తూర్పు/బిజెడ్ఎ విభాగం కింద లోకో కాలనీ యొక్క డ్రైనేజీ ఏర్పాట్లకు మెరుగుదలలు. ఎస్‌డబ్ల్యూ-3 : విజయవాడ-విజయవాడ డివిజన్‌పై 100/150 కెవిఎ ట్రాన్స్‌ఫార్మర్లు, ఎసిలు, ఎర్త్ పిట్స్. (సివిల్ భాగం టిపిసి కార్యాలయం మరియు ప్రధాన నియంత్రణ కార్యాలయానికి మాత్రమే కనెక్ట్ చేయబడింది)బిఎల్‌డిసి ఫ్యాన్లు అంటే విద్యుత్ ఆస్తుల భర్తీ. పూర్తి వ్యవధి : 12 (పన్నెండు) నెలలు, టెండర్ విలువ : రూ.1,61,22,380/- ఇఎమ్‌డి : రూ.2,30,600/-, ముగింపు తేది : 21.09.2023

3. టెండర్ నం.: ఇ-46-తూర్పు-బిజెడ్ఎ-2023, పని పేరు : రాయనపాడు (ఆర్‌వైపిఎస్)-75 మీ×80మీ. ద్వారా ట్రిప్పింగ్ షాప్ రీ ఫ్లోరింగ్. పూర్తి వ్యవధి : 12 (పన్నెండు) నెలలు, టెండర్ విలువ : రూ.1,45,68,603/-, ఇఎమ్‌డి : రూ.2,22,900/-, ముగింపు తేది : 21.09.2023

4. టెండర్ నం.: ఇ-22-సౌత్-బిజెడ్ఎ-2023, పని పేరు : ఎస్ఈఆర్.డిఇఎన్/సౌత్/బిజెడ్ఎ అధికార పరిధిలో ఎడిఇఎన్/ఓజిఎల్ లోని వివిధ ప్రదేశాలలో 8.686 కి.మీ. సబ్ డివిజన్ జిడిఆర్-బిజెడ్ఎ (డిఎన్)= 8.686 కి.మీ పొడవు (ట్రిప్లింగ్/డబ్లింగ్ సెక్షన్‌లో (ట్రాఫిక్‌ని మళ్లించడం ద్వారా నిరంతర విస్తరణలో బ్లాంకెటింగ్ మెటీరియల్‌తో కూడిన టిఎఫ్‌టిఆర్ - (పూర్తి/పురోగతిలో ఉంది) పూర్తి వ్యవధి : 12 (పన్నెండు) నెలలు, టెండర్ విలువ : రూ.97694767/-, ఇఎమ్‌డి : రూ.638500/-, ముగింపు తేది : 22.09.2023

1. ఏదైనా టెండర్ కొరకు ఏదైనా మార్పులు/సవరణ ఉంటే టెండర్ ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ "www.ireps.gov.in" ను సందర్శించమని భావి టెండర్‌దారులు సూచించబడ్డారు.
డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ

తేది : 05.09.2023, ఓపెన్ ఇ టెండర్ నోటీసు నం.బి/ఇ.ఇజిఎస్/10/2023-24 PUB/1016

భారత రాష్ట్రపతి మరియు దిగువసంతకందారు క్రింద పేర్కొన్న తేదీలలో 15.00 గం. వరకు క్రింది విధమైన పనుల కొరకు ఇ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

1. ఇ టెండర్ నం.: బి/ఇ.29/ఇ/ఇజిఎస్/23/2023-24, తేది : 04.09.2023, పని పేరు : విద్యుత్ ఆస్తుల భర్తీ అనగా.. బిఎల్‌డిసి ఫ్యాన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విజయవాడ డివిజన్‌పై మట్టి గుంతలు మరియు విజయవాడలోని ట్రాక్షన్ పవర్ కంట్రోల్ (టిపిసి) మరియు కంట్రోల్ ఆఫీసుల డక్టబుల్ ఎసి యూనిట్లకు విద్యుత్ సరఫరా ఏర్పాట్లు. పూర్తి వ్యవధి : 6 నెలలు, టెండర్ విలువ : రూ.1,07,86,982.15/-, ఇ.ఎమ్.డి/బిడ్ సెక్యూరిటీ : రూ.203900/-, టెండర్ డాక్యుమెంట్ ఖరీదు : లేదు, ముగింపు తేది : 26.09.2023

2. ఇ టెండర్ నం.: బి/ఇ.29/ఇ/ఇజిఎస్/24/2023-24, తేది : 04.09.2023, పని పేరు : విజయవాడ డివిజన్- విజయవాడలో ట్రాక్షన్ పవర్ కంట్రోల్ (టిపిసి) మరియు కంట్రోల్ ఆఫీసుల డక్టబుల్ ఎసి యూనిట్ల భర్తీ. పూర్తి వ్యవధి : 6 నెలలు, టెండర్ విలువ : రూ.75,93,249.04/-, ఇ.ఎమ్.డి/బిడ్ సెక్యూరిటీ : రూ.1,51,900/-, టెండర్ డాక్యుమెంట్ ఖరీదు : లేదు, ముగింపు తేది : 26.09.2023

2. ఏదైనా టెండర్ కొరకు ఏదైనా మార్పులు/సవరణ ఉంటే టెండర్ ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ "www.ireps.gov.in" ను సందర్శించమని భావి టెండర్‌దారులు సూచించబడ్డారు.
డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ.
A1404

తదుపరి టెండర్ నియమాలు/వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం దయచేసి వెబ్‌సైట్ https:www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inని సందర్శించండి.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
సిద్ధార్థ నగర్ బ్రాంచ్ (13365) సిద్ధార్థనగర్, విజయవాడ. ఫోన్: 0866-2472670, మొబైల్: 9440905156

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. శ్రీ అంకన్న మతి (అప్లికెంట్), తండ్రి: లక్ష్మణరావు, డోర్ నెం.61-3/1-8, బాలాజీ నగర్, కృష్ణలంక, విజయవాడ-520013.
2. శ్రీమతి అశ్విని మతి (కో-అప్లికెంట్), భర్త: శ్రీ అంకన్న మతి, డోర్ నెం.61-3/1-8, బాలాజీ నగర్, కృష్ణలంక, విజయవాడ-520013.

డియర్ సర్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, సిద్ధార్థనగర్ బ్రాంచ్ నుండి శ్రీ అంకన్న మతి మరియు శ్రీమతి అశ్విని మతి పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ప్రస్తుత తేదీ నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
Housing Loan 33657740000778	06-02-2016 తేదీన రూ.22,00,000/-	30-08-2023 తేదీన రూ.22,67,216.75/-	9.40%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని 29-08-2023 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.22,67,216.75/- (అక్షరాల ఇరవై రెండు లక్షల అరవై ఏడు వేల రెండు వందల పదహారు రూపాయలు మరియు డెబ్బై ఐదు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

ఐటమ్ నెం-1: కృష్ణా జిల్లా, విజయవాడ, కృష్ణలంక, బాలాజీనగర్ వద్ద మరియు పటమట ఆర్‌యస్ నెం. 37/1బి, 38/1ఎ మరియు వి.జి.టి. ప్రొసీడింగ్స్ నెం.సి-3/6878/82, తేది.04-04-1983, అసెస్‌మెంట్ నెం.232595, డోర్ నెం.61-7/13-20 నందు 369.27 చ॥గ॥ లేదా 308.75 చ॥మీ॥ ల విస్తీర్ణముగల ఖాళీస్థలము ప్లాట్ నెం.1 మరియు 2 మరియు అందలి స్ట్రక్చర్‌కు సంబంధించిన యావదాస్తి ఈ దిగువ హద్దులలో: తూర్పు: నల్లజర్ల కనకదుర్గ, కురుమద్దాలి వెంకట ఫణికిరణ్ మరియు ఇతరులు; దక్షిణం: సానికొమ్ము ఆదిలక్ష్మి ఆస్తి; పడమర: మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు; ఉత్తరం: డొంక రోడ్డు.
ఐటమ్ నెం-2: పటమట, ఆర్‌యస్ నెం. 37/1బి, 38/1ఎ నందు ఫామ్ అయిన ఐటమ్ నెం.1 నందు 369.27 చ॥గ॥ లేదా 308.75 చ॥మీ॥ ల విస్తీర్ణముగల ఖాళీస్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 22.0 చ॥గ॥ లేదా 18.394 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము, బిల్డర్‌చే ఆర్.ఎఫ్. నెం.54/2008, జి2, బి.ఎ. నెం.02719/2007, తేది: 15-02-2008 ప్రొసీడింగ్స్ ప్రకారము గ్రౌండ్+3 అంతస్తులకు అనుమతి పొంది నిర్మించిన వైష్ణవి రెసిడెన్సీ భవనము నందు గ్రౌండ్ ఫ్లోర్‌లో 575-0 చ॥అ॥ ప్లింత్ ఏరియా + 150.0 చ॥అ॥ ఉమ్మడి ఏరియా + 25.0 చ॥అ॥ స్కూటర్ పార్కింగ్ ఏరియా గల ఫ్లాట్ నెం. జిఎఫ్ఎ కు సంబంధించిన యావదాస్తి ఈ దిగువ హద్దులలో: తూర్పు: శూన్యాకాశము; దక్షిణం: శూన్యాకాశము; పడమర: లిఫ్ట్ మరియు మెట్లు; ఉత్తరం: ఉమ్మడి ఏరియా మరియు పార్కింగ్ ఏరియా.

తేది: 30-08-2023, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

equitas Equitas Small Finance Bank
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)
కార్పొరేట్ ఆఫీస్: నెం. 769, స్పెన్సర్స్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-II, అన్న సలై, టియన్-600002. 044-42995000, 044-42995050

స్థిరాస్తి అమ్మకం కొరకు విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సర్ఫేసీ యాక్ట్, 2002 ఆర్/డబ్ల్యూ రూల్ 8(6) క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ వేలం విక్రయ నోటీసు
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన క్రింద వివరించిన స్థిరాస్తిని ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజలకు దీని ద్వారా నోటీసు ఇవ్వడమైనది. దిగువ రుణగ్రహీతల నుండి ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు రావల్సిన క్రింద వివరించిన బకాయి మొత్తం రికవరీ కొరకు "ఎక్కడ ఉందో అలాగే", "పరిస్థితి ఏమిటి" ప్రాతిపదికన 26.09.2023న విక్రయించబడుతుంది.

రుణగ్రహీతలు/ హామీదారుల పేరు మరియు చిరునామా మొత్తం బకాయి+ వడ్డీ	స్థిరాస్తి వివరణ
1. అల్లూరి శ్రీనివాసరాజు, తండ్రి. అల్లూరి సుబ్బరాజు, 2. శ్రీమతి. అల్లూరి పరమేశ్వరి, భర్త. అల్లూరి శ్రీనివాసరాజు, ఇరువురి నివాసం : డో.నం.14-4-1, ఎండుగుపాలెం నాదెండ్ల మండలం, గవర్నమెంట్ ఎలిమెంటరీ స్కూల్ వద్ద, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522549 లోన్ ఎకౌంట్ నం.: SEGNTUR0322510 క్లయిమ్ మొత్తం రూ.11,24,791/- 30.03.2022 నాటికి తదుపరి వడ్డీతో 31.03.2022 నుండి నెలవారీ రెంట్, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైనవి. (ఆసాధారణ మొత్తం రూ.15,71,810/- 02.09.2023 నాటికి)	నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఎస్ఆర్ఓ, నాదెండ్ల మండలం, ఎండుగపాలెం గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న మూల్యాంకనం నం.6, రెసిడెన్షియల్ ఇంటి బేరింగ్ డో.నం.1-6, డో.నం.880లో కొలిచే 250 చ.గ.లు. లేదా 209 చ.మీ.లు. క్రింది విధంగా ఉన్న సరిహద్దులు : ఉత్తరం : తమ్మినేని వీరాస్వామి దొప్పలపాడి ఎస్యు ఆస్తులు, దక్షిణం: కాకర్లపూడి వెంకట రామరాజు ఆస్తి 100 అ.లు., తూర్పు: కాకర్లపుడి బంగారురాజు ఆస్తి 25-00 అ.లు., పడమర: పంచాయతీ బజార్ 20-00 అ.లు., కొలతలు : నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా మరియు చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉన్న కొలతలు 250 చ.గ.లు. లేదా 209 చ.మీ.లు. తో కలిపి అన్నీ భవనములు మరియు నిర్మాణాలు అందులో ఫిక్చర్స్, ఫిట్టింగ్స్ మరియు అన్నీ ప్లాంట్ మరియు యంత్రాలు భూమికి జోడించబడి ఉంటాయి లేదా భూమికి జోడించబడిన దేనికైనా వర్తమానం మరియు భవిష్యత్తు రెండూ శాశ్వతంగా కట్టుబడి ఉంటాయి. రిజర్వు ధర : రూ.12,75,000/- ఇఎమ్‌డి : రూ.1,27,500/- ఆనంద ప్రసాద్-9940009476 సాయికాంత్-7569656556

వేలం తేది : 26.09.2023
ఇ వేలం అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు/నిబంధనల కొరకు, దయచేసి అందించిన లింక్ www .equitasbank.com & https://sarfaesi.auctiontiger .net ను చూడండి.

తేది: 05.09.2023
ప్రదేశం : చెన్నై
అధీకృత అధికారి
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

సంపాదకీయం

కోతలు..

కోతలూ, భారాలు సామాన్య వినియోగదారులకూ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకూ.... లాభాలు, ఆస్తులు కార్పొరేట్ విద్యుత్ ఉత్పత్తిదారులకూ... అన్నట్టుగా రాష్ట్రంలో విద్యుత్‌రంగం పరిస్థితి తయారైంది. రుణాలు కావాలంటే విద్యుత్‌రంగ సంస్కరణలు అమలు చేయాలంటూ అప్పట్లో ప్రపంచబ్యాంకు చెబితే టిడిపి ప్రభుత్వం అమలు చేసినట్టే ఇప్పుడు కేంద్రం చెబుతున్న షరతులన్నీ వైసిపి సర్కారు తు.చ. తప్పక అమలు చేస్తోంది. ప్రభుత్వాలు మారినా విద్యుత్ సంస్కరణలు, ప్రజలపై వాటి దుష్ప్రభావాలు మాత్రం మరింత పెరుగుతూనే ఉన్నాయి. రాష్ట్ర విభజన సమయంలో విద్యుత్ మిగులులో ఉన్న రాష్ట్రం ఇప్పుడు రోజువారీ డిమాండ్‌కు తగినట్టు సరఫరా చేయలేని దుస్థితి ఎందుకొచ్చింది? ప్రైవేటు మార్కెట్‌పై ఆధారపడాల్సిన అగత్యం ఎందుకేర్పడింది? పరిశ్రమలకు పవర్ హాలీడే ప్రకటిస్తామని, విద్యుత్ కోతలు విధిస్తామని.. తూచ్.. అధిక ధరకు కొనైనా సరఫరా చేస్తామని ఒకేరోజు రెండు ప్రకటనలు ఎందుకొచ్చాయి? ఇటువంటి పరిస్థితి ఏర్పడడానికి బాధ్యులెవరు? ఇవీ నేడు సామాన్యులు వేస్తున్న ప్రశ్నలు. వీటికి సమాధానాలు వెతికితే రాష్ట్ర ప్రభుత్వరంగ జెన్‌కో ఉత్పత్తిని తగ్గించడం, ప్రైవేటు సోలార్, విండ్ పవర్‌పై ఆధారపడడం ఒక ముఖ్య కారణమని తేలుతోంది. నెల్లూరులోని దామోదరం సంజీవయ్య థర్మల్ ప్లాంట్ మూడవ యూనిట్‌ను వినియోగం లోకి తేవడంలేదు. అసలు ఆ ప్లాంటు మొత్తాన్నే అదానీకి అప్పగించడానికి యత్నించగా ఉద్యోగులు, కార్మికులు, ప్రజాందోళనల నేపథ్యంలో సర్కారు వెనక్కు తగ్గింది. రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు నిల్వలే కరువయ్యాయి. ఆర్‌టిపిపిలో కనీసం 81 వేల టన్నుల బొగ్గు అవసరం కాగా, 31,500 టన్నుల బొగ్గే అందుబాట్లో ఉంది. సరైన ప్రణాళికా లేమి, బొగ్గు కేటాయింపులపై కేంద్రాన్ని ఒత్తిడి చేయడంలో మీనమేషాలు లెక్కించడం మరో కారణంగా కనిపిస్తోంది. నాడు, నేడు విద్యుత్ సంస్కరణల అమలువల్ల ప్రైవేటు విద్యుత్ సరఫరా సంస్థలు భారీగా లబ్ధి పొందుతుండగా, ప్రజలు, చిన్న పరిశ్రమలు విపరీతమైన భారాల బారినపడుతున్నారు.

విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని హామీలు గుప్పించిన వైసిపి... ట్రూ అప్, ఇంధన సర్దుబాటు ఛార్జీలు, విద్యుత్ సుంకం పేరుతో.... ఎడాపెడా ఛార్జీల మోత మోగిస్తోంది. నేరుగా ఛార్జీలు పెంచకుండా వివిధ రూపాల్లో ఛార్జీలు పెంచడం వల్ల వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. గత నాలుగేళ్లలోనే యూనిట్‌పై వివిధ పేర్లతో రూ.2.89 పెరిగింది. రాష్ట్రంలో ఒక మోస్తరు పరిశ్రమపై ప్రతి నెలా రూ.4.18 లక్షల భారం పడింది. వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు యూనిట్ 6 పైసలుగా ఉన్న విద్యుత్ సుంకం 2022 మే నుంచి యూనిట్‌కు ఏకంగా రూపాయికి పెరిగింది. 2022 ఆగస్టు నుంచి ట్రూ అప్ పేరుతో యూనిట్‌కు 22 పైసలు, 2021-22లో వినియోగించిన విద్యుత్‌కు ఇంధన సర్దుబాటు ఛార్జీ (ఎఫ్‌పిపిసిఎ)ల కింద 2023 ఏప్రిల్ నుంచి యూనిట్‌కు 63 పైసల అదనపు భారం వేసింది. 2023-24లో ఎఫ్‌పిపిసిఎం కింద యూనిట్‌కు రూ.1.10 చొప్పున వసూలు చేయడానికి అనుమతించాలని డిస్కమ్‌లు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఇఆర్‌సి)కి ప్రతిపాదించాయి. ఆ మొత్తంలో 40 పైసలు ఇప్పటికే వసూలు చేస్తున్నాయి. మిగిలిన 70 పైసలు ఏడాది చివరిలో ట్రూ అప్ కింద వసూలు చేసే అవకాశముంది. ట్రూఅప్, ఎఫ్‌పిపిసిఎల పేరుతో ప్రభుత్వం వేసిన భారాలతో ఉత్పత్తి వ్యయంపై సుమారు 26 శాతం ప్రభావం పడిందని పారిశ్రామిక రంగ విశ్లేషకులంటున్నారు. ప్రభుత్వ అదనపు భారాలతో ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలు చాలావరకూ మూతపడ్డాయి. గతంలో కోళ్ల ఫారాలకు యూనిట్‌కు రూ.3.85 చొప్పున ఛార్జీలు వసూలు చేస్తే ప్రస్తుతం రూ.6.70 చొప్పున వసూలు చేస్తున్నారు. దీంతో.. ఈ రంగం కూడా సంక్షోభంలో పడుతోంది.

ప్రస్తుత సంక్షోభాన్ని అధిగమించడానికి ప్రభుత్వం, డిస్కాములు సమర్ధవంతమైన చర్యలు చేపట్టాలి. జెన్‌కో ఉత్పత్తిని పెంచడం, అవసరమైనంత బొగ్గును అందించడం ప్రధానం. ఇప్పటికైనా సర్కారు ప్రైవేటు చూపులు మాని ప్రభుత్వరంగాన్ని బలోపేతం చేయాలి.

మహనీయుల మాట



చేపట్టిన పనిని మధ్యలో వదిలేయడమే మనలోని గొప్ప బలహీనత. మరోసారి ప్రయత్నించడమే విజయానికి కచ్చితమైన మార్గం.

- థామస్ ఎ ఎడిసన్,
ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త

Thomas A Edison

పెన్షన్ ఉద్యోగి హక్కు - పాలకుల భిక్ష కాదు

విశ్లేషణ

నక్కా వెంకటేశ్వర్లు

'పెన్షన్ ఉద్యోగి హక్కు, యజమాని దయాదాక్షిణ్యాల మీద ఇచ్చే భిక్ష కాదు. ఉద్యోగి సమర్ధవంతంగా పని చేసిన సర్వీస్‌కు రావలసిన ప్రతిఫలం పెన్షన్. వృద్ధాప్య దశలో నిస్సహాయంగా వదిలేయకుండా ఇచ్చే హామీ. ఒక సామాజిక భద్రతా చర్య' అని 1982లో డి.ఎస్.నకారా వర్సెస్ ది యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో అప్పటి చీఫ్ జస్టిస్ వై.వి. చంద్రచూడ్ ఇచ్చిన తీర్పు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఈ దేశంలో పర్మనెంట్ ఉద్యోగాల్లో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ విరమణ తర్వాత పెన్షన్ ఇవ్వటం ప్రభుత్వం బాధ్యత. దీనిలో ఎలాంటి మినహాయింపులు లేవు. ఆర్థిక కారణాలను సాకుగా చూపి, నిధుల లేమి అని చెప్పి పెన్షన్ నిరాకరించటం సుప్రీంకోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకం. ఒంట్లో శక్తి ఉన్నప్పుడు పనిచేయించుకుని వృద్ధాప్యం వచ్చిన తర్వాత తల్లిదండ్రులు భారమని, తన ఆర్థిక పరిస్థితి సరిగా లేదని వారిని ఇంటి నుంచి బయటికి గెంటేయటం న్యాయబద్ధమైనదా? బ్యాంకు నుంచి అప్పులు తీసుకుంటున్న వారు సరిగా చెల్లించలేకపోతే పారుబకాయిల పేరుతో ప్రతి సంవత్సరం కొన్ని లక్షల కోట్లు రాయితీలు ప్రభుత్వాలు ఇస్తున్నాయి. కాని ఆర్థిక పరిస్థితి బాగాలేదన్న విషయం పెన్షన్ ఇచ్చేటప్పుడు గుర్తురావడం సరికాదు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పెన్షన్ ఉద్యోగుల హక్కు. దీనిపై ఎలాంటి చర్చ ఉండకూడదనేది ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల దృఢమైన అభిప్రాయం.

పెన్షన్ సంస్కరణలు ఎందుకు?

దేశంలో నూతన ఆర్థిక విధానాలు అమల్లోకి వచ్చిన తర్వాత అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ పెన్షన్‌పై "వర్కింగ్ పేపర్ ఆన్ పెన్షన్ రిపోర్ట్ ఇన్ ఇండియా" అనే డాక్యుమెంట్‌ని 2001లో తయారు చేసింది. దీనికనుగుణంగా 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం బి.కె.భట్టాచార్య కమిటీని నియమించింది. 2003 అక్టోబర్‌లో నూతన పెన్షన్ పథకం నివేదిక ఇచ్చింది. దీని ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ ద్వారా తాత్కాలిక పి.ఎఫ్ ఆర్.డి.ఎ ను ప్రకటించింది. 2003 డిసెంబర్ 22న అప్పటి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో విధాన ప్రకటన చేసింది. 2004 జనవరి ఒకటి నుంచి న్యూ పెన్షన్ స్కీమ్ (కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్-సిపిఎస్) అమలు లోకి వచ్చింది. మన రాష్ట్రంలో సెప్టెంబర్ 2004 నుండి అమలులోకి వచ్చింది. పెన్షన్ ఫండులో కొన్ని లక్షల కోట్ల రూపాయల మదుపుని ప్రపంచ బ్యాంకు ద్రవ్యనిధి సంస్థ గమనించింది. ప్రభుత్వం ప్రజలకు, ఉద్యోగులకు ఇచ్చే సౌకర్యాలలో కోత విధించి, ప్రతి దానిని ప్రజలు కొనుగోలు చేయాలని, ఉచితంగా ఏదీ ఇవ్వకూడదనే సూత్రం అమలులో భాగంగానే ఈ పెన్షన్ సంస్కరణలు అమలులోకి వచ్చాయి. సంక్షేమ రాజ్యం స్థానంలో క్రయవిక్రయాల సరుకు పద్ధతులు ముందుకొచ్చిన తర్వాత ప్రతిదీ భారంగానే మారుతుంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇచ్చేటప్పుడు ఆర్థిక పరిస్థితి గుర్తుకు రాకపోవడం. ఆర్థిక సంస్కరణలలో భాగంగా వచ్చిన ఈ పెన్షన్ సంస్కరణలను తిప్పికొట్టాలంటే ఆర్థిక సంస్కరణల మీద కూడా పోరాటం చేయాల్సి ఉంటుంది.

పాత పెన్షన్ హామీ

ఇదేదో కాకతాళీయంగా ఇచ్చిన హామీ కాదు. 2004 నుంచి దేశవ్యాప్తంగా పాత పెన్షన్‌ని పునరుద్ధరించాలని, సిపిఎస్ రద్దు చేయాలని ఎనిమిది జాతీయ సమ్మెలు జరిగాయి. దీంట్లో లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు వివిధ పోరాటాల రూపంలో పాత పెన్షన్ కావాలి, రాజకీయ నాయకులకు పెన్షన్-మాకేమో టెన్షన్, కార్పొరేట్లకు లాభం చేసే సి.పి.ఎస్ వద్దు, ఒకటే పెన్షన్-ఒకటే సర్వీస్ అనే నినాదాలతో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్రలు, బైక్ యాత్రలు, చలో విజయవాడ కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించారు. 2008 ఫిబ్రవరి 28న జరిగిన సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నందుకు ఉపాధ్యాయులకు, ప్రత్యేకించి యుటిఎఫ్ నాయకులకు 2 సంవత్సరాల ఇంక్రిమెంట్ రాలేదు. 2019 ఎన్నికలకు ముందు ఇదొక రాజకీయ ఎజెండాగా ముందుకు వచ్చింది. ఇలా రాజకీయ ఎజెండాగా మార్చడంలో రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమం క్రియాశీలక పాత్ర పోషించింది. అనివార్యంగా ఆ రోజు అధికార పార్టీ కానీ, ప్రతిపక్ష పార్టీలు గాని పాత పెన్షన్ లేదా మెరుగైన పెన్షన్ ఏదోఒకటి ఇస్తామని చెప్పాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. 2019 ఎన్నికలకు ముందు అధికారంలో ఉన్న పార్టీ టక్కర్ కమిషన్‌ను నియమించి కొంత చర్చ కూడా జరపాల్సిన పరిస్థితి ఈ ఉద్యమం వల్లే ఏర్పడింది.

సి.పి.ఎస్ - జి.పి.ఎస్ - ఓ.పి.ఎస్ ఏది మెరుగు?

సిపిఎస్ లో ఉద్యోగి 10 శాతం కంట్రిబ్యూషన్, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం కంట్రిబ్యూషన్, రిటైర్‌మెంట్ తర్వాత ఎంత పెన్షన్ వస్తుందో గ్యారెంటీ లేదు. షేర్ మార్కెట్ల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి పెన్షన్ ఉంటుంది. ఉద్యోగి మరణిస్తే మాత్రమే ఫ్యామిలీకి పెన్షన్ వస్తుంది.

జి.పి.ఎస్ లో 10 శాతం ఉద్యోగి కంట్రిబ్యూషన్, ప్రభుత్వం కంట్రిబ్యూషన్ ఎంత ఇస్తుందో స్పష్టత లేదు. డి.ఆర్ చెల్లిస్తారు. కమ్యుటేషన్, గ్రాట్యుటి, హెల్త్ కార్డుల ప్రస్తావన లేదు. 10 శాతం కంట్రిబ్యూషన్‌లో ఏమైనా సొమ్ముని కొంత డ్రా చేస్తే 50 శాతం పెన్షన్ వస్తుందన్నారుగాని దానిమీద స్పష్టత లేదు.

ఓ.పి.ఎస్ లో ఉద్యోగి ఎలాంటి కంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన పనిలేదు. ఉద్యోగ విరమణ నాటికి ఉన్న బేసిక్ పేలో 50 శాతం గ్యారెంటీ పెన్షన్, కమ్యుటేషన్, గ్రాట్యుటి, పి.ఎఫ్., హెల్త్ కార్డ్స్, ఉద్యోగికి పెన్షన్, చనిపోతే ఫ్యామిలీకి పెన్షన్ గ్యారెంటీ. 70 సంవత్సరాల వయసు దాటిన తర్వాత అదనపు పెన్షన్ మంజూరు చేస్తారు. పి.ఎఫ్.లో దాచుకొనే అమౌంట్ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో ఉంటుంది. 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 10 శాతం ఉద్యోగి చెల్లించే అమౌంట్ మన రాష్ట్ర ఖజానా లోకి రాదు. షేర్ మార్కెట్ మాయాజాలం లోకి వెళ్లిపోతుంది. సిపిఎస్, జిపిఎస్ ఏదైనా ఉద్యోగులకు ప్రభుత్వానికి లాభం లేదని, పాత పెన్షన్ విధానమే ఉద్యోగులకు ప్రభుత్వానికి లాభమని తెలుస్తుంది.

ప్రశ్నలు ఎన్నో...

2013 సెప్టెంబర్ 4 నుండి అమలులోకి వచ్చిన పి.ఎఫ్ ఆర్.డి.ఏ చట్టంలో మార్పులు చేయకుండా సిపిఎస్ నుంచి జిపిఎస్ లోకి రావచ్చా? ప్రస్తుతం ప్రభుత్వం చేస్తున్న చట్టానికి భవిష్యత్తులో చట్టబద్ధత ఉంటుందా? ఇప్పటికే ఎన్.ఎస్.డి.ఎల్.లో కుదవ పెట్టిన రూ.7000 కోట్ల పైచిలుకు అమౌంట్ పరిస్థితి ఏమిటి? 2004కి ముందు నియామక ప్రక్రియ పూర్తయి 2004 తర్వాత ఉద్యోగం పొందిన వారికి పాత పెన్షన్ అమలు చేస్తారా? 2019లో ప్రభుత్వాలు 14 శాతం పెంచాలని చెప్పిన ఉత్తర్వులు అమలు కావా? ఉద్యోగులకు, ప్రభుత్వానికి లాభం చేకూర్చే పాత పెన్షన్ మీద చర్చ ఎందుకు జరపటంలేదు? సామాజిక బాధ్యతగా ఇచ్చే పెన్షన్‌ని ఆర్థిక పరిస్థితితో ముడిపెట్టడం తగునా? వంటి అనేక ప్రశ్నలకు జవాబులేవి!

ఎవరి పరిధి?

సిపిఎస్ ను ఎవరు రద్దు చేయాలి? రాష్ట్రమా, కేంద్రమా? కేంద్రాన్ని ఒక్క మాట అనకుండా రాష్ట్రం మీదే పోరాటం చేయాలని చెప్పేవారు ...రాష్ట్రం చేతిలో ఏమీ లేదు కేంద్రమే చేయాలని, కేంద్రం మీదే పోరాడాలని చెప్పేవారు వున్నారు. ఈ సిపిఎస్ విధానాన్ని పి.ఎఫ్.ఆర్.డి.ఏ చట్టానికి అనుగుణంగా తీసుకొచ్చారు. రెండోది పి.ఎఫ్.ఆర్.డి.ఏ చట్టం చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాయి. రాజకీయాల కోసం ఒక పక్షంతో మరో పక్షం ఘర్షణ పడినట్లు అన్పించినా ఉద్యోగుల హక్కులను హరించే సందర్భంలో ఈ పార్టీలన్నీ ఒకటిగానే వ్యవహరిస్తాయని అర్థమవుతుంది. వామపక్ష పార్టీలు మాత్రం పి.ఎఫ్.ఆర్.డి.ఏ చట్టానికి వ్యతిరేకంగా ఓటు వేసి ఉద్యోగుల పక్షాన నిలిచాయి. కనుక పి.ఎఫ్.ఆర్.డి.ఏ చట్టం రద్దు కాకుండా సి.పి.ఎస్. రద్దు కాదు. ఇప్పుడు కేంద్రమా, రాష్ట్రమా అని ఘర్షణపడి అసలు సిపిఎస్ రద్దు పోరాటాన్ని బలహీనపరుచుకొనే దానికంటే...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల విషయంలో...ఒకే పద్ధతిని అవలంభిస్తున్నాయనేది అర్థంచేసుకోవాలి. ఏ రాష్ట్రమైనా సిపిఎస్‌ని రద్దు చేసి ఓపిఎస్ లోకి వెళితే ఇప్పటికే ఎన్.ఎస్.డి.ఎల్ లో దాచుకున్న సొమ్ము ఒక్క రూపాయి కూడా తిరిగి చెల్లించమని స్వయానా కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించిన విషయాన్ని మనం మర్చిపోకూడదు. మన పోరాటం పి.ఎఫ్ ఆర్.డి.ఏ చట్టాన్ని రద్దు చేయించుకునే వైపు వుండాలి. మన అడుగులు పాత పెన్షన్‌ని పునరుద్ధరించుకునే వైపు ఉండాలి.

> **కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల విషయంలో...ఒకే పద్ధతిని అవలంభిస్తున్నాయనేది అర్థంచేసుకోవాలి. ఏ రాష్ట్రమైనా సిపిఎస్‌ని రద్దు చేసి ఓపిఎస్ లోకి వెళితే ఇప్పటికే ఎన్.ఎస్.డి.ఎల్ లో దాచుకున్న సొమ్ము ఒక్క రూపాయి కూడా తిరిగి చెల్లించమని స్వయానా కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించిన విషయాన్ని మనం మర్చిపోకూడదు. మన పోరాటం పి.ఎఫ్ ఆర్.డి.ఏ చట్టాన్ని రద్దు చేయించుకునే వైపు వుండాలి. మన అడుగులు పాత పెన్షన్‌ని పునరుద్ధరించుకునే వైపు ఉండాలి.**

పోరాటాల ఫలితమే

పాత పెన్షన్ కావాలి.. సిపిఎస్ వద్దు.. అని పెద్ద ఎత్తున ఇతర రాష్ట్రాల కంటే, ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన పోరాటాలు దేశానికి దిక్సూచిగా మారాయి. మిగిలిన రాష్ట్రాల్లో కూడా సిపిఎస్ రద్దు కోసం పోరాటాలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలోనే పంజాబ్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, అస్సాం, ఒరిస్సా లాంటి రాష్ట్రాలు సిపిఎస్ రద్దు కోసం ముందుకు వచ్చాయి. మరికొన్ని రాష్ట్రాలు సిపిఎస్ రద్దు చేస్తామని చెప్తున్నాయి. వీటన్నిటి ఫలితంగా ఈరోజు సిపిఎస్ రద్దయి పాత పెన్షన్ అనివార్యంగా పునరుద్ధరణ చేయాల్సిన పరిస్థితులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే పాత పెన్షన్ వైపు ఉద్యోగులను వెళ్లనీయకుండా మెరుగైన విధానం అని, గ్యారెంటీ విధానమని జిపిఎస్‌ని ముందుకు తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం పెన్షన్ గ్యారెంటీ అంటే...కేంద్ర ప్రభుత్వం 40 శాతం పెన్షన్ ఇస్తామని చెబుతున్నది. పోరాటాల ఫలితంగానే అసలు 20 శాతం మించి రాని పెన్షన్ నుండి 50 శాతం ఇస్తామని ముందుకు వస్తున్నారు. గతంకంటే మెరుగైనది కదా...దీనిని తీసుకుని తర్వాత మరొక డిమాండ్ పెట్టొచ్చుకదా అని సన్నాయి నొక్కులు నొక్కే వాళ్లు కూడా వున్నారు. అందుకని పాత పెన్షన్ తప్ప మరే పెన్షన్ వద్దనే నినాదాన్ని చేపట్టి మన పోరాటాన్ని ముందుకు తీసుకుపోవాలి.

పోరాటమే మార్గం

రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో, ఆ మాటకొస్తే ఏ రంగం యొక్క ఉద్యమ చరిత్ర చూసినా పోరాటం ద్వారా సాధించుకున్న హక్కులు దీర్ఘ కాలం నిలబడతాయి. సంఘాల అంతిమ లక్ష్యం పాత పెన్షన్ విధానం సాధించేదిగా ఉండాలి. పోరాటం పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఉండాలి. సంఘాలు పరస్పరం శత్రువులుగా చూసుకునే వైఖరిని విడనాడాలి. మా సమస్య మేమే పరిష్కరించుకుంటామనే మాటలతో ఉపయోగం లేదు. చరిత్రలో ఎవరూ ఎవరి సమస్యలు వారే పరిష్కరించుకోలేదు. అందరూ కలిస్తేనే ఏ సమస్య అయినా పరిష్కారమైందనే స్పృహ ఉండాలి. దిగువ స్థాయి నుంచి ఉద్యోగులు కదలాలి. పాత పెన్షన్ సాధనకు ఐక్య ఉద్యమాలను రూపొందించుకోవాలి.

/ వ్యాసకర్త యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు /

'ఒక దేశం ఒక ఎన్నిక' వెనుక....

వ్యాఖ్య

గుమ్మడిదల రంగారావు

> **జమిలి ఎన్నికలను బలంగా ప్రతిపాదిస్తున్నవారు కమిటీలో వుంటే అది నిపుణుల కమిటీ ఎలా అవుతుంది? స్వేచ్ఛగా చర్చ ఎలా సాధ్యమవుతుంది? బహుశా అందుకేనేమో కాంగ్రెస్ సభ్యుడు తప్పుకున్నాడు కమిటీ నుంచి. ఇప్పుడు మిగిలిన అందరూ బిజెపి అనుకూలురే. సందట్లో సడేమియా అన్నట్లు ఈ ప్రత్యేక సమావేశాల్లోనే ఉమ్మడి పౌరస్మృతి బిల్లును కూడ ప్రవేశపెట్టవచ్చు. ఎన్నికలు ఒక్కటే ప్రజలకున్న ఆయుధం. దాన్ని వాడి ప్రజలు గెలుస్తారా లేక ప్రజలు ఓడి సంఘ్ పరివార్ గెలుస్తుందా అనేది కాలమే చెప్పాలి. ఏమో ఎవరు చూశారు? కర్ణాటకలో ప్రజలు గెలవలేదా?**

ఒక దేశం ఒక ఎన్నిక, అదే జమిలి ఎన్నికల నినాదం... కొన్నాళ్ళు తెర మరుగై మళ్లీ హఠాత్తుగా తెర మీదకి రావటం తెలిసిందే. ఈ నేపథ్యంలో అనేక మార్పులు చకచకా జరిగిపోతున్న తీరు చూసి జనం విస్తుపోతున్నారు. హఠాత్తుగా పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ఏర్పాటు, జమిలి ఎన్నికల అంశాన్ని పరిశీలించటానికి కమిటీ వేస్తామని చెప్పటం, వెనువెంటనే రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో అమిత్ షా తో కలిపి ఎనిమిది మంది సభ్యులతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ ఆదేశాల జారీ శరవేగంగా జరిగాయి. పార్లమెంటును సమావేశపరుస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ పరిణామాలు జెట్ స్పీడుతో సాగి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

ఈ ఆదేశాల్లో ముఖ్యమైన అంశం ఈ కమిటీ తన పనిని వెనువెంటనే ప్రారంభించి వీలైనంత త్వరగా నివేదికను సమర్పించాలి. 'వీలైనంత త్వరగా' అనేది అతి ముఖ్యమైన మాట. ఎందుకంటే ఈ కమిటీకి కేవలం 15 రోజుల వ్యవధి మాత్రమే నిర్దేశించారు పైకి చెప్పకపోయినా. సెప్టెంబర్ 3 నుంచి 17 వరకు వున్న వ్యవధి కేవలం 15 రోజులు మాత్రమే. ఈలోగానే కమిటీ ఆసక్తి వున్న వర్గాల అభిప్రాయాలు వినాలి, వాదనలు పరిగణించాలి, సాధ్యాసాధ్యాలు పరిశీలించాలి, నివేదిక తయారు చెయ్యాలి. ఎందుకింత హడావుడి? వాస్తవానికి నివేదిక ఇప్పటికే తయారైవున్నా ఆశ్చర్యపోనవసరం లేదు. ఈ ఎనిమిది మందిలో రాజ్యాంగం మీద అవగాహన వున్నది కేవలం ఇద్దరికే. వారు హరీష్ సాల్వే, సుభాష్ కశ్యప్. కాంగ్రెస్ నుంచి అధిర్ రంజన్ చౌదరి, కాంగ్రెస్ రిబెల్ నేత గులాంనబి ఆజాద్ మరియు అమిత్ షాతో కలిపి ముగ్గురు రాజకీయ నేతలు. న్యాయ శాఖామంత్రి ప్రత్యేక ఆహ్వానితుడు. ఒక్క అధిర్ రంజన్ చౌదరి తప్ప మిగిలిన అందరూ బిజెపికి మద్దతుదారులే. దీన్నిబట్టి ఇదో తూతూ మంత్రం అంటూ అధీర్ రంజన్ ఈ కమిటీ నుంచి తప్పుకున్నారు. ప్రభుత్వం ఒక స్థిరమైన నిర్ణయానికి వచ్చింది. ఆ నిర్ణయానికి సంబంధిత వర్గాలతో సంప్రదింపులనీ, నిపుణుల కమిటీ నివేదిక అనీ రంగులు అద్దటం అవసరం. ఈ రంగులతోనే మోడీ ఆలోచనకు ఆమోద ముద్ర వేయించుకోవాలని బిజెపి నేతల ఉద్దేశం. రేపు ఉత్తరోత్తరా వచ్చే న్యాయపరమైన చిక్కులకు ఈ కమిటీ నివేదిక ఒక సాకుగా ఉపయోగపడుతుంది. చేసేది తప్పయినా పద్ధతి ప్రకారం చెయ్యటం మన రాజకీయాల్లో 'మంచి' సంప్రదాయం. అందుకే ఈ కమిటీ ఒక తంతు అనిపిస్తోంది. ఇంత తీవ్రమైన విషయాన్ని హడావుడిగా, అదీ ఎన్నికలు ఏడాదిలోపు వుండగా, పరిశీలించాల్సిన అవసరమేంటి? కేవలం 15 రోజుల్లో ఎలా పరిశీలించగలరు ఎంత గొప్ప నిపుణులైనా? ప్రభుత్వానికి 'తగిన' నివేదిక ఇస్తారనటంలో సందేహం లేదు. అనంతరం సభ్యులకు తగినరీతిలో తాయిలాలు అందుతాయి!

సుభాష్ కశ్యప్ లాంటి వారు ఇంత తక్కువ సమయంలో ఎలా పరిశీలించాలని ప్రశ్నించాలి. కానీ ఏమీ అనరు. అందుకే ఈ కమిటీ ఒక తంతు అనిపిస్తుంది. మరోవైపు అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యలు మరింత గందరగోళం సృష్టిస్తున్నాయి. లోక్‌సభకు, అసెంబ్లీలకు ముందస్తు ఎన్నికలుండవు అంటున్నారు. అలాంటప్పుడు ఇంత హడావుడిగా ఈ కోవింద్ కమిటీ ఎందుకు? పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశపరచటం ఎందుకు? ప్రజల దృష్టిని మరల్చి, ఉమ్మడి పౌర స్మృతి, భారతీయ శిక్షా స్మృతిని చర్చ లేకుండా పార్లమెంటు ఆమోదం పొందటానికా? ప్రభుత్వ ఆలోచన ఏమిటో ప్రజలకు చెప్పాలికదా! మరీ ముఖ్యంగా ప్రభుత్వ ఆలోచన రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చేదిగా వున్నప్పుడు.

అనేక క్లిష్టమైన విషయాలు ఇమిడి వున్నాయి జమిలి ఎన్నిక అనే అంశంలో. చట్టసభలకు ఐదేళ్ల కాలపరిమితి అనేది మార్చాలి. ముందస్తుగా లోక్ సభనుగానీ శాసనసభనుగానీ రద్దు చేసే వీలుండదు. లోక్‌సభలోగానీ, అసెంబ్లీలోగానీ అవిశ్వాస తీర్మానం అనే అంశానికి అర్థం మారిపోతుంది. అవిశ్వాస తీర్మానం నెగ్గి, ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యలేకపోతే అప్పుడు కేంద్రంలో పరిస్థితి ఏంటి? రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన పెట్టవచ్చు. కానీ మన రాజ్యాంగంలో కేంద్రంలో రాష్ట్రపతి పాలనకు అవకాశం లేదు కదా. అధికారంలో వున్న పార్టీ చట్టసభ విశ్వాసం కోల్పోతే ప్రజల తీర్పు కోరటం ఇప్పుడున్న మార్గం. ఆ మార్గం బందవుతుంది. ప్రజలు నిస్సహాయులవుతారు. పైగా జమిలి అంటే రాష్ట్రాల హక్కులను హరించటమే కదా! ఈ ఆలోచన సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేదిగా వుంది.

దేశ ప్రజలు ఆలోచించి అవగాహన చేసుకోవటానికి తగినంత సమయం ఇవ్వకుండా త్వరత్వరగా పని కానిచ్చేయటం మోడీ తీరు. నోట్ల రద్దు కానియ్యండి, లాక్‌డౌన్ కానీయండి కేవలం నాలుగే నాలుగు గంటల వ్యవధితో ప్రజల మీద రుద్దిన అత్యంత కఠిన నిర్ణయాలు. ఒకసారి ఒక నిర్ణయాన్ని తీసుకున్నాం అని కరాఖండిగా చెబితే సరే అయ్యిందేదో అయ్యిందనే అభిప్రాయం సహజంగానే కలుగుతుంది. దీన్నే ఫెయిట్ అక్కంప్లి అంటారు సైకాలజీ పరిభాషలో. అయ్యిందేదో అయ్యింది, ఇప్పుడు ఒప్పుకోవడం తప్ప ఇంకేమి చేయలేము అనేది దీని సారాంశం. ఆమోదయోగ్యం కాని నిర్ణయాన్ని ఆమోదింపచేయటానికి బాగా తెలిసిన మానసిక మార్గం ఇది. దీన్ని చాలా సందర్భాల్లో వాడారు మన వ్యవస్థలో. ఉదాహరణకు ఆర్టికల్ 370 రద్దు అనేది ఎటువంటి సంకేతం లేకుండా ఒకే ఒక్క రోజులో పూర్తి అయ్యింది. చర్చ, సమాధానం లేవు.

అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకించటానికి రాజకీయ పార్టీలు బలంగా లేకపోవటం, ప్రధాన మీడియా సంస్థలు ప్రజల పక్షాన నిలబడకపోవటం, న్యాయ వ్యవస్థ నత్తనడక ఇక్కడ పెద్ద సమస్యలు. నియంతత్వ ధోరణి వున్నవారు ఎదుటివారికి ఆలోచించుకునే అవకాశం ఇవ్వరు. ఎంత త్వరగా ఫెయిట్ అక్కంప్లిని మదిలోకి చొప్పిస్తే అంత మంచిదనేది వీరి ఆలోచన. ఆలోచించే వ్యవధి ఇస్తే దానికి వ్యతిరేకంగా స్పందనలు రావటం, ఆందోళనలు మొదలవ్వటం, మీడియాలో రావటం ఇదంతా అనవసరంకాదా! ఆందోళనలను నిలువరించటంకన్నా నివారించటం మేలు కదా అనేది ఇక్కడ ఆంతర్యం.

మన దేశంలో హృదయాంతరాళంలో జీర్ణించుకున్న విశ్వాసాలకు విఘాతం కలిగితే తప్ప ప్రజలు స్వచ్ఛందంగా స్పందించరు. వీధుల్లోకి వచ్చి వీరంగం సృష్టించటం భారతీయుల స్వభావం కాదు. సిద్ధాంతానికి కట్టుబడినవారు, భావజాలంతో ప్రేరేపితమైనవారు తప్ప మెజారిటీ ప్రజలు పోలీసులకు కోర్టులకు దూరంగా ఉండాలనే కోరుకుంటారు. ఆందోళన చేసేవారు, అలజడి సృష్టించేవారు ఎక్కువగా అద్దెకు వచ్చిన మూకలే. అటువంటివారు, గుంపులో గోవిందయ్యలా తప్పించుకోవచ్చు అనుకుంటారు. లేకపోతే వారి యజమానులు వారి బాగోగులు చూసుకుంటారనే నమ్మకంతో వుంటారు. సామాన్యజీవి చట్టాన్ని ఉల్లంఘించి ఆందోళన చేయాలనుకోడు. నోట్ల రద్దు నిర్ణయానికి వ్యతిరేకంగా ఎవరైనా ఆందోళన చేశారా? లాక్‌డౌన్ కూడా అంతేకదా. వందల కిలోమీటర్లు నడుచుకుంటూ ప్రాణాంతకమైన ప్రయాణం కొనసాగించారుగానీ ఎవరైనా నోరు మెదిపారా? 'మన ఖర్మ ఇంతే అనుకోవటమే మనకు చేతనైనది. ఎదిరించి సాధించేదేముంది. లేనిపోని గొడవల్లో ఇరుక్కోవటం తప్పు' అనేది సామాన్యుడి ఆలోచన.



నేడు దేశం అనేక రంగాల్లో ఎన్నో క్లిష్టమైన సమస్యలను ఎదుర్కొంటున్నది. జనాభా పెరుగుదల, నిత్యావసరాల ధరల పెరుగుదల, ఉపాధి లేమి, నిరుద్యోగ సమస్య, కోర్టుల్లో పెండింగు కేసులు, రైతులు ఎదుర్కొనే సమస్యలు, విదేశీ విధానంలో సమస్యలు... వీటిని వదిలి మరుగునపడ్డ జమిలి ఎన్నికల అంశాన్ని తెరమీదకు తేవడం ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికేమో అనే సందేహమూ కలుగుతుంది.

జమిలి ఎన్నికల కోసం వేసిన కమిటీ పాలక వర్గాలకు సానుకూల నివేదిక ఇస్తుంది. హోంమంత్రి సభ్యుడుగా వుండటమే ఇందుకు నిదర్శనం. దీన్ని బలంగా ప్రతిపాదిస్తున్నవారు కమిటీలో వుంటే అది నిపుణుల కమిటీ ఎలా అవుతుంది? స్వేచ్ఛగా చర్చ ఎలా సాధ్యమవుతుంది? బహుశా అందుకేనేమో కాంగ్రెస్ సభ్యుడు తప్పుకున్నాడు కమిటీ నుంచి. ఇప్పుడు మిగిలిన అందరూ బిజెపి అనుకూలురే. సందట్లో సడేమియా అన్నట్లు ఈ ప్రత్యేక సమావేశాల్లోనే ఉమ్మడి పౌరస్మృతి బిల్లును కూడ ప్రవేశపెట్టవచ్చు. ఎన్నికలు ఒక్కటే ప్రజలకున్న ఆయుధం. దాన్ని వాడి ప్రజలు గెలుస్తారా లేక ప్రజలు ఓడి సంఘ్ పరివార్ గెలుస్తుందా అనేది కాలమే చెప్పాలి. ఏమో ఎవరు చూశారు? కర్ణాటకలో ప్రజలు గెలవలేదా? మంచి జరుగుతుందని ఆశిద్దాం. మనిషి ఆశాజీవి కదా.

(వ్యాసకర్త లోక్ సభ సచివాలయంలో మాజీ డైరెక్టర్)

కవిత్వం

చినుకు కోసం....

చందమామ అందుకున్న ఆనంద
క్షణాలు కళ్లెదుటే సాక్షాత్కరిస్తుంటే
కోడినిద్రలో కునుకు తీసినా
వేకువజామున నిద్ర మత్తు
పారిపోయింది
పిండివెన్నెల్లో మెరిసిపోయిన
చంద్రన్న తన దారేదో
తాను చూసుకున్నాడు
వేకువ పిట్టేదో గబాలున తొంగి చూసి
కిసుక్కున నవ్వి చిటుక్కున
మాయమైపోయింది
క్రమశిక్షణగల సైనికులు చీమల్లా
అన్నదాత అడుగులు తడబడకుండా
చేనువైపుకు పడుతున్నాయి
గట్టు మీద గుబురు చెట్టు మీద
తీతువు పిట్టొకటి కచ్చేరి చేస్తోంది
ఆకుపచ్చ కోకతో కళకళలాడవలసిన
చేను
ఎండిన మొనలతో ఉసూరు
మంటోంది
వర్షరుతువులో నైరుతి పవనాలు
ముఖాలు చాటేశాయి
ఒక్క మేఘం ఛాయా అగుపడటం
లేదు
నేతలకు జాలి ఎప్పుడు కర్షకుడిపై
కలగదు
వాన చినుకా నీవైనా కనికరం
చూపవా
నలుగురికి అన్నం పెట్టే చేతులు చాపి
అర్థిస్తున్నాయి
వానలు కురవాలి పంటలు పండాలి
రైతు మోములో ఆనంద వీచికలు
చూడాలి.

- గాదిరాజు రంగరాజు,
సెల్ : 8790122275

జూన్ నుంచే 'జమిలి' కసరత్తు

- కోవింద్‌తో అప్పట్లోనే అమిత్ షా, పికె మిశ్రా భేటీ
- కేంద్ర పెద్దల దిశానిర్దేశంతో రామ్‌నాథ్ సంప్రదింపులు

ఈ ఏడాది జూన్ 2న రామ్‌నాథ్ కోవింద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అమిత్‌షా, పికె మిశ్రా (ఈ చిత్రాన్ని కోవింద్ అదే రోజు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు)

ముంబయి : జూన్ 2...కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం జరిగిన నాలుగు రోజులకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నివాసానికి ఇద్దరు వ్యక్తులు వచ్చారు. వారిలో ఒకరు కేంద్ర హోం మంత్రి అమిత్ షా కాగా మరొకరు ప్రధాని నరేంద్ర మోడీ ప్రిన్సిపల్ కార్యదర్శి డాపి.కె.మిశ్రా.

ప్రస్తుతం బాగా చర్చ జరుగుతున్న అంశమైన 'ఒక దేశం, ఒక ఎన్నిక' విధానానికి కోవింద్ ఆధ్వర్యంలో కసరత్తు ప్రారంభించేందుకు ఈ సమావేశం నిర్దేశించినట్లు ఈ పరిణామం గురించి తెలిసిన వర్గాలు పేర్కొన్నాయి. కర్ణాటక ఎన్నికల్లో బిజెపి పరాజయం పాలైన వెంటనే ఈ కసరత్తు ప్రారంభమైంది. నిజానికి కర్ణాటక ఎన్నికల ఫలితాలు పార్టీని బాగా దెబ్బతీశాయి. 2024 లోకసభ ఎన్నికల్లో ప్రతి సీటు గురించి ఆందోళన పెరిగేలా చేశాయి. దాంతో ఒకేసారి ఎన్నికల నిర్వహణ అనే అంశం తెరపైకి వచ్చింది.

అయితే కోవింద్‌ను ఎందుకు ఎంచుకున్నారు?

మాజీ రాష్ట్రపతి అయిన రామ్‌నాథ్ కోవింద్ పెద్దగా ప్రజా సంబంధాలు కలిగిన వ్యక్తి కాదు, కానీ జటిలమైన చట్టసంబంధమైన అంశాలను నిర్వహించగల సామర్థ్యం వుంది. మోడీకి ఆయన అంటే గురి, విశ్వాసం వుంది. "2024 ఎన్నికలకు ముందుగా ప్రతిపక్షాలు సంఘటితం కావడాన్ని దెబ్బ తీయడానికి గానూ ఒకేసారి ఎన్నికల నిర్వహించేందుకు భూమికను సిద్ధం చేయాల్సిందిగా మోడీ విశ్వసనీయుడైన ఈ పార్టీ కార్యకర్తను కోరారు." అని సంబంధిత వర్గాలు తెలిపాయి.

"ఒక దేశం, ఒక ఎన్నిక" కమిటీకి అధినేతగా కోవింద్ పేరును శుక్రవారం లాంఛనంగా ప్రకటించారు. ఆ మరుసటి రోజు కమిటీలోని సభ్యుల పేర్లను ప్రకటించారు. ప్యానెల్ సన్నాహక కార్యకలాపాల కోసం ఆదివారం, కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ అధికారులు కోవింద్‌ను కలిశారు. అయితే, మాజీ రాష్ట్రపతి కోవింద్ ఈ సన్నాహక కార్యకలాపాలను జూన్ 2 నుండే ప్రారంభించినట్లు కనిపిస్తోంది.

సోషల్ మీడియాలో ఆయన టైమ్‌లైన్‌ను ఒక్కసారి చూసినట్లైతే ఇందుకోసం ఆయన అవసరమైన సన్నాహాలను ఎలా చేశారనేది తెలుస్తుంది. గత మూడు మాసాల్లో ఆయన 10 మంది గవర్నర్లతో భేటీ అయ్యారు. రిటైరైన రాష్ట్రపతులకు బిజీగా వుండే షెడ్యూల్ వుండదు. సాధారణంగా వారు తమ చివరి కాలాన్ని ఆస్వాదిస్తూ గడుపుతారు.

లేదా తమ జ్ఞాపకాల దొంతరలను పేరుస్తూ ఒకటి రెండు పుస్తకాలు రచిస్తారు. కానీ, దీనికి విరుద్ధంగా కోవింద్ రాజ్‌భవన్‌ల పర్యటనలు ప్రయాణించడం ఆరంభించారు. గవర్నర్లను, పార్టీ నేతలను కలుసుకోవడం వారితో చర్చించడం మొదలుపెట్టారు.

జూన్ 9 నుండి ఆగస్టు 29 మధ్య కాలంలో, కోవింద్ కనీసం 10మంది గవర్నర్లు లేదా అడ్మినిస్ట్రేటర్లతో సమావేశమయ్యారు. వారిలో కొంతమందితో ఒకటి కన్నా ఎక్కువసార్లే భేటీ అయ్యారు. దీనికి తోడు, సీనియర్ పార్టీ నేతలను, ఆర్‌ఎస్‌ఎస్ అధినేతను కూడా కలిసి చర్చలు జరిపారు. ప్యానెల్ నియామకాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడానికి ఒకేసారి ఎన్నికల నిర్వహణకు తన ప్రతిపాదనలను పటిష్టం చేసే పనిని కమిటీ ఇప్పటికే ప్రారంభించింది. సెప్టెంబరు 18 నుండి 22 వరకు ఐదు రోజుల పాటు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ కమిటీ నివేదికను ప్రవేశపెట్టనున్నారు.

2025 దరిదాపుల్లో పదవీ కాలాలు ముగుస్తున్న అసెంబ్లీల (మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ వంటివి)ను రద్దు చేయాలన్నది ఈ ముసాయిదా వెనుక గల ఆలోచనగా వుంది. మరోపక్క ఇటీవలే ఎన్నికలు జరుపుకున్న కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల అసెంబ్లీ పదవీకాలం ఒక ఏడాది పొడిగించబడుతుంది. తద్వారా వచ్చే సైకిల్‌లో అంటే 2029లో అక్కడ ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారు.

కోవింద్ 'జమిలి' పర్యటనలు, భేటీలు

జూన్ 9 : పంజాబ్ గవర్నర్ బన్వరిలాల్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయతో పంజాబ్‌లో భేటీ
జూన్ 10 : మురళీ మనోహర్ జోషితో భేటీ
జూన్ 23 : యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్‌లను లక్నోలో కలిసిన కోవింద్
జూన్ 26 : కోవింద్‌తో కేంద్ర మంత్రి భూపేందర్ భేటీ
జులై 7 : దాద్రా నాగర్ హవేలీ అడ్మినిస్ట్రేటర్ ప్రఫుల్ కె.పటేల్‌ను కలిసిన కోవింద్
జులై 16 : కోవింద్‌తో యుపి నేత కేశవ్ ప్రసాద్ మౌర్య భేటీ
జులై 17 : ఒడిశా గవర్నర్ గణేషి లాల్, బీహార్ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్, పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ సివి ఆనంద బోస్‌లతో రామ్‌నాథ్ సమావేశం
జులై 19 : భారత ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్‌తో కోవింద్ సమావేశమయ్యారు.
జులై 23 : లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మర్యాదపూర్వకంగా రామ్‌నాథ్ కోవింద్‌ను కలిశారు.
ఆగస్టు 1 : అమిత్ షా, కోవింద్ సమావేశం
ఆగస్టు 5 : కోల్‌కతాలో ఆనంద బోస్‌తో భేటీ
ఆగస్టు 10 : కోవింద్‌తో ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మీత్ సింగ్ సమావేశమయ్యారు.
ఆగస్టు 11 : కోవింద్‌తో గుజరాత్ గవర్నర్ దేవ్‌రత్ మర్యాదపూర్వక భేటీ
ఆగస్టు 19 : కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ భేటీ
ఆగస్టు 25 : ఆనందిబెన్ పటేల్‌తో మరోసారి కోవింద్ భేటీ
ఆగస్టు 29 : ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో కోవింద్ సమావేశం.

రూ. పది దువ్వెన చాలు : ఉదయనిధి

చెన్నై: ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక సన్యాసి తనపై చేసిన బెదిరింపులను తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ తిప్పికొట్టారు. 'నా తల కోసం రూ. 10 కోట్లు అవసరం లేదు. నా తల దువ్వుకోవడానికి పది రూపాయల దువ్వెన సరిపోతుంది. నాకోసం అంత మొత్తం వెచ్చించాల్సిన అవసరం లేదు. అయినా ఇలాంటి బెదిరింపులు మాకు కొత్తేమి కాదు. ఎవరి బెదిరింపులకు భయపడను. తమిళనాడు ప్రజల కోసం తన జీవితాన్ని పణంగా పెట్టిన వ్యక్తి (కరుణానిధి) మనవడిని నేను 'అంటూ స్వామీజీ వ్యాఖ్యలను తిప్పికొట్టారు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన ఉదయనిధి తలపై రూ.10 కోట్ల రివార్డును ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక సన్యాసి ప్రకటించి, ఆ పని ఎవరూ చేయడానికి ముందుకు రాకపోతే తానే చేస్తానంటూ బెదిరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే.

జి-20 సదస్సు జయప్రదానికి కృషి

- చైనా వెల్లడి

బీజింగ్ : ఈ ఏడాది జి-20 సదస్సును నిర్వహించడంలో భారత్‌కు మద్దతిస్తున్నామని చైనా మంగళవారం పేర్కొంది. ఈ వారంలో న్యూఢిల్లీలో జరగనున్న ఈ అంతర్జాతీయ సదస్సు జయప్రదం కావడానికి గానూ అన్ని పక్షాలతో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా వున్నామని తెలిపింది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు బదులుగా ప్రధాని లీ కియాంగ్ జి-20 సదస్సుకు హాజరవుతారని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ సోమవారం ప్రకటించిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. జి-20 గ్రూపు కార్యకలాపాలకు చైనా ఎల్లప్పుడూ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, చురుకుగా పాల్గొంటుందని విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు. అంతర్జాతీయ ఆర్థిక సహకారానికి జి-20 ప్రధాన వేదిక అని ఆమె వ్యాఖ్యానించారు.

సరిహద్దు వివాదాన్ని ప్రస్తావించకుండా, ఇరు దేశాల మధ్య సంబంధాలు మొత్తమ్మీద సుస్థిరంగా వున్నాయని ఆమె పేర్కొన్నారు. వివిధ స్థాయిల్లో ఇరు పక్షాలు చర్చలు జరుపుతున్నాయన్నారు. చైనా-భారత్ మధ్య సంబంధాలు మెరుగవుతూ వుండడం ఇరు దేశాల ఉమ్మడి ప్రయోజనాలకు ఎంతో ముఖ్యమని అన్నారు. ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరిచి, ముందుకు తీసుకెళ్ళడానికి భారత్‌తో కలిసి పనిచేస్తామని చెప్పారు. సెప్టెంబరు 5-8 తేదీల్లో జకార్తాలో జరుగుతున్న ఆసియాన్ సదస్సుకు హాజరైన చైనా ప్రధాని అక్కడ నుండి నేరుగా న్యూఢిల్లీకి వస్తారు.

సెంథిల్ మంత్రిత్వం ముఖ్యమంత్రి ఇష్టమే

- మద్రాస్ హైకోర్టు

చెన్నై : తమిళనాడు రాష్ట్ర క్యాబినేట్‌లో వి సెంథిల్ బాలాజీని మంత్రిగా కొనసాగించడంపై నిర్ణయం తీసుకునే విజ్ఞతను ముఖ్యమంతి ఎంకె స్టాలిన్‌కే మద్రాస్ హైకోర్టు వదిలివేసింది. ఎలాంటి మంత్రి పదవి లేకుండా మంత్రివర్గంలో సెంథిల్ బాలాజీని కొనసాగించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటీషన్లను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ విజయ్‌కుమార్ గంగాపూర్వాలా, జస్టిస్ పిడి ఆదికేశవులతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారించింది.

ఇండియా కాదు... భారత్

(మొదటిపేజీ తరువాయి)

కూటమి ఇండియా (ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్)గా ఏర్పడినప్పటి నుండి ఆ పేరుపై బీజేపీ రాద్ధాంతం చేస్తూనే ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ ఓ అడుగు ముందుకు వేసి ఇండియన్ ముజాహిదీన్, ఈస్ట్ ఇండియా కంపెనీ కూడా తమ పేర్లలో ఇండియాను చేర్చాయంటూ అక్కసు వెళ్లగక్కారు.

ప్రతిపక్షాల విమర్శ

కాగా తనకు కూడా రాష్ట్రపతి భవన్ నుండి ఆహ్వానం అందిందని, అందులో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు బదులు ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ఉన్నదని కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1ని ఆయన ప్రస్తావిస్తూ రాష్ట్రాల సమాఖ్య దాడికి గురయిందని వ్యాఖ్యానించారు. అమ్‌ఆద్మీ, కాంగ్రెస్, ఆర్జేడి, డిఎంకె, తృణమూల్ కాంగ్రెస్ తదితర పార్టీలకు చెందిన ఎంపీలు మోడీ ప్రభుత్వ చర్యను తీవ్రంగా విమర్శించారు. ప్రతిపక్ష ఇండియా కూటమిని చూసి మోడీ ప్రభుత్వం బెంబేలెత్తుతోందని అన్నారు. తాము ప్రతిపక్ష కూటమికి ఇండియా పేరు పెడితే ప్రభుత్వం దేశం పేరునే భారత్‌గా మార్చాలని చూస్తోందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాల ఐక్యతా బలాన్ని బిజెపీ గుర్తించిందని, అందుకే ఇండియా అనే పేరు వింటేనే భయపడుతోందని దెప్పిపొడిచారు. ఎన్నికల్లో బిజెపిని 'ఇండియా' ఇంటికి సాగనంపుతుందని చెప్పారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్పందిస్తూ, 'రేపు మేము మా కూటమి పేరును భారత్‌గా మార్చుకుంటే వాళ్లు కూడా భారత్ పేరును మారుస్తారా?' అని ప్రశ్నించారు. ఇండియాను చూసి బిజెపి భయపడుతోందని, ఆ పార్టీ చిల్లర రాజకీయాలకు ఇదొక నిదర్శనమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. 'ఇండియా రాష్ట్రాల సమాఖ్య అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 1 చెబుతోంది.అని అన్నారు. జుడేగా భారత్...జీతేగా ఇండియా' అని ఆయన ట్వీట్ చేశారు. కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గగోయ్ మాట్లాడుతూ, ఇండియా పేరును మార్చేస్తే, దేశానికే వన్నె తెచ్చిన ఇస్రో, ప్రతిష్టాకరమైన ఐఐటి, ఐఐఎం, ఐపిఎస్, వంటి వాటి పేర్లను కూడా తుడిచేస్తారా అని ప్రశ్నించారు. బిజెపి ఇటువంటి చౌకబారు రాజకీయాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

ప్రతిపక్ష కూటమికి ఇండియా అని పేరు పెట్టి కేవలం కొన్ని వారాలే అయిందని, బిజెపి ఇప్పుడు ఇండియా రిపబ్లిక్ పేరును భారత్ రిపబ్లిక్‌గా మార్చేయాలని చూస్తోందని ఆర్జేడి ఎంపీ మనోజ్ ఝూ విమర్శించారు. తమ నుండి ఇండియాను కానీ, భారత్‌ను కానీ మోడీ లాగేసుకోలేరని అన్నారు.

సుప్రీంకోర్టు ఏం చెప్పింది?

దేశం పేరును భారత్‌గా మార్చాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు 2016లో తీవ్రంగా స్పందించింది. ఆ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఇలాంటి వాటిని విచారించబోమని స్పష్టం చేసింది. 'ఈ దేశాన్ని ఎలా పిలవాలనుకుంటే అలా పిలవనివ్వండి. ఇండియా అని పిలవాలని అనుకుంటే అలాగే పిలవండి' అని వ్యాఖ్యానించింది. 2020లో ఇలాంటి పిటిషనే విచారణకు వచ్చినప్పుడు దానిని కూడా అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.

ఏం చేయాలి?

దేశం పేరును మార్చాలంటే రాజ్యాంగంలోని అధికరణ 1ని సవరించాలి. ఇందుకోసం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలి. దీనిని సభ ఆమోదించాలి. ఆర్టికల్ 1ని ప్రత్యేకంగా సవరించాలంటే సభకు హాజరైన సభ్యుల్లో మూడింట రెండు వంతుల మంది అంగీకరించాల్సి ఉంటుంది.

హైదరాబాద్‌లో కుండపోత

(మొదటిపేజీ తరువాయి)

పొక్లెయిన్ల సాయంతో బయటకు తరలించారు.

పిడుగుపాటుకు ముగ్గురు మృతి చెందారు. వారిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన చిలువేరు సరిత (30), నేర్పాటి మమత (32) వ్యవసాయ కార్మికులు ఉన్నారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మిరప మొక్కలు నాటేందుకు వెళ్లిన వీరు మధ్యాహ్నం సమయంలో భారీ వర్షం కురవడంతో సమీపంలోని చెట్టు కింద తలదాచుకున్నారు. ఆ చెట్టుపై పిడుగుపడడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. కాటారం మండలం దామెరకుంటలో పొలంలో పని చేస్తుండగా పిడుగుపడి రైతు రాజేశ్వరరావు (46) మృతి చెందారు.

విద్యుత్ ఛార్జీలు పెంచబోం

(మొదటిపేజీ తరువాయి)

వచ్చాక మద్యాన్ని నియంత్రించకపోగా తాగుబోతులను తాకట్టుపెట్టి రూ.14 వేల కోట్లు అప్పు తీసుకొచ్చారని దుయ్యబట్టారు. గతంలో ఉచితంగా ఇసుక దొరికేదన్నారు. ఇప్పుడు 40 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుకను అమ్ముకొని రూ.40 వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఏటా జాబ్ కేలండరు విడుదల చేస్తామని ఇచ్చిన హామీని జగన్ అమలు చేయలేదన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టులు ఎక్కడివక్కడ ఆగిపోయాయన్నారు. అనంతపురం జిల్లాలోనే 32 ప్రాజెక్టు రద్దు చేశారని గుర్తు చేశారు. పోలవరాన్ని, రాష్ట్ర రాజధాని అమరాతిని నాశనం చేశారని విమర్శించారు. మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1,500 ఇస్తామని, ఉచిత బస్సు రవాణా సౌకర్యం ఇస్తామని హామీ ఇచ్చారు. బడికెళ్లే పిల్లలకు కుటుంబంలో ఒక్కరికే రూ.13 వేలు ఇస్తున్నారని, తాము అధికారంలోకి వస్తే ప్రతి విద్యార్థికీ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

FORM – 17
(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.1122 of 2018 in OA No.180 of 2018
Canara Bank, Madhunagar Branch,
Moghalarajupuram, Vijayawada, Krishna Dist
Kersus
Smt. Dasari Suseela Devi

To:
(CD-1): **Smt. Dasari Suseela Devi, W/o Lava Kumar,** D.No. 48-18-5/3B, Opp. Indian Bank, Nagarjuna Nagar, Vijayawada.

Whereas in execution of Recovery Certificate dated 13.05.2022 in O.A. No.180/2018 for **Rs.88,96,047/-** with future interest @ 11.70% p.a. with monthly rests from 16.01.2018 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors / Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES
SCHEDULE PROPERTY THAT WAS MORTGAGED WITH APPLICANT BY DEFENDANT: 1st Item: Vacant site situated in R.S.No.786, near Door No 10-342, Yerrabalem Village, Navuluru Sivaru, Mangalagiri Sub-Registrar's Office, Mangalagiri Mandal, Guntur Dist, Plot No.3, an extent of 344.60 Sq. Yards or 288.130 sq mts bounded by: East : Plot No.6, West: Plot No.2, North: Property belongs to others, South: Property belongs to Soda Gas Factory, Again East Property belongs to others, Again North: 30 links wide Bazaar. **2nd Item:** Vacant site situated in R.S.No.786, near Door No.10-342, Yerrabalem Village, Navuluru Sivaru, Mangalagiri Sub-Registrar's Office, Mangalagiri Mandal, Guntur Dist, in an extent of 435.60 Sq. Yards or 364.218 sq. mts bounded by: East: Plot No.5, West: Plot No.1, North: Joint Road, South: 30 links wide Road.

Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 23rd August, 2023
(B.N.S.V.S.K.BANGARRAJU) Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

FORM No. I.T.C.P 17
(See Rule 52 & 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No. 625 of 2018 in OA No. 487 of 2017
Canara Bank, Chandramouli Nagar Branch, Guntur, Guntur District
Versus
M/s Vijaya Naga Cotton Traders & others

To:
(CD-1) **M/s Vijaya Naga Cotton Traders,** Rep. by its proprietor Sri. Yenuganti Ramakrishna, S/o. Y Subbarao, D No. 248, 10th Lane, D S Nagar, Gangamma Estate, Eturukuru Road, Guntur.
(CD-2) **Sri. Yenuganti Ramakrishna, S/o Y Subbarao,** D No. 24-17-127, Indira Nagar, Guntur City, Presently R/o 10th Lane, D S Nagar, Eturukuru Road, Guntur.
(CD-3) **Sri. Yenuganti Subba Rao, S/o Y Nagaiah,** 10th Lane, DS Nagar, Eturukuru Road, Guntur.

Whereas in execution of Recovery Certificate dated 10.09.2018 in O.A. No. 487/2017 issued by the Hon'ble Presiding, Debts Recovery Tribunal, Visakhapatnam for an amount of **Rs. 6,78,91,556/- (Rupees six crore seventy eight lakhs ninety one thousand five hundred and fifty six only)** along with pendantellite and future interest @ 11.70% p.a. with monthly rests from 20.06.2017 till date of payment /realization and costs of Rs. 1,85,000/- due against you, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors / Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SCHEDULE OF PROPERTIES
SCHEDULE-A: Land to an extent of 200 Sq.yds, under Patta No. 1053, Block No. 9, together with D No. 45 and R S No. 45/1, situated at Ramachandrapuram Agraharam Within the Municipal Corporation of Guntur, Guntur Sub-Division, Guntur District, bounded by East : Boundary of Land of Gude Veeraiah, South : Plot No. 142 boundary, West: 30'wide road boundary, North: Today sold Plot No. 144 boundary.
SCHEDULE-B: Land to an extent of 5230 Sq.yds, covered by Pudur Village and Gram Panchayat at S No. 595, 596 of Swagruha Sai Lakshmi Venture, in plot No. 54 to 60 (an extent of 2133 Sq.yds) in Plot No. 66 (to an extent of 400 Sq.yds) in Plot No. 82 to 86 (to an extent of 2000 Sq.yds) and in Plot No. 98 (to an extent of 697Sq.yds) all situated to Pudur village, Medchal Sub-division, Ranga Reddy District, SRO Medchal, Ranga Reddy District, bounded by: Boundary of Plot No 54 to 60: East : Boundary of Plot No. 61, South : Boundary of 40 feet wide road, West : 40 feet wide road boundary, North: Boundaries of Plot No. 63,64,65,66,67 & 69. Boundary of Plot No. 66: East: Boundary of Plot No. 65, South: Boundary of Plot No. 57, West: Boundary of Plot No. 67, North:Boundary of 60 feet wide road. Boundary of Plot No. 82 to 86: East : Boundary of 40 feet wide road, South: Boundary of 60 feet wide road: West: Boundary of Plot No. 87, North: Boundary of Plot No. 93,94,95,96 & 97. Boundary of Plot No. 98: East : Vacant land of others, South : Boundary of 40 feet wide road, West : Boundary of 40 feet wide road, North: Vacant land of others.
SCHEDULE- C: Land to an extent of 5230 Sq.yds, covered by Pudur Village and Gram Panchayat at S No. 595, 596 of Swagruha Sai Lakshmi Venture, in plot No. 6 to 12 (an extent of 6205 Sq.yds) in Plot No. 6, 7 (to an extent of 5405 Sq.yds) all situated to Pudur village, Medchal Sub-division, Ranga Reddy District, SRO Medchal, Ranga Reddy District, bounded by: East : Boundary of 40 feet wide road, South : Vacant land of others, West: Boundary of 40 feet wide road, North: Boundaries of site sold by the Vendors to others.
SCHEDULE- D: Land to an extent of 365 Sq.yds, under Patta No. 1053, Block No. 9, together with D No. 45 and R S No. 45/1, situated at Ramachandrapuram Agraharam, within the Municipal Corporation of Guntur, Guntur Sub-Division, Guntur District, bounded by: East : Boundary of Land of Gude Veeraiah, South : Today sold Plot No. 143 boundary, West : Boundary of 30 feet wide road, North: Boundary of 50 feet.
SCHEDULE- E: Land to an extent of 200 Sq.yds, under Patta No. 1053, Block No. 9, together with D No. 45 and R S No. 45/1, situated at Ramachandrapuram Agraharam, within the Municipal Corporation of Guntur, Guntur Sub-Division, Guntur District, bounded by: East: Boundary of 30 feet wide road, South : Boundary of 30 feet wide road , West: Boundary of Plot No. 23, North: Site left by the Vendors in this number.

Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 17th August, 2023.
(Avasarala Anil) Recovery Officer-I
Debts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

FORM – 17
(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.200 of 2019 in OA No.493 of 2017
Canara Bank, Chandramouli Nagar Branch, Guntur District
Versus
M/s. Ambika Dall Mill & others

To:
(CD 1) **M/s. Ambika Dall Mill,** Rep. by its Prop. Sri P.M.S.V.Subba Rao, Div. No. 124/1, Plot No. 27, 28, Industrial Estate, D.No. 32-3-10, Municipal Extension Area, Tenali, Guntur.
(CD 2) **Sri P.M.S.V. Subba Rao, S/o P. Panakala Rao,** D.No. 8-11-108/B, 7/1 - Nehrunagar, Guntur.
(CD 3) **Sri P.E.V.S. Yeswanth Kumar, S/o P.M.S.V. Subba Rao,** D.No. 8-11-108/B, 7/1 - Nehrunagar, Guntur.
(CD 4) **Smt. P. Sudha Rani, W/o P.M.S.V.Subba Rao,** D.No. 8-11-108/B, 7/1 - Nehrunagar, Guntur.

Whereas in execution of Recovery Certificate dated 28.12.2019 in O.A.No.493/2017 for Rs.5,79,78,898/- minus Rs.18,22,000/- on 19.03.2018 by way of sell Sch.B Property in an auction (Part Satisfaction memo filed on 10.08.2018) with future interest @ 10.75% p.a. with monthly rests from 20.06.2017 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors / Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES
SCHEDULE-A : All that part and parcel of the property consisting of Factory site, factory building with godowns to an extent of Site measuring Acs. 2.65 cents covered by D.No.231, under Asstt.No. 347, Chinthapallipadu Road, Kurnithala Village, Vatticherukuru Mandal, SRO Prathipadu, Guntur District, Andhra Pradesh, with the following boundaries: East: U. Venkateswara Rao's land, West: Road leads to Chinthapallipadu village, South: Site belongs to Raghavendra Spin Cotton, North: U. Srikanth's land .

Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 02nd August, 2023
(B.N.S.V.S.K.BANGARRAJU) Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

FORM – 17
(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.388 of 2018 in OA No.876 of 2017
Canara Bank, Madhunagar, Vijayawada
Versus
M/s. Sri Srinivasa Collections Rep. by its Prop. L Durga Harika and Others

To:
(CD-1) **M/s. Sri Srinivasa Collections** Rep. by its Proprietor L Durga Harika, Shop-12, VSR Apartments, Opp Sidhartha Public School, Moggalrajapuram, Vijayawada-10.
(CD-2) **Mrs. Lingala Durga Harika, W/o L Kiran Kumar,** Door No.4-62/3, Kothapeta, Kesarapalli, Gannavaram, Krishna District.
(CD-3) **Sri Kammula Veera Raghavalu, S/o Padmanabha Rao,** D.No.9-11-2/2, Sanamvari Street, Tadepalligudem, West Godavari District.
(CD-4) **Kammula Ganga Bhavani, S/o K.Veera Raghavulu,** D.No.9-11-2/2, Sanamvari Street, Tadepalligudem, West Godavari District.
(CD-5) **Sri Tammineedi Sri Venkata Ramana Prasad,** S/ɔ Ramakrishna, D.No.13/277, Plot No.402, Sashirekha Towers, Club Road, Patimeeda, Gudivada Town, Krishna District.

Whereas in execution of Recovery Certificate dated 29.08.2018 in O.A.No.876/2017 for **Rs.1,91,18,860.67 Ps.** with future interest @ 14.20%.p.a. with monthly rests from 28.09.2017 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors / Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES
SCHEDULE-A: Site measuring to an extent of 112 sq.yds., out of total extent of Acs.4.13 cents, covered by S.No.578/1A, Kanchakarla Village and Grampanchayat, Kanchakarla SRO, Krishna District with the following boundaries:- East : 33 feet Road, West: Others land, South Plot No.247, North: Plot No.249.
SCHEDULE-B: Site measuring to an extent of 200 sq.yds., out of total extent of Acs.6.19 cents, covered by S.No.578/2, Kanchakarla Village and Grampanchayat, Kanchakarla SRO, Krishna District with the following boundaries: East: Plot No.31, 32, West: 33 feet Road, South: Plot No.285, North Plot No.288.
SCHEDULE-C: Vacant site measuring an extent of 387.20 sq.yds. in R.S. No.319/1, Edhara Village, Agriepalli Mandal, Krishna District, SRO Krishna District with the following boundaries:- East: Property of Sri Bathula Yesupadam, West: Nuzivid – Edhara Main Road, South: Passage, North: Property of D.Kotesu, Dudla Radha and Dudla Souri.
SCHEDULE-D: RCC Madras Terraced and ACC roofed building bearing Door No.9-11/2/2 constructed in an extent of 790 sq.yards out of which southern side extent of 395 sq.yards of Savitru Peta, Tadepalligudem, West Godavari District, with the following boundaries:- East: Road, West: Road, South: Property of Badiga Appala Ranga Rao, North: Property of Leela Mohana Krishna.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 02nd August, 2023)
(B.N.S.V.S.K.BANGARRAJU) Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆంధ్రా Andhra | कार्पोरेशन Corporation
రామవరప్పాడు శాఖ,
విజయవాడ-520002.
ఫోన్: 0866-2452069.

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 54 / 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామవరప్పాడు శాఖ.** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **తేది. 15-05-2023** న డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన బకాయి **రూ.14,94,654.98 పై (అక్షరాల పద్నాలుగు లక్షల తొంభై నాలుగు వేల ఆరు వందల యాభై నాలుగు రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ చెల్లించవలసినదిగా ఋణగ్రహీత మరియు హామీదారులను కోరియున్నారు. **1) మెస్సర్స్ యస్.కె సివిల్ కన్‌స్ట్రక్షన్స్,** ప్రొ॥ యస్.కె అబ్దుల్ రహ్మాన్, **2) శ్రీమతి షేక్ మస్తాన్‌బి,** భర్త: షేక్ నబి, డి.నెం.67-9-20, దరిశిపేట, పూజిత అపార్ట్‌మెంట్స్ ప్రక్కన, పటమట, విజయవాడ, యన్.టి.ఆర్ జిల్లా-520010. సదరు మొత్తాన్ని చెల్లించుటలో ఋణగ్రహీతల మరియు తనఖాదారు విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8 తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని దిగువ సంతకందారు **తేది. 04-09-2023** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన యెడల అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** వారికి బకాయి మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలకు బద్ధులై ఉంటారని ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు
యన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, పటమట, దరిశిపేట-2, పార్క్ రోడ్డు, కె.వి సబ్ స్టేషన్, పాత మున్సిపల్ వార్డు నెం.32/3, ప్రస్తుత మున్సిపల్ వార్డు నెం.27ఏ, పాత అసెస్మెంట్ నెం.32787, ప్రస్తుత అసెస్మెంట్ నెం.261438, ఆర్‌యస్.నెం. 79/5, డి.నెం.67-9-20, 33/11 దగ్గర 169.7 చ.గ.లు లేదా 164.46 చ.మీ.ల స్థలంలో ఆర్.సి.సి రూఫ్ క్రింది అంతస్తు & మొదటి అంతస్తు నివాస భవనం ఈ దిగువ హద్దులలో **తూర్పు:** 15 అడుగుల వెడల్పు మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** డ్రైనేజ్ కాలువ, **పడమర:** సింహాద్రి సుబ్బమ్మ గారి భవనం, **ఉత్తరం:** మారేడు మల్లీశ్వరి గారి ఆస్థి.

తేది : 04-09-2023
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
ఆంధ్రా Andhra | कार्पोरेशन Corporation
రామవరప్పాడు శాఖ,
విజయవాడ-520002.
ఫోన్: 0866-2452069.

డిమాండ్ నోటీస్
13(2) ఆఫ్‌సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002

1	ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీ పిసుపాటి వెంకట నాగేంద్ర అంజనీ కుమార్, తండ్రి: పి శ్రీనివాసరావు, 2) శ్రీ పిసుపాటి వి.నాగ రామ అంజిని గౌరీ శంకర్, తండ్రి: పి.శ్రీనివాసరావు, 7/7 ఏ.పి.హెచ్.బి కాలనీ, యన్.యన్ పోలీస్ స్టేషన్, భవానీపురం, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా-520012. & ఫ్లాట్ నెం.3, 1వ అంతస్తు, బ్లాక్-3, మహేశ్వరి టవర్స్, నున్న, విజయవాడ రూరల్.
	ఋణ స్వభావం - హౌసింగ్ లోన్, తేదీ. 18-08-2023 నాటికి బకాయి మొత్తము రూ. 18,01,942.68 పై, డిమాండ్ నోటీసు తేది. 19-08-2023,

స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, నున్న సబ్ రిజిష్టర్, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామ పంచాయతి ఏరియా, నున్న గ్రామం, ఆర్.యస్.నెం.571, మొత్తం 3630 చ.గ.లలో పడమర వైపు గల 1800 చ.గ.లు ఈ దిగువ హద్దులలో **తూర్పు:** మహేశ్వరి టవర్స్ బ్లాక్ నెం.4 కొంత భాగం మరియు ఈ ఆస్తికి వెళ్ళు నడక దారి కొంత వరకు, **దక్షిణం:** మహేశ్వరి టవర్స్ బ్లాక్-1 & బ్లాక్-2 ఆస్థి, **పడమర:** యరకరెడ్డి సీత మహాలక్ష్మి గారి ఆస్థి, **ఉత్తరం:** యరకరెడ్డి శ్రీనివాసరెడ్డి & మల్లారెడ్డి గారి ఆస్థి, పై నాలుగు సరిహద్దులలో 3630 చ.గ.లలో 1800 చ.గ.లు లేదా 1505.034 చ.మీ.లలో 25 చ.గ.లు లేదా 20.90 చ.మీ.ల అవిభాజ్యపు వాటా. షెడ్యూల్-బి: రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.1175/2017, తేది: 17-04-2017 యస్.ఆర్.ఓ నున్న ప్రకారం: యన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ రూరల్, నున్న గ్రామం, అసెస్మెంట్ నెం.4091 లో పై షెడ్యూల్-ఏ లో మహేశ్వరి టవర్స్ పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్, బ్లాక్ నెం.3, 1వ అంతస్తు, ఫ్లాట్ నెం.3 ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ఫ్లాట్ నెం. ఎఫ్-2, **దక్షిణం:** కామన్ కారిడార్, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** కామన్ కారిడార్. పై నాలుగు హద్దుల మధ్య 724 చ.అ.ల ప్లింత్ ఏరియా, 20 చ.అ.ల కామన్ ఏరియా, 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు అన్ని సులభ హక్కులతో.

అమ్మ / అయ్యా.
విషయం: మీరు రామవరప్పాడు శాఖ నుండి అనుభవించిన ఋణ సౌకర్యములను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 13 (2) నోటిసు ప్రకారము - నిరర్ధక ఆస్తిగా వర్గీకరించడమైనది.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా **రామవరప్పాడు** శాఖ వారి నుండి పొందిన ఋణమును బకాయి / వడ్డీ / ఇన్‌స్టాల్‌మెంట్ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున **ది. 01-07-2023** తేదిన నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడింది. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు బకాయి చెల్లించుటలో విఫలమైనారు. మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. కావున మీ ఖాతాను ఎన్.పి.ఏ (నిరర్ధక ఆస్థి) అయ్యింది.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన ఋణం రాబట్టుటకు + చార్జ్ చేయని వడ్డీ + ఇతర ఛార్జీలు + ముగింపు తేది వరకు జేబు ఖర్చులతో సహా ఈ నోటిసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంక్‌కు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది. మీరు పైన ఉదహరించిన బకాయిని 60 రోజులలో లోపల తిరిగి చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు చట్టంలోని అన్ని హక్కులను ఉపయోగించి మరియు అమ్మకము జరిగిన తరువాత పూర్తి బకాయి చెల్లించుటలో విఫలమైన బ్యాంకు వారు కోర్టు ఆఫ్ లా/డెప్ట్ రికవరి ట్రిబ్యూనల్ ద్వారా మిగిలిన బకాయిని చట్టరీత్యా వసూలు చేయబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారము ఈ నోటిసు అందిన నుండి మీరు పైన చెప్పబడిన ఆస్తిని సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు, మరియు లావాదేవిలు జరుపరాదు, సదరు సెక్షన్ నిబంధనల అతిక్రమణ జరిగితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 19-08-2023
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శ్రమ విలువ



గంగులు బాల్యం నుండి దొంగతనాలు చేసి బతికేవాడు. యుక్తవయస్సు వచ్చిన తన కుమారుడ్ని కూడా తనలా దొంగతనాలు చేయమని ఒత్తిడి చేసేవాడు. కుమారుడు మాణిక్యంకు అలా బతకడం ఇష్టం లేదు. కష్టపడి గౌరవంగా బతకాలనుకునేవాడు. ఒకరోజు గంగులు ఊళ్లో ఉన్న మాస్టారు ఇంట్లో ఉన్న గేదెను దొంగతనం చేసి ఇంటికి తీసుకు వచ్చాడు.

'ఈ పని తప్పు నాన్నా.. అది ఎవరిదో వారికి ఇచ్చేసేయ్' అని మాణిక్యం నచ్చచెప్పాడు. అయినా గంగులు వినలేదు. గేదె పోయిందని మాస్టారు ఊరంతా వెతికి వెతికి, చాలా దిగాలుగా స్కూలుకు వచ్చారు. రోజూ చాలా ఉత్సాహంగా పాఠాలు చెప్పే మాస్టారు దిగులుగా ఉండడం గమనించిన మాణిక్యం ఆరా అడిగాడు. 'తన గేదే పోయిందని, అది చాలా పాలు ఇస్తుందని, ఇప్పుడది లేకపోవడంతో పిల్లలు పాలకు చాలా ఇబ్బంది పడతార'ని చెబుతూ మాస్టారు చాలా బాధపడ్డారు. అప్పుడు తన తండ్రి తీసుకువచ్చిన గేదె మాస్టారుదే అని మాణిక్యానికి అర్థమై నిజం చెప్పాడు. వెంటనే మాస్టారు గంగులును పిలిపించి గేదెను ఇమ్మని

గంగులు ఒప్పుకోకపోవడంతో పంచాయతీలో పెట్టాడు. అక్కడ కూడా గంగులు గేదె తనదేనని, మాస్టారు అబద్ధం చెబుతున్నారని చెప్పాడు.

అయితే మాణిక్యం వచ్చి సాక్ష్యం చెప్పడంతో గంగులు దొంగతనం బయటపడింది. 'నీ కొడుకును చూసి బుద్ధి తెచ్చుకో.. నీకంటే చిన్నవాడైనా దొంగతనం మంచిది కాదని నిజం చెప్పాడు. కష్టపడి సంపాదించడం నేర్చుకో' అని ఊరిపెద్దలు గంగులుకు హితవు చెప్పారు. గంగులు చేత దొంగతనాలు మాన్పించాలని ఊరంతా చందాలు వేసుకుని అతనితో ఓ చిల్లర దుకాణం పెట్టించారు. అప్పటి నుండి గంగులు శ్రమ విలువ తెలుసుకుని దొంగతనాలు మానేశాడు.

– షేక్ అబ్దుల్ హకీం జాని, 99494 29827

సరైన గుర్తులు వేయండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని అంకెలు, వాటికెదురుగా సమాధానాలు ఇచ్చాం. మధ్యలో ఉన్న బాక్సుల్లో '+' లేక '-' వేసి సమాధానాలు సరిచూడండి..

2	☐	5	=	7	8	☐	6	=	2
6	☐	3	=	9	3	☐	7	=	10
10	☐	4	=	6	9	☐	5	=	4
4	☐	1	=	5	8	☐	1	=	9
7	☐	3	=	4	5	☐	2	=	3

నేను గీసిన బొమ్మ

కె శాన్వి,
3వ తరగతి, అరవింద హైస్కూలు, కుంచనపల్లి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడి: chinnaarips@gmail.com

ఆర్థికాభివృద్ధికి కీలక కేంద్రంగా ఆసియాన్ !

- ప్రారంభమైన సమావేశాలు

జకార్తా : ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య 43వ సమావేశం, సంబంధిత సదస్సులు మంగళవారం ఇక్కడ ప్రారంభమయ్యాయి. ఆర్థికాభివృద్ధికి కీలక కేంద్రంగా ఆసియాన్ ప్రాంతాన్ని తీర్చిదిద్దడంపై దృష్టి కేంద్రీకరించాలనే లక్ష్యంతో ఈ సమావేశాలు మొదలయ్యాయి. "ఆసియాన్ అంశాలు : అభివృద్ధి కేంద్రం" అన్న అంశం ప్రాతిపదికగా ఈ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఆసియాన్ అధ్యక్ష బాధ్యతలను నిర్వహిస్తున్న ఇండోనేషియా తరపున అధ్యక్షుడు జోకో విడొడొ ప్రారంభ సమావేశంలో ప్రసంగించారు. సమైక్యంగా వుండాల్సిందిగా ఆసియాన్ దేశాలను ఆయన కోరారు. ఏ అధికారానికీ లేదా శక్తికి ప్రాక్సీగా వుండరాదన్నారు. ఈ ఆసియాన్ అనే నౌకను శతృత్వానికి వేదికగా మార్చవద్దు, దానివల్ల పరస్పరం నష్టపోవడం తప్ప మరేమీ వుండదని అన్నారు. సహకారాన్ని పెంపొందించుకునేందుకు, సంపదను సృష్టించేందుకు, ఈ ప్రాంతంలోనే కాకుండా మొత్తంగా ప్రపంచవ్యాప్తంగా శాంతి సుస్థిరతలను నెలకొల్పేందుకు పునాదిని వేయాలని విడొడొ తన ప్రసంగంలో కోరారు. రాబోయే మూడు రోజుల్లో ఆసియాన్ సభ్య దేశాల నేతలు ఆసియాన్ భవితవ్యాన్ని రూపొందించే వివిధ అంశాలపై చర్చిస్తారని భావిస్తున్నారు. సంక్షోభాలు, అత్యవసర సమయాల్లో నిర్ణయాక క్రమం వేగిరపరిచేందుకు చర్యలు తీసుకోవడం, ఈ ప్రాంతంలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొనే రీతిలో ఆసియాన్ సామర్ధ్యాలను పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం వంటివి చర్చనీయాంశాల్లో వున్నాయి. గత దశాబ్ద కాలంలో ఆసియాన్ సగటు వార్షిక అభివృద్ధి 3.98శాతానికి చేరుకుందని ఆసియాన్ డేటా తెలుపుతోంది.

ఎడిటర్స్ గిల్డ్‌పై ఎఫ్‌ఐఆర్ రద్దు చేయండి

- డియుజె డిమాండ్

ఇండియా న్యూస్ నెట్‌వర్క్ – న్యూఢిల్లీ

ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా (ఇజిఐ)కి వ్యతిరేకంగా మణిపూర్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్‌ను ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (డియుజె) తీవ్రంగా ఖండించింది. ఈ ఎఫ్‌ఐఆర్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. మణిపూర్‌లో సుమారు నాలుగు నెలల నుంచి కొనసాగుతున్న హింసాకాండపై ఇజిఐ నిజ నిర్ధారణ బృందం ఇటీవల 24 పేజీలతో కూడిన ఒక నివేదికను వెల్లడించింది. ఈ నివేదికను సవాల్ చేస్తూ ఒక స్థానిక సామాజిక కార్యకర్త చేసిన ఫిర్యాదు మేరకు ఈ ఎఫ్‌ఐఆర్‌ను నమోదు చేశారు. ఈ బృందంలోని సభ్యులు సీమా గుహ, సంజయ్‌కపూర్, భరత్ భూషణ్‌తో పాటు ఇజిఐ అధ్యక్షులు సీమా ముస్తాఫాపై ఎఫ్‌ఐఆర్ నమోదయింది. తటస్థ నిపుణులతో కూడిన ఇజిఐ ఇచ్చిన నివేదిక పక్షపాతమని ఆరోపించడం అసంబద్ధమని డియుజె తన ప్రకటనలో ఖండించింది.

త్రిపురలో రెచ్చిపోయిన బిజెపి గూండాలు

- ఉప ఎన్నికల్లో దౌర్జన్యకాండ
- తీవ్రంగా ఖండించిన సిపిఎం

న్యూఢిల్లీ : త్రిపురలో మంగళవారం జరిగిన రెండు అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికల్లో బిజెపి గూండాలు దౌర్జన్యకాండ సాగించారు. కొంత మంది పోలీసులు, పరిపాలన అధికారులను అడ్డం పెట్టుకుని అసాధారణ భయోత్పానక వాతావరణాన్ని సృష్టించారు. ఆదివారం బాక్సానగర్, ధన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు నిర్వహించారు. ఈ రెండు నియోజకవర్గాలకు పోలింగ్ రోజున దొంగ ఓట్లు వేయడం, రిగ్గింగ్ చేయడం కోసం ఈ నెల 3వ తేదీ రాత్రి నుంచే ఇతర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలను బిజెపి గూండాలు తీసుకుని వచ్చారు. మంగళవారం రోజున వీరంతా హింసాకాండకు తెగించారు. ఈ హింసాకాండ ఎంత తీవ్ర స్థాయిలో సాగిందంటే బాక్సనగర్ నియోజకవర్గంలో కేవలం 16 మంది సిపిఎం ఏజెంట్లు, ధన్‌పూర్‌లో 19 మంది సిపిఎం ఏజెంట్లు మాత్రమే తమ తమ బూత్‌ల్లో బాధ్యతలు నిర్వహించగలిగారు. ఈ రెండు నియోజకవర్గంలో మిగిలిన అన్ని బూత్‌ల్లోనూ బిజెపి గూండాలు చొరబడి సిపిఎం ఏజెంట్లను బలవంతంగా బయటకు గెంటేశారు. అక్రమాలకు పాల్పడ్డారు. దొంగ ఓట్లు వేశారు. ప్రతిపక్ష పార్టీ మద్దతుదారుల్ని కనీసం బూత్‌ల సమీపంలోకి కూడా వెళ్ల నివ్వలేదు. అనేక ప్రాంతాల్లో ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలపై బిజెపి గూండాలు భౌతిక దాడులకు పాల్పడ్డారు. అధికారులు బిజెపి గూండాలను నిలువరించడానికి ఎలాంటి ప్రయత్నం చేయలేదు. పోలీసులు కూడా బిజెపి గూండాలకే మద్దతుగా నిలిచారు.

బిజెపి గూండాల హింసాకాండ నేపథ్యంలో రెండు నియోజకవర్గాల్లోనూ మళ్లీ కొత్తగా పోలింగ్ నిర్వహించాలని సిపిఎం త్రిపుర డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి లేఖ రాసారు. బిజెపి గూండాలకు నేతృత్వం వహించిన రాష్ట్ర మంత్రి వికాశ్ దేవ్‌వర్మను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌పి సెపహిజల, రెండు నియోజకవర్గాల ఆర్‌ఓలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. పోలింగ్ నియోజకవర్గాలకు ఇతర ప్రాంతాల నుంచి ఎన్నికల సిబ్బందిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. త్రిపురలో బిజెపి గూండాల హింసాకాండను సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తీవ్రంగా ఖండించారు. 'త్రిపుర ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం పట్టపగలు హత్యకు గురయింది. ఈ ఎన్నికల్లో రిగ్గింగ్‌కు పాల్పడ్డానికి బిజెపి క్రూరమైన హింసకు పాల్పడింది' అని ట్వీట్ చేశారు.

మిగిలిన చోట్ల ప్రశాంతం

త్రిపుర మినహా మిగిలిన ఐదు రాష్ట్రాల్లో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు మంగళవారం ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పశ్చి బెంగాల్‌లోని ధప్గురి, ఉత్తరాఖండ్‌లోని బగేశ్వరి, కేరళలోని పుతుపల్లి, ఉత్తరప్రదేశ్‌లోని ఘోసి, జార్ఖండ్‌లోని దుమ్రి అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ ఉప ఎన్నికలు జరిగాయి. కేరళలోని పుతుపల్లి నియోజకవర్గంలో ఉమెన్ చాందీ మృతితో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఉమెన్ చాందీ కుమారుడు చాందీ ఉమెన్ పోటీ చేస్తుండగా, సిపిఎం అభ్యర్థిగా జైక్ సి థామస్ పోటీలో ఉన్నారు. ఈ నియోజవర్గంలో సాయంత్రం 5 గంటల సమయానికి 55 శాతం ఓటింగ్ నమోదయింది.

చదువులు మానేసి పనుల్లోకి!

- 2020లో కార్మికులుగా మారిన 16 కోట్ల మంది బాలలు
- హెచ్చరించిన ఐక్యరాజ్య సమితి

న్యూయార్క్ : ప్రపంచవ్యాప్తంగా చదువు మానేసి బలవంతంగా పనిలోకి దిగుతున్న పిల్లల సంఖ్య పెరుగుతోందని ఐక్యరాజ్య సమితి మంగళవారం హెచ్చరించింది. లైంగికంగా దోపిడికి గురవుతున్న వారి సంఖ్య కూడా పెరుగుతోందని పేర్కొంది.

అంతర్జాతీయంగా ఆర్థిక సమస్యలు చుట్టుముడుతున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తిరోగమనం నెలకొందని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) డైరెక్టర్ జనరల్ గిల్బర్ట్ హంగ్బో తెలిపారు. ద్రవ్యోల్బణం పెరగడంతో పాటూ కోవిడ్ ప్రభావం కూడా తోడవడంతో ప్రజల జీవన వ్యయం పెరిగిపోయిందని, దాంతో పరిస్థితులు మరింత అధ్వాన్నంగా మారాయని ఆయన బిబిసికి తెలిపారు. ఇప్పుడు గనక మనం సరైన చర్యలు తీసుకోని పక్షంలో, వేగంగా నిర్ణయాలు తీసుకోనట్లైతే సమస్య ఇంకా ముదురుతుందని అన్నారు.

2020 ప్రారంభంలో దాదాపు 16 కోట్ల మంది పిల్లలు బాల కార్మికులుగా మారారని ఐక్యరాజ్య సమితి డేటా పేర్కొంది. ఈ పరిస్థితులను మార్చేందుకు అంతర్జాతీయంగా జరుగుతున్న కృషి 20 ఏళ్లలో మొదటిసారిగా స్తంభించిందని అన్నారు. రోజుకు ఒక పూట కూడా భోజనం దొరకని కుటుంబాలు వున్నాయని, అటువంటి కుటుంబాల్లోని పిల్లలు చివరకు బాల కార్మికులుగా రూపాంతరం చెందుతున్నారని అన్నారు. తమ కుటుంబ అవసరాల కోసం పిల్లలను లైంగిక వ్యాపారంలోకి దించే వారూ కూడా వున్నారని అన్నారు. కెన్యాలోని మొంబసాకి చెందిన 14 ఏళ్ల బాలిక తన కుటుంబ అవసరాల కోసమే పడుపు వృత్తిలోకి దిగిందని బిబిసి తన వార్తా కథనంలో పేర్కొంది. కోవిడ్ సమయంలో ఇవేవీ లేకపోవడంతో రోజు గడవడం కష్టమైపోయిందని తెలిపింది. అందరి పిల్లల్లా తన బిడ్డ కూడా స్కూలుకు వెళ్లాలని కోరిక వుంటుందని, కానీ బతుకు గడిచే పరిస్థితి లేకపోవడంతో ఇలా పనిలోకి దింపడం తప్పడం లేదని ఆ తల్లి వాపోయింది.

అన్ని దేశాల్లోనూ ఈ బాల కార్మికుల సంఖ్య పెరుగుతోందని, వ్యవసాయం, గనులు, నిర్మాణ రంగాలతో సహా అన్ని చోట్లా ఈ సమస్య వుందని హంగ్బో చెప్పారు. ఒక్క మాటలో చెప్పాలంటే మనం చాలా సంక్లిష్టమైన దశలో వున్నామని హంగ్బో చెప్పారు. దారిద్ర్యమే ఇందుకు ప్రధాన కారణమని అన్నారు. ప్రభుత్వాలు మరింత క్రియాశీలంగా వ్యవహరించాల్సిన అవసరం వుందన్నారు.

రణరంగంగా భీమవరం

- లోకేష్ పాదయాత్రలో వైసిపి, టిడిపి బాహాబాహి
- ఐదుగురు కానిస్టేబుళ్లు, టిడిపి, వైసిపి శ్రేణులకు గాయాలు

ప్రజాశక్తి – భీమవరం (పశ్చిమగోదావరి జిల్లా)

వైసిపి రాళ్ల దాడిలో గాయపడి యువగళం కాన్వాయిలోని అంబులెన్స్‌లో చికిత్స పొందుతున్న టిడిపి ఉండి మాజీ ఎమ్మెల్యే శివరామరాజు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మంగళవారం రాత్రి తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. రాళ్లు, కర్రలతో వైసిపి, టిడిపి శ్రేణులు పరస్పర దాడులకు దిగాయి. ఈ దాడిలో ఐదుగురు కానిస్టేబుళ్లతోపాటు యువగళం వలంటీర్లు, టిడిపి, వైసిపికి చెందిన మరికొంత మందికి గాయాలయ్యాయి. దీంతో భీమవరం రణరంగంగా మారింది.

యువగళం పాదయాత్రలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌పై లోకేష్ తీవ్ర విమర్శలు చేశారు. అవినీతి ఆరోపణలు గుప్పించారు. ఈ నేపథ్యంలో వైసిపి శ్రేణులు ఆగ్రహంతో తాడేరు రోడ్డులోని టౌన్‌షిప్ వద్దకు చేరుకున్నాయి. బహిరంగ సభ అనంతరం పాదయాత్ర తాడేరు బ్రిడ్జి టౌన్‌షిప్ సమీపానికి చేరుకునే సరికి జెండా కర్రలు, రాళ్లతో టిడిపి, వైసిపి శ్రేణులు బాహాబాహికి దిగాయి. దీంతో, పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘర్షణను నిలువరించడానికి ప్రయత్నించిన ఐదుగురు కానిస్టేబుళ్లు గాయపడ్డారు. ఉండి మాజీ ఎమ్మెల్యే శివరామరాజు, భీమవరం టిడిపి నేత పృథ్వి, పలువురు టిడిపి కార్యకర్తలు గాయపడిన వారిలో ఉన్నారు. పలువురు వైసిపి కార్యకర్తలకు కూడా గాయాలయ్యాయి. గాయపడిన టిడిపి మాజీ ఎమ్మెల్యే శివరామరాజుకు, కార్యకర్తలకు యువగళం కాన్వాయ్‌లోని అంబులెన్స్‌లో చికిత్స అందించారు. గాయపడిన వారు భీమవరంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనలో స్థానికులకు కూడాగాయాలైనట్లు సమాచారం. తీవ్ర ఉద్రిక్తతల నడుమ పాదయాత్ర బేతపూడికి చేరింది.

ప్రతియేటా జాబ్ కేలండర్ విడుదల : లోకేష్

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతియేటా జాబ్ కేలండర్ విడుదల చేస్తామని లోకేష్ అన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ప్రభుత్వ, ప్రయివేట్, స్వయం ఉపాధి ద్వారా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శివారు నరసింహపురం నుంచి ప్రారంభమైంది. ప్రకాశం చౌక్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ.. వైసిపి పాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారన్నారు. తాము అధికారం చేపట్టిన వెంటనే ఉండి నియోజకవర్గంలోని ఆకివీడు నగర పంచాయతీలో సమస్యలు పరిష్కరిస్తామని, కిడ్నీ బాధితుల కోసం నియోజకవర్గంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తన ఇంటి ముందు తప్ప నియోజకవర్గంలో ఎక్కడైనా రోడ్లు వేశారా? అని ప్రశ్నించారు. భీమవరానికి పట్టిన కేన్సర్ గడ్డ గ్రంధి శ్రీనివాస్ అని విమర్శించారు. పాదయాత్రలో ఎమ్మెల్యేలు మంతెన రామరాజు, నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రులు పత్తిపాటి పుల్లారావు, కెఎస్.జవహర్, మాజీ ఎమ్మెల్యేలు బండారు మాధవనాయుడు, వెంకట శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠ వీడింది

- కెఎల్ రాహుల్ ఇన్.. సంజు శాంసన్ ఔట్..
- తిలక్‌వర్మ, అశ్విన్, ప్రసిధ్‌కు మొండిచెయ్యి
- వన్డే ప్రపంచకప్‌కు 15మంది జట్టు ఇదే!
- బిసిసిఐ సెలెక్షన్ కమిటీ

బిసిసిఐ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో, రోహిత్ శర్మ(ఫైల్)

ముంబయి: ఐసిసి వన్డే ప్రపంచకప్ జట్టులో చోటు ఎవరెవరు ఆడనున్నారో.. అనే ఉత్కంఠ వీడింది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) సెలెక్షన్ కమిటీ 15మంది ఆటగాళ్లతో కూడిన జట్టును ప్రకటించింది. జట్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా వ్యవహరించనున్నారు. టాప్ ఆర్డర్‌లో శుభమన్ గిల్, విరాట్ కోహ్లి ఉండగా.. మిడిలార్డర్‌లో శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్, బరిలోకి దిగనున్నారు. బౌలర్ల విభాగంలో శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, సిరాజ్, కుల్దీప్ యాదవ్, షమీతో టీమిండియా దుర్భేద్యఫామ్‌లో ఉంది. ఆల్‌రౌండర్ల కోటాలో రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఉండనే ఉన్నారు. వికెట్ కీపర్‌గా ఇషాన్ కిషన్, టి20 స్పెషలిస్ట్ సూర్యకుమార్ యాదవ్ కూడా రాణిస్తే టీమిండియాకు తిరుగుండదు. ఇక స్టాండ్‌బై వికెట్ కీపర్ కోటాలో కెఎల్ రాహుల్‌కు చోటు కల్పించింది. గాయాల నుంచి కోలుకున్న శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్‌పై నమ్మకముంచిన సెలెక్టర్లు.. ఐపిఎల్‌లో రాణించిన హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మ, స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, పేసర్ ప్రసిధ్ కృష్ణకు మొండిచెయ్యి చూపింది. సంజూ శాంసన్ స్థానంలో గాయం నుంచి కోలుకున్న కెఎల్ రాహుల్‌కు చోటు దక్కింది. గత 18 ఇన్నింగ్స్‌లో అర్ధసెంచరీ కొట్టని సూర్యకుమార్ యాదవ్‌పై నమ్మకముంచిన సెలెక్టర్లు మిడిలార్డర్‌ను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యం, కెఎల్ రాహుల్, శ్రేయస్‌లకు జట్టులోకి తీసుకుంది. బెంగళూరులోని బిసిసిఐ నేషనల్ అకాడమీలో గాయాలనుంచి వీరిద్దరూ కోలుకొని ఆసియాకప్‌లో ఆడుతున్నారు. ఇక పేసర్ల కోటాలో ప్రసిధ్ కృష్ణకూ నిరాశ తప్పలేదు.

జట్టు: రోహిత్(కెప్టెన్), శుభ్‌మన్, కోహ్లి, శ్రేయస్, కెఎల్ రాహుల్, ఇషాన్ కిషన్(వికెట్ కీపర్లు), సూర్యకుమార్, హార్దిక్(వైస్ కెప్టెన్), రవీంద్ర జడేజా, అక్షర్, కుల్దీప్, శార్దూల్, షమీ, సిరాజ్, బుమ్రా.

నెల్లూరు రైల్వేస్టేషన్‌లో బాంబు కలకలం

ప్రజాశక్తి – నెల్లూరు

నెల్లూరు రైల్వేస్టేషన్‌లో మంగళవారం బాంబు కలకలం రేగింది. ఒకటో నంబర్ ప్లాట్‌ఫామ్‌పై బాంబు పెట్టారని.. అది కొద్దిసేపటిలో పేలుతుందంటూ 112 నంబర్‌కు గుర్తు తెలియని వ్యక్తి కాల్ చేశారు. ఈ విషయాన్ని రైల్వేస్టేషన్ సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌కు సమాచారం అందించడంతో రైల్వేస్టేషన్‌లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికులను రైల్వేస్టేషన్ నుంచి దూరంగా పంపించి పార్సిల్ కేంద్రం, బ్యాగులను తనిఖీ చేశారు. ఎక్కడా బాంబు లేకపోవడంతో ఆకతాయి పనిగా తేల్చారు. దీంతో ప్రయాణికులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

టిడిపి నాయకులు ముందస్తు బెయిల్‌పై విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి: తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పుంగనూరు పర్యటన సమయంలో అన్నమయ్య జిల్లా అంగళ్లల్లోని జరిగిన ఘటనల నేపథ్యంలో ముదివేడు పోలీసులు పెట్టిన కేసులను సవాల్ చేస్తూ టిడిపి నాయకుల పిటిషన్లపై విచారణను ఈ నెల 15కి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. ఇదే కేసులో నిందితులకు హైకోర్టు ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీల్ దాఖలు చేశామని ప్రభుత్వం చెప్పడంతో విచారణ వాయిదా వేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది

ఆశా వర్కర్లకు కనీస వేతనాలివ్వాలి

హర్యానాలో సమ్మెకు ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ సంఘీభావం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆశా వర్కర్ల సమస్యల విషయంలో కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకొని కనీస వేతనాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హర్యానా ఆశా వర్కర్ల చేపట్టిన సమ్మెకు మద్దతుగా మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా పిహెచ్‌సిల వద్ద ఆశా వర్కర్లు నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కె ధనలక్ష్మి రాష్ట్ర అధ్యక్షులు కె పోసమ్మతో కలిసి మాట్లాడారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న సమస్యలను పరిష్కరించాలని హర్యానా ఆశావర్కర్లు ఆగస్టు 8 నుంచి సమ్మెలోకి వెళ్లారని తెలిపారు. హర్యానాలోని బిజెపి ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకుండా నియంతృత్వ ధోరణితో సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు చేస్తోందని విమర్శించారు. హర్యానాలో పోరాటానికి రాష్ట్రంలోని ఆశాలంతా సంఘీభావంగా వున్నారని తెలిపారు. కేంద్ర హెల్త్ మిషన్ పరిధిలోకి వచ్చే ఆశా వర్కర్ల సమస్యల పట్ల కేంద్రంకూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

మోస్తరు వర్షాలు

నంద్యాలలో మిద్దెకూలి వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి- యంత్రాంగం

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మంగళవారం పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడ్డాయి. కర్నూలు జిల్లా హొళగుంద మండలంలో 37.4 మిల్లీమీటర్లు, నంద్యాల జిల్లా ఆత్మకూరులో 33.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పాణ్యం మండలం కౌలూరు గ్రామంలో మట్టి మిద్దె కూలిపోవడంతో వనం నాగమ్మ (85) మృతి చెందారు. మరో వృద్ధురాలు శివనాగమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని పలు మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది. దిబ్బిడి, బుచ్చయ్యపేట, రాజాం తదితర గ్రామాల్లో వర్షపు నీరు రోడ్డుపై ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. శ్రీకాకుళం జిల్లాలో సగటున 2.8 మి.మీ వర్షపాతం నమోదైంది. వజ్రపుకొత్తూరు మండలంలో గరిష్టంగా 15.4 మి.మీ, ఎల్‌ఎన్‌పేటలో కనిష్టంగా 1.4 మి.మీ వర్షపాతం నమోదైంది.

సెమీస్‌కు కోకా గాఫ్

- క్వార్టర్స్‌కు జ్వెరేవ్, మెద్వదెవ్
- యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ



న్యూయార్క్: యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ మహిళల సింగిల్స్ సెమీఫైనల్లోకి అమెరికా సంచలనం, 18ఏళ్ల కోకా గాఫ్ ప్రవేశించింది. మంగళవారం జరిగిన తొలి క్వార్టర్‌ఫైనల్లో 6వ సీడ్, కోకా గాఫ్ 6–0, 6–2తో 20వ సీడ్, లాత్వియాకు ఓస్టాపెంకోను వరుససెట్లలో చిత్తుచేసింది. తొలి గేమ్‌లో ఒక్క పాయింట్‌నూ ప్రత్యర్థికి సమర్పించుకోని గాఫ్.. రెండో గేమ్‌లో రెండు బ్రేక్ పాయింట్లు సాధించి గెలిచింది. సోమవారం అర్ధరాత్రి జరిగిన మహిళల సింగిల్స్ ప్రి క్వార్టర్స్ పోటీలో టైటిల్ ఫేవరెట్ 5వ సీడ్ జబీర్(ట్యునీషియా), 3వ సీడ్ పెగూలా(అమెరికా) ఓటమిపాలయ్యారు. ఇక పెగూలా 1–6, 3–6తో సహచర క్రీడాకారిణి, 17వ సీడ్ కీస్ చేతిలో, జబీర్ 2–6, 4–6తో 23వ సీడ్ జెంగ్(చైనా) చేతిలో వరుససెట్లలో ఓడారు. మరో పోటీలో 2వ సీడ్ సబలెంక(చెక్) 6–1, 6–3తో 13వ సీడ్ కసట్కినా(రష్యా)పై గెలిచి క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరారు.

క్వార్టర్‌ఫైనల్స్(సింగిల్స్)..

మహిళలు..	పురుషులు...
సిర్నియా(30) × ముఛోవా(10)	ఫ్రిట్స్(9) × జకోవిచ్(2)
క్యూ జెంగ్(23) × సబలెంకా(2)	టఫీ(10) × షెల్టన్
వోంద్రుసోవా(9) × ఎం. కీస్(18)	మెద్వదెవ్(3) × రుబ్లేవ్(8)
	అల్కరాజ్(1) × జ్వెరేవ్(12)

సూపర్-4కు శ్రీలంక

లంక గెలిపించిన ధనుంజయ

లాహోర్: ఆసియాకప్ సూపర్–4కు ఆతిథ్య శ్రీలంక జట్టు చేరింది. శ్రీలంక జట్టు నిర్దేశించిన 292పరుగుల లక్ష్యాన్ని ఆఫ్ఘన్ జట్టు 37.1 ఓవర్లలో ఛేదిస్తే.. సూపర్–4కు చేరేది. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆఫ్ఘన్ జట్టు 37ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి 289పరుగులు గెలుపుకు చేరువలోకి వచ్చింది. ఈ క్రమంలో ఒక బంతికి 3పరుగులు చేస్తే ఆఫ్ఘన్ జట్టు సూపర్–4కు చేరుతుందనుకున్న దశలో ధనుంజయ ఒకే ఓవర్లో ముజీబ్, ఫారూఖీలను ఔట్‌చేసి శ్రీలంక గెలుపులో కీలకపాత్ర పోషించాడు. తొలుత శ్రీలంక కీపర్ కమ్ బ్యాటర్ కుశాల్ మెండీస్(92) బ్యాటింగ్‌లో రాణించాడు. అఫ్గానిస్థాన్ బౌలర్లలో గుల్బాదిన్ నబీ (4/60), రషీద్ ఖాన్ రెండు వికెట్లు తీసారు. 292పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆఫ్ఘన్ కెప్టెన్ షాహిదీ(59), నబీ(65; 32బంతుల్లో 6ఫోర్లు, 5సిక్సర్లు), రషీద్(27నాటౌట్; 16బంతుల్లో 4ఫోర్లు, సిక్సర్) ధనాధన్ బ్యాటింగ్‌తో లంక జట్టుకు చెమటలు పట్టించారు. రషీద్ వరుసగా రెండు ఫోర్లు కొట్టి ఆశలు రేపినా... ఆ ఓవర్ ముగిసాక ధనుంజయ ఒకే ఓవర్లో రెండు వికెట్లు దీసి లంకను గెలిపించిన తీరు వర్ణణాతీతం. దీంతో గ్రూప్–బి నుంచి శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు సూపర్–4కు చేరాయి.

సూపర్–4 షెడ్యూల్...

6(బుధ)	: పాకిస్తాన్ × బంగ్లాదేశ్ (లాహోర్)
9(శని)	: శ్రీలంక × బంగ్లాదేశ్ (కొలంబో)
10(ఆది)	: పాకిస్తాన్ × ఇండియా(కొలంబో)
12(మంగళ)	: ఇండియా × శ్రీలంక (కొలంబో)
14(గురు)	: పాకిస్తాన్ × శ్రీలంక(కొలంబో)
15(శుక్ర)	: ఇండియా × బంగ్లాదేశ్, 17(ఆది) : ఫైనల్(కొలంబో)

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68